వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

ఆదివారం 07, సెప్టెంబర్ 2025 | 16 పేజీలు




# బైబై గణేశా..

గత 11 రోజులుగా విశేష పూజలు అందుకున్న విఘ్నేశ్వరునికి ప్రజలు శనివారం ఘన వీడ్కోలు పలికారు. గౌరీ సుతుని వినాయక రథాల్లో ఊరేగింపుగా తీసుకువెళ్లి నిమజ్జనం చేశారు. వినాయక మండపాల నిర్వాహకులు డప్పు చప్పుళ్ళు, ఒగ్గు కళాకారుల విన్యాసాలు, భక్తుల కోలాహాలతో వినాయకులను అందంగా అలంకరించుకొని చేరుకున్నారు. జననీరాజనాలు డప్పు చప్పుళ్ళు, భక్తి భజన కీర్తనలు, సాంప్రదాయ దుస్తులు ధరించి ఉత్సాహంగా చిందులు వేస్తూ ఈ శోభాయాత్రలో పాల్గొన్నారు.

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా గణేష్ నవరాత్రులు అత్యంత ఘనంగా భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. మూడు రోజులుగా గ్రామాల్లో నిమజ్జన కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఒకవైపు పోలీస్ శాఖ మరోవైపు విద్యుత్ శాఖ అధికారులు నిమజ్జన కార్యక్రమాలకు తగిన ఏర్పాట్లు చేశారు. పోలీస్ అధికారులు గట్టి నిఘా ఉంచారు. నిమజ్జన ప్రాంతాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయటంతో పాటు పోలీసు బందోబస్తు పెంచారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఆపశృతి చోటు చేసుకోకుండా చర్యలు తీసుకున్నారు. ఈ సంవత్సరం ముందు నుండే పలు నియమ నిబంధనలు పెట్టడంతో ఉత్సవ కమిటీ సభ్యులకు కూడా ఉత్సవాల నిర్వహణలో జాగ్రత్త పడ్డారు.


వివరాలు లోపలి పేజీల్లో





16 లో..


# యూరియా సరఫరాకు పకడ్బందీ చర్యలు

## కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్

**మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:**
జిల్లాలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా యూరియా సరఫరాకు పకడ్బందీ చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. శనివారం జిల్లా సమీకృత కలెక్టరేట్ భవనంలో ఎస్పి సుధీర్‌రాంనాథ్ కేకన్, అధనపు కలెక్టర్‌లు లెనిన్ వత్సల్‌టొప్పొ, అనిల్‌కుమార్‌లతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటి వరకు 23,749,296మెట్రిక్ టన్నుల యూరియా అమ్మకాలు జరిపామన్నారు. జిల్లాలో రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.




16 లో..


## పంటపొలాలను సందర్శించిన

# శాస్త్రవేత్తల బృందం

**పర్వతగిరి, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త**
తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం, వరంగల్ శాస్త్రవేత్తల బృందం పర్వతగిరి మండలంలోని కొంకపాక. గ్రామంలో శనివారం పత్తి, వరి,మొక్కజొన్న సందర్శించారు. ఈ సందర్భంగా సీనియర్ శాస్త్రవేత్త, కోఆర్డినేటర్ డా.ఏ.విజయ భాస్కర్ గారు మాట్లాడుతూ పత్తి పంటలో ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో వడలు తెగులు నివారణకు కాపర్ ఆక్సి క్లోరైడ్ 3గ్రా. లీ నీటిలో కలిపి మొక్క మొదలు తడిచేలా పిచికారి చేసుకోవాలి. అలాగే రసం పీల్చేచే పురుగుల నివారణకై వేప నూనె

# సిపిఐ(ఎం)ఆధ్వర్యంలో పాదయాత్ర

**ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రజా ప్రభుత్వం వైపల్యం...**

**అధ్వానంగా తయారైన వాజేడు వెంకటాపురం రోడ్లు**

**పునర్నిర్మాణం పై పట్టింపేదని ప్రజా ప్రభుత్వానికి ప్రశ్న**

**రహదారుల పునర్నిర్మాణానికి 100 కోట్లు కేటాయించాలని డిమాండ్**

**పాదయాత్ర ప్రారంభించిన సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు సూడి.కృష్ణారెడ్డి**




వెంకటాపురం, ప్రభాతవార్త

వాజేడు వెంకటాపురం మండలాలలో అపరిస్కృతంగా ఉన్న అనేక సమస్యల పరిష్కారానికి సిపిఐ(ఎం) గళమెత్తింది. అభివృద్ధి కోసమే కాంగ్రెస్ కండువా కప్పుకున్నాననే మాటలు కోటలు దాటాయి తప్ప ఏజెన్సీ ప్రాంతంలో అభివృద్ధి లేదన్నారు. భద్రాచలం నియోజకవర్గం పరిధిలో ఉన్న వాజేడు వెంకటాపురం మండలాలలో ప్రజా ప్రభుత్వ పాలనలో అభివృద్ధి జాడేది అని ప్రశ్నించారు. ప్రజా సమస్యలపై అధికార పార్టీకి పట్టింపేలేదన్నారు. భద్రాచలం, వెంకటాపురం ప్రధాన రహదారి మరమ్మతులకు ప్రజా ప్రభుత్వం అసమర్ధత కారణంగానే నిధులు కేటాయించలేకపోతున్నారని సిపిఐ(ఎం)రాష్ట్ర కమిటీ సభ్యులు సూడి.కృష్ణారెడ్డి, ములుగు జిల్లా పార్టీ కార్యదర్శి బిరెడ్డి.సాంబశిఘాటు వ్యాఖ్యలు చేశారు. దుర్భరంగా తయారైన భద్రాచలం వెంకటాపురం ప్రధాన రహదారి నిర్మాణానికి రూ.100 కోట్లు కేటాయించాలని సిపిఐ (ఎం) పార్టీ ఆధ్వర్యంలో పాదయాత్రను చేపట్టారు. ఈ పాదయాత్రను శనివారం యాకన్నగూడెం వద్ద సిపిఐ (ఎం) రాష్ట్ర కమిటీ సభ్యుడు సూడి కృష్ణారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా సూడి కృష్ణారెడ్డి, ములుగు జిల్లా కార్యదర్శి బిరెడ్డి సాంబశివ మాట్లాడుతూ... యాకన్నగూడెం నుండి వెంకటాపురం వరకు రోడ్డు అడుగుకో గుంట చొప్పున ఏర్పడి అద్వానంగా తయారైందన్నారు. ఆర్టీసీ బస్సులను సైతం కొన్ని నెలలుగా నిలిపివేసిన ప్రజా ప్రభుత్వంలో ఉలుకు లేదన్నారు. ఆర్టీసీ బస్సులు నడవకపోవడంతో కార్యాలయాలకు వెళ్లే ఉద్యోగులు, పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని గుర్తు చేశారు. ఈ రోడ్డు నిర్మాణానికి రూ 100 కోట్లు కేటాయిస్తేనే రోడ్డు నిర్మాణం పూర్తవుతుందన్నారు. నిర్మాణానికి నిధులు కేటాయించేదాకా ఎర్రజెండా నాయకత్వంలో ఉద్యమాలు చేపట్టనున్నట్లు హెచ్చరించారు. సిపిఐ(ఎం)ఆధ్వర్యంలో చేపట్టిన పాదయాత్ర ఆదివారం అంబేద్కర్ సెంటర్ కు చేరుతుందని అంబేద్కర్ సెంటర్లో జరిగే ముగింపు సభకు సిపిఐ(ఎం)పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి హాజరుకానున్నట్లు తెలిపారు. ముగింపు సభలో అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ పాద యాత్రలో సిపిఎం మండల కార్యదర్శి గ్యానం వాసు, కుమ్మరి శ్రీను, చారి, తోట నాగేశ్వరావు, కుంజా శ్రీను, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# గీసుకొండలో వైభవంగా జరిగిన గణేష్ నిమజ్జనం

ప్రభాతవార్త గీసుకొండ.



గీసుకొండ మండలంలోని వివిధ గ్రామాలలో ఏర్పాటుచేసిన గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ముగింపు వేడుకలు ఆయా గ్రామాలలోని యువకులు, పిల్లలు, ఉత్సవ కమిటీలు చాలా సంతోషంగా జరుపుకున్నారు. అందులో భాగంగా మండలములోని కట్ట మల్లన్న దేవాలయ ఆవరణలో గల లోతైన చెరువులు అత్యధిక గణపతులను నిమజ్జనం చేశారు. ఈ నిమజ్జన ఉత్సవం సజావుగా ఎలాంటి ఇబ్బందులు మరియు ప్రమాదాలు జరగకుండా గీసుకొండ మండలంలోని అధికారులు మండల ఎమ్మార్వో వారి సిబ్బంది, పోలీస్ ఇన్స్పెక్టర్ వారి సిబ్బంది, మండల ఎంపీఓ వారి సిబ్బంది అదేవిధంగా అగ్నిమాపక సిబ్బంది, మెడికల్ సిబ్బంది వీరంతా కలిసి నిమజ్జనానికి కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసి వారి పర్యవేక్షణలో వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బంది గణపతులను వారి వాహనాల నుండి తీసి ఒక లైలా ద్వారా నెమ్మదిగా చెరువులో నిమజ్జనం గావించారు, ఈ నిమజ్జన వేడుకలు ప్రేక్షకులకు కన్నుల పండుగగా ఆనందోత్సవాలు పొందేటట్లు చేశాయి, ఈ నిమజ్జన ఉత్సవం ఎలాంటి అంతరాయాలు , ప్రమాదాలు జరగకుండా గీసుకొండ మండలంలోని అధికారులు అందరూ కలిసికట్టుగా, శక్తి వంచన లేకుండా కట్టుదిట్టమైన ఏర్పాటలో నిమజ్జనం సజావుగా జరిగేటట్టు చూశారు. ఈ ప్రాంతానికి దగ్గరలో ఉన్నటువంటి గ్రామాల నుండి ధర్మారం, రెడ్డిపాలెం, లేబర్ కాలనీ, వెంకట్రామ తదితర ప్రాంతాలలోని దాదాపు 150 పైచిలుకు గణపతులు నిమజ్జనానికి చేరుకున్నాయి. వీటన్నింటినీ మునిసిపల్ సిబ్బంది నిమజ్జనం గావించారు. గ్రామాలలోని ఉత్సవ కమిటీలు మరియు గ్రామ ప్రజలు అక్కడ ఏర్పాటు చేసిన బహువిధములైన సౌకర్యాలకు గాను మండలంలోని అన్ని విభాగాల అధికారులకు మరియు సిబ్బందికి ముఖ్యంగా నిమజ్జనం చేసిన వరంగల్ మునిసిపల్ కార్పొరేషన్ సిబ్బందికి పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# వెంటనే వరద ప్రభావిత ప్రాంతాల్లో మరమ్మత్తులు చేపట్టాలి

◗జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ◗అధికారులతో కలెక్టర్ సమీక్ష

పెద్దపల్లి, ప్రభాతవార్త:

వెంటనే వరద ప్రభావిత ప్రాంతాల్లో మరమ్మత్తులు చేప ట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో వరద ప్రభావిత ప్రాంతాల్లో చేపట్టాల్సిన పనులపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, వరద ప్రభావిత ప్రాంతాలలో దెబ్బ తిన్న రోడ్లు, అంగన్వాడి భవనాలు, గ్రామ పంచాయతీ భవనాలు, త్రాగు నీటి పైప్ లైన్, పి.హెచ్.సి, ప్రభుత్వ పాఠశాలలు, విద్యుత్ తీగలు స్తంభాలు మొదలగు మోలిక వసతుల మరమ్మత్తు పనులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టి పూర్తి చేయాలని, ప్రజలకు ఎక్కడ అసౌకర్యం కాకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. వరద ప్రభావిత ప్రాంతాలలో మర మ్మత్తు పనులు చేపట్టేందుకు ప్రభు త్వం నిధులు విడుదల చేసిందని, మన జిల్లాకు వచ్చిన నిధులను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకో వాలని అన్నారు. సోమ వారం నాటికి వరద ప్రభావిత ప్రాంతాల మర మ్మత్తు పనుల ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అన్నారు.

# ఉపాధ్యాయులు నిరంతరం నేర్చుకోవాలి

◆విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలి ◆కలెక్టర్ పమేలా సత్పతి



కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:

నేటి బాలలను రేపటి భావి పౌరులుగా ఉన్నతంగా తీర్చిదిద్దే ఉపాధ్యాయులు నిరంతరం నేర్చుకుంటూ ముందుకు సాగాలని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. శనివారం కొత్తపల్లి స్వాగత్ ఫంక్షన్ హాలులో తెలంగాణ గుర్తింపు పొందిన పాఠశాలల యాజమాన్యాల సంఘం (ట్రస్మా) ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ హాజరై మాట్లాడారు. విద్యార్థులకు చదువుతోపాటు గుడ్ టచ్, బ్యాడ్ టచ్, నైతిక విలువలు బోధించాలన్నారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి.. వారిలో ఆత్మవిశ్వాసం నింపి చదువుకునేలా చూడాలన్నారు. గంజాయి, మత్తు పదార్థాలకు బానిస కాకుండా విద్యార్థుల ప్రవర్తనను నిరంతరం గమనించాలని సూచించారు. ప్రాథమిక పాఠశాలల టీచర్లు విద్యార్థులతో ప్రేమపూర్వకంగా మెలగాలన్నారు. మమ్మల్ని సంప్రదిస్తే ప్రభుత్వం తరఫున ప్రైవేటు పాఠశాలల టీచర్లకు శిక్షణ ఇచ్చేందుకు సిద్ధంగా ఉంటామన్నారు. కేంద్ర ప్రభుత్వం రూపొందించిన స్వచ్ఛ ఏవం హరిత విద్యాలయ రేటింగ్ (ఎస్ హెచ్వీ ఆర్) లో అన్ని పాఠశాలలు పాల్గొనాలని సూచించారు. అనంతరం డీఇఓ చైతన్య జైనీ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం పలువురు ఉపాధ్యాయులకు ప్రశంస పత్రం అందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు సరిపడా యూరియా అందించేందుకు చర్యలు

అధికారులు అప్రమత్తంగా ఉండి యూరియా అందేలా చూడాలి

పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు

వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్ష

మంత్రికి ఫోన్ ద్వారా యూరియా అవసరాలపై వివరించిన ఎమ్మెల్యే

పెద్దపల్లి, ప్రభాతవార్త:

పెద్దపల్లి జిల్లా, నియోజక వర్గంలో రైతులకు సరిపడా యూరియా సక్రమంగా అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు చేపట్టిందని ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు అన్నారు. పెద్దపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వ్యవసాయ శాఖ అధికారులతో శనివారం సమీక్ష నిర్వహించారు. రైతులకు సరఫరా చేసిన యూరియా, ప్రస్తుతం ఉన్న నిల్వల వివరాలను ఎమ్మెల్యే అధికారులను అడిగి తెలుసుకున్నారు. మరింత యూరియా దిగుమతి అవుతుందని, రైతులు ఆందోళన చెందవద్దని కోరారు. వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో యూరియా నిల్వలపై ఎప్పటికప్పుడు సమీక్షి స్తూ రైతులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా చూడాలని ఆదేశించారు. కొందరు ప్రతిపక్ష నాయకుల కుట్రలతో యూరియాపై లేనిపోని అపోహలు సృష్టిస్తున్నారని, అధికారులు అప్రమత్తంగా ఉండి రైతులకు యూరియా అందేలా చూడాలన్నారు. ప్రైవేట్ డీలర్ల వద్ద నిల్వలను ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తూ రైతులకు సరఫరా చేసేలా అధికారులు కష్టపడి పనిచేయాలని పేర్కొన్నారు. కేంద్రం నుండి అందాల్సిన సమయంలో సరిపడా యూరియా జిల్లాకు దిగుమతి కాకున్నా పెద్దపల్లి నియోజకవర్గంలో ముందస్తు చర్యలతో యూరియా ఇబ్బందులు ఎక్కువగా లేకుండా నియంత్రించామని తెలిపారు. రైతుల అవసరాల మేరకు యూరియాను అందుబాటులో ఉంచిందని, పెద్దపల్లి నియోజక వర్గంలో యూరియా కొరత లేకుండా చూస్తానని, రైతులు ఆందోళన చెందవద్దని ఎమ్మెల్యే కోరారు. అధికారులు ఆదిశగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఆదేశించారు. అనంతరం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు ఎమ్మెల్యే విజయరమణా రావు ఫోన్ చేసి యూరియా అవసరాలను వివరించారు. పెద్దపల్లిలో తక్షణమే మరింత ఎక్కువగా యూరియా సరఫరా చేయాలని కోరగా స్పందించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెంటనే యూరియా పంపిణీ చేస్తామని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్, పెద్దపల్లి ఏడీఏ శ్రీనాథ్, మండల వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.



# సమాజాన్ని ప్రతిపదంలో నడపడంలో ఉపాధ్యాయులదే ప్రధాన పాత్ర

## ధర్మసాగర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి అనిల్ కుమార్

ధర్మసాగర్ ఆగస్టు 6 (ప్రభాతవార్త):

ధర్మసాగర్ మండల స్థాయి"ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డుల కార్యక్రమం ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో గల టీచింగ్ లెర్నింగ్ సెంటర్ లోఖ ధర్మసాగర్ మండల విద్యాధికారి డాక్టర్ రామ్ దాన్ అధ్యక్షతన ధర్మసాగర్ జిల్లా పరిషత్ బాలుర పాఠశాల కాంప్లెక్స్ ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ధర్మ ప్రకాష్ సమన్వయకర్తగా శనివారం నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ధర్మసాగర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి అనిల్ కుమార్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు పొందిన ఉపాధ్యాయులను సన్మానించారు.ఈ సందర్భంగా అనిల్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం ఉపాధ్యాయులు చాలా సంక్లిష్ట పరిస్థితుల్లో తమ విద్యా సేవలను అందిస్తున్నారనీ నిత్యం బోధనపరంగా ఎన్నెన్నో సవాళ్లను ఎదుర్కొంటున్నారనీ విద్యార్థుల శ్రేయస్సు ముఖ్యంగా సమాజ ప్రగతిలో భాగస్వాములు అవుతున్నారని అన్నారు. ధర్మసాగర్ మండలంలోని వివిధ పాఠశాలల్లో పనిచేస్తున్న 17 మంది ఉపాధ్యాయులను ఉత్తమ ఉపాధ్యాయులుగా గుర్తించి అవార్డులు అందజేశారు.సీనియర్ తెలుగు ఉపాధ్యాయులు ఉమాదేవి వ్యాఖ్యాతగా వ్యవహరించిన ఈ కార్యక్రమంలో ధర్మసాగర్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థుల బృంద స్వాగత నృత్యం ఆహూతులందరినీ అలరించింది. ఉపాధ్యాయులు సునంద శైలజ సురేష్ ఇన్నారెడ్డి యాస్మిన్ సత్యనారాయణ సునీత శ్యాంసుందర్ రెడ్డి బాపురావు రాజు హిమబిందురగోతం రెడ్డి పూల్ సింగ్ అనిల్ సురేష్ పద్మలు అవార్డులు పొందిన వారిలో ఉన్నారు. అవార్డు ఉత్సవం విజయవంతం చేయడలో ధర్మసాగర్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు వాలంటీర్లుగా సేవలందించారు.అలాగే పాఠశాల ఉపాధ్యాయులు సురేష్ పద్మజప్రసన్న రమ్యశ్రీ లతో కూడిన లాజిస్టిక్ కమిటీ విశేష సేవలందించారు.




## ఎంపీడీవో ఆఫీసులో డ్రాఫ్ ఓటర్ లిస్ట్ ప్రదర్శించిన ఎంపీడీవో

రాయపర్తి ప్రభాతవార్త సెప్టెంబర్ 6

ఈరోజు రాయపర్తి మండలంలోని 40 గ్రామ పంచాయతీలలో మరియు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నందు..ఓటర్ల డ్రాఫ్ట్ ఓటర్ జాబితా మరియు పోలింగ్ స్టేషన్ల జాబితా ను ప్రదర్శించడం జరిగింది అని మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి కిషన్ ఒక ప్రకటనలో తెలిపారు. అందులో ఏమైనా అక్షేపణలు ఉంటే గ్రామపంచాయతీ కార్యాలయంలో కానీ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలోని ఈ నెల 8 వ తేదీలోపు తెలియజేయాలని అట్టి వాటిని తిరిగి వెరిఫై చేసి ఒకవేళ తప్పులుంటే వాటిని సరిచేసి తిరిగి 10వ తేదీ ఫైనల్ పబ్లికేషన్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ అధికారి కూచన ప్రకాశ్ మరియు మండల ప్రజాపరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## సమాజాన్ని ప్రతిపదంలో నడపడంలోఉపాధ్యాయులదే ప్రధాన పాత్ర

### : ఎం పి డి ఓ అనిల్ కుమార్

ప్రభాతవార్త విద్యా విభాగం హనుమకొండ సెప్టెంబర్ 6:

ధర్మసాగర్ మండల స్థాయి" ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డుల కార్యక్రమం" ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో గల "టీచింగ్ లెర్నింగ్ సెంటర్ లోఖ "ధర్మసాగర్ మండల విద్యాధికారి డాక్టర్ రామ్ దాన్ అధ్యక్షతన ధర్మసాగర్ జిల్లా పరిషత్ బాలుర పాఠశాల కాంప్లెక్స్ ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ,ధర్మ ప్రకాష్ సమన్వయకర్తగా నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ధర్మసాగర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి అనిల్ కుమార్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు పొందిన ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రస్తుతం ఉపాధ్యాయులు చాలా సంక్లిష్ట పరిస్థితుల్లో తమ విద్యా సేవలను అందిస్తున్నారు . నిత్యం బోధనపరంగా ఎన్నెన్నో సవాలను ఎదుర్కొం టున్నారు. విద్యార్థుల శ్రేయస్సు ముఖ్యంగా సమాజ ప్రగతిలో భాగస్వాము లవుతున్నారన్నారు. ధర్మసాగర్ మండలంలోని వివిధ పాఠశాలల్లో పనిచేస్తున్న 17 మంది ఉపాధ్యాయులను ఉత్తమ ఉపాధ్యాయులుగా గుర్తించి అవార్డులు ఇచ్చారు. సీనియర్ తెలుగు ఉపాధ్యాయులు ఉమాదేవి వ్యాఖ్యాతగా వ్యవహరించిన ఈ కార్యక్రమంలో ధర్మసాగర్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థుల బృంద స్వాగత నృత్యం ఆహుతులందరినీఅలరించినది. ఉపాధ్యాయులుసునంద ,శైలజ,సురేష్ ,ఇన్నారెడ్డి ,యాస్మిన్,సత్యనారాయణ, ,సునీత, శ్యాం సుందర్ రెడ్డి, బాపురావు, రాజు, హిమబిందు, రగోతం రెడ్డి ,పూల్ సింగ్, అనిల్ సురేష్ ,పద్మలు అవార్డులు పొందిన వారిలో ఉన్నారు.



## ఈనెల 8న వరంగల్ ప్రభుత్వ ఐటిఐ లో అప్రెంటిషిప్ మేళా

సెప్టెంబర్ 6, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :

ప్రధానమంత్రి నేషనల్ అప్రెంటిషిప్ లో భాగంగా ఈ నెల 8 న హనుమకొండ ప్రభుత్వ ఐటిఐ లో అప్రెంటిషిప్ మేళా నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిపల్ ఒక ప్రకటనలో తెలియజేశారు. వరంగల్ ములుగు రోడ్ లోని ఐటిలో హైదరాబాదు నుండి వివిధ ప్రముఖ కంపెనీలు పాల్గొంటున్నాయని అన్నారు. ఈ క్రింది కోర్సుల్లో ఉత్తీర్ణులైన అభ్యర్థుల నుంచి కంపెనీలలో అప్రెంటిషిప్ సెలెక్ట్ చేసుకోవడం తెలుస్తుంది అన్నారు. ఫిట్టర్, ఎలక్ట్రీషన్, టర్నర్, మేచినిస్ట్, వెల్డర్, ఎలక్ట్రానిక్ మెకానిక్, మేచినిస్ట్ (గ్రాండ్స్ దర్, మరియు సిఒపిఎ ట్రేడ్ లకు అప్రెంటిషిప్ సెలక్షన్ ఉంటుందని, సెలెక్ట్ అయిన విద్యార్థిని, విద్యార్థులకు నెలకు 12,000 నుండి 15 వేల వరకు స్టైఫండ్ ఇవ్వబడుతుందని ప్రిన్సిపల్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఆసక్తిగల విద్యార్థిని, విద్యార్థులు ఈనెల 8వ తేదీన సోమవారం హనుమకొండ ములుగు రోడ్ లోని ఐటిఐ క్యాంపస్ నందు తగిన అర్హతలతో కూడిన సర్టిఫికెట్లను తీసుకొని హాజరు కావలసిందిగా తెలియజేశారు.




## ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎంపికైన తంగేళ్ల ఉమారాణి ..

రాయపర్తి ప్రభాత వార్త సెప్టెంబర్ 6




రాయపర్తి మండల కేంద్రంలోని లహరి పబ్లిక్ ప్రైవేట్ స్కూల్ ఉపాధ్యాయురాలు తంగేళ్ల ఉమారాణి, వరంగల్ జిల్లా స్థాయిలో, ఉత్తమ ఉపాధ్యాయురాలుగా గుర్తించి ఎంపిక చేయడం చాలా గర్వకారణమని పాఠశాల కరస్పాండెంట్ తంగేళ్ల రవి చందర్ అభినందించారు. నేతాజీ పబ్లిక్ స్కూల్ కొల్లంపల్లి ఉపాధ్యాయుడు బి శంకర్ ఎంపిక కావడం తోటి ప్రైవేట్ స్కూలు యజమాన్యాలు అభినందించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల, ఉపాధ్యాయులు, సబిత జ్యోతి,స్రవంతి స్వర్ణలత, రవళి, భాగ్యలక్ష్మి శ్రీ,అన్నపూర్ణ,స్వాతి మహేష్,తదితరులు పాల్గొన్నారు.

## పిహెచ్ సిని సందర్శించిన డిఎంహెచ్ఓ అప్పయ్య

ఐనవోలు,ప్రభాతవార్త

మండల కేంద్రంలో గల ప్రామిక ఆరోగ్య కేంద్రాన్ని హనుమకొండ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఏ.అప్ప య్య శనివారం సందర్శించి పలు



రిజిస్టర్లను పరిశీలించారు.పిహెచ్ సిలో అందిస్తున్న సేవల పట్ల ఆరా తీశారు.అలాగే అవుట్ రీచ్ వ్యాక్సి నేషన్ పని తీరును పరిశీలిం చారు.సింగారం,ఒంటిమామిడిపల్లి,రాంనగర్, కక్కిరాలపెల్లి, గ్రామాలలో జరుగుతున్న వ్యా క్సినేషన్, ఓటీటీ ,టీటీటీ పిల్లల వివరాలు ఏంఆన్ సి రిజిస్ట్రే షన్,ఫీవర్ సర్వే,డ్రై డే కార్యక్ర మాల గురించి అడిగి తెలుసు కొని పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పల్లెదవఖా న వైద్యాధికారి డాక్టర్ సరిత, స్టాఫ్ నర్సులు సరిత,సుజా త,మమత,హెచ్ఈవో శ్రీనివా స్,హెల్త్ సూపర్వైజర్ శ్రీనివాస్, హెల్త్ అసిస్టెంట్లు,ఫార్మసి దిన్,న తీష్,ఆశా కార్యకర్తలు,ఆసు పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ మెరిట్ స్కాలర్షిప్ పరీక్ష చివరి తేదీ పొడగింపు

ప్రభాతవార్త విద్యా విభాగం హనుమకొండ సెప్టెంబర్ 6 :

నవంబర్ 23 వ తేదీన జరుగు నేషనల్ మీన్ కం మెరిట్ స్కాలర్షిప్ పరీక్షకు రాష్ట్ర ప్రభుత్వ పాఠశాలలలో అనగా జిల్లా పరిషత్, ప్రభుత్వ, ఎయిడెడ్ మరియు ఆదర్శ పాఠశాలలలో (రెసిడెన్షియల్ పాఠశాలలు కానివి) 8వ తరగతి చదువుతున్న విద్యార్థుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నాయి దరఖాస్తు చేసుకొనుటకు చివరి తేదీ అక్టోబర్ 6 వరకు పొడిగించారని జిల్లా విద్యాశాఖ అధికారి ఒక ప్రకటనలో తెలియజేశారు. దరఖాస్తు చేసుకునే విద్యార్థుల యొక్క తల్లి దండ్రుల వార్షిక ఆదాయము రూ. 3,50,000/ లకు మించరాదు. దీనికి సంబంధించి లీలీవ జారీచేసిన ఆదాయ ధృవీకరణ పత్రము, కుల ధృవీకరణ పత్రము మరియు అంగ వైకల్యము సంబంధించిన ధృవీకరణ పత్రము ( ఏమయినా ఉన్నచో) విద్యార్థులు పాఠశాల ప్రధానోపాధ్యాయులకు సమర్పించవలెను. పరీక్ష ఫీజు http://bse.telangana.gov.in పరిశీలించగలరు. విద్యార్థులు ఆన్ లైన్ ద్వార పైన తెలిపిన వెబ్ సైట్ లో తమ దరఖాస్తులు సమర్పించాలి.

# కాటారం వార్త

## ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం అందుకున్న ఆదర్శ ప్రిన్సిపాల్ కృషిత

**విద్యార్థుల సమగ్రాభివృద్ధికి కృషి చేస్తున్నందుకు జిల్లా స్థాయి అవార్డు**

కాటారం, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త

కాటారం మండలకేంద్రంలోని ఆదర్శ హై స్కూల్ ప్రిన్సి పాల్ జనగామ కృషిత జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం అందుకున్నారు. శనివారం ఐడిఓసి కార్యాలయంలో జరిగిన గురుపూజోత్స వం కార్యక్రమంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా గ్రంధాలయ చైర్మన్ కోట రాజబాబు, అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి ్ర ల చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం అందుకున్నారు. మారుమూల ప్రాంతానికి చెందిన విద్యార్థుల



సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తూ వారిని వివిధ రంగాల్లో దేశ , విదేశాల్లో ఉన్నత స్థాయిలో నిలిపేందుకు కృషి చేస్తున్న ప్రిన్సి పల్ కృషితను ఎమ్మెల్యే, కలెక్టర్ శాలువాతో సన్మానించి, షీల్డ్ ను అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సి పాల్ కృషిత మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంత విద్యార్థులకు 21వ శతాబ్దం నైపుణ్యాలు, ఆధునిక విద్య బోధన అందిస్తూ అన్ని రంగాల్లో రాణించేలా తీర్చిదిద్ది ఉత్తమ పౌరులను దేశానికి అందించడమే లక్ష ్యంగా ఆదర్శ విద్యా సంస్థ 36 ఏళ్లుగా ముందుకు సాగుతుందన్నారు. విద్యార్థులను చదువుతో పాటు క్రీడలు, శాస్త్ర సాంకేతిక రంగాల్లో రాణించేలా తీర్చిదిద్ది వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సి పాల్ కృషిత ను ట్రస్మా ప్రతినిధులు, ఆదర్శ విద్యాసంస్థల చైర్మన్ జనగామ కరుణాకర్ రావు, కరస్పాండెంట్ జనగామ కార్తీక్ రావు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఘనంగా సన్మానించి, అభినందించారు. ఈ కార్యక్రమంలో డీఈవో రాజేందర్, ట్రస్మా ప్రతినిధులు సాంబయ్య, సంపత్ రావు, తదితరులు ఉన్నారు.

## ఉత్తమ పురస్కారం అందుకున్న కేంబ్రిడ్జి కరస్పాండెంట్ సాయి వాణి

**విద్యార్థుల సర్వతోముఖభివృద్ధికి కృషి చేస్తున్నందుకు జిల్లా స్థాయి అవార్డు**

కాటారం, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త



కాటారం మండలకేంద్రంలోని కేంబ్రిడ్జి పాఠశాల కరస్పాండెంట్ అన్నమనేని సాయి వాణి జిల్లా స్థాయి ఉత్తమ కరస్పాండెంట్ పురస్కారం అందుకున్నారు. శనివారం ఐడిఓసి కార్యాలయంలో జరిగిన గురుపూజోత్స వం కార్యక్రమంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా గ్రంధాలయ చైర్మన్ కోట రాజబాబు, అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి ్ర ల చేతుల మీదుగా ఉత్తమ కరస్పాండెంట్ పురస్కారం అందుకున్నారు. మారుమూల ప్రాంతానికి చెందిన విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తూ ఉన్నత స్థాయిలో నిలిపేందుకు కృషి చేస్తున్న కరస్పాండెంట్ సాయి వాణిని ఎమ్మెల్యే, కలెక్టర్ శాలువాతో సన్మానించి, షీల్డ్ ను అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ సాయి వాణి మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఆధునిక విద్య బోధన అందిస్తూ అన్ని రంగాల్లో రాణించేలా తీర్చిదిద్ది ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్ది ముందుకు సాగుతున్నామన్నారు. విద్యార్థులను చదువుతో పాటు వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ సాయి వాణిని ట్రస్మా ప్రతినిధులు, అన్నమనేని పృథ్వీధర్ రావు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఘనంగా సన్మానించి, అభినందించారు. ఈ కార్యక్రమంలో డీఈవో రాజేందర్, ట్రస్మా ప్రతినిధులు సాంబయ్య, వీరమనేని సంపత్ రావు, తదితరులు ఉన్నారు.

## బాధిత కుటుంబాలకు పరామర్శ

కాటారం, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త

కాటారం మండలంలోని గంగారం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన ములకల్ల వెంకట్ రెడ్డి దశదిన కర్మకు హాజరై వారి వారికుటుంబ సభ్యులను, అనారోగ్యంతో మరణించిన బండారి మల్లయ్య కుటుంబ సభ్యులను, అనారోగ్యంతో మరణించిన పూసాల నరసయ్య కుటుంబ సభ్యులను బీజేపీ రాష్ట్ర నాయకులు చల్ల నారాయణ రెడ్డి పరామర్శించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరినట్లు ప్రకటించారు. రాష్ట్ర నాయకులు ములకల్ల మల్లారెడ్డి, జిల్లా కౌన్సిలర్ మెంబర్ బొమ్మన భాస్కర్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు బండ మల్లారెడ్డి, తదితరులు ఉన్నారు.



## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న దాసరి రాజేంద్ర ప్రసాద్

మహాముత్తారం, సెప్టెంబర్ 6, ప్రభాత వార్త



మహాముత్తారం మండలం ములుగుపల్లి ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ గణితం బోధిస్తున్న దాసరి రాజేంద్ర ప్రసాద్ 2025 సంవత్స రానికి జయశంకర్ భూపాలపల్లి జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా విద్యాధికారి ముద్రమల్ల రాజేందర్, అడిషనల్ కలెక్టర్ విజయ లక్ష్మి ్మల సమక్షంలో జిల్లా విద్యాశాఖ ఏర్పాటు చేసిన సన్మాన మహోత్స వములో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును రాజేంద్ర ప్రసాద్ అందుకున్నారు. రాజేంద్ర ప్రసాద్ పాఠశాలలో విద్యా ప్రమాణాలు పెంచారని, అంకితభావం వృత్తి నిబద్ధత కలగలిసిన ఉపాధ్యాయుడని అతిథులు కొనియాడారు. దాసరి రాజేంద్ర ప్రసాద్ జిల్లా స్థాయి అవార్డు అందుకున్న శుభ సందర్భంగా మండల విద్యాధికారి మందల రవీందర్ రెడ్డి, మాజీ మండల విద్యాధికారి పాశం సంజీవ రెడ్డి, ములుగుపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే.సాంబ శివ రావు,ఉపాధ్యాయులు ఏ అనిల్ నాయక్, సక్కరం నాయక్, కామిడి సతీష్ రెడ్డి, చంద్రకల, పెనుకుల యాదగిరి, జి సుధాకర్ రెడ్డి, పి వెంకటేష్, ఆర్ట్ టీచర్ బి వెంకటేష్, సిఆర్ పి బాపు రెడ్డిలుఅభినందనలు తెలిపారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన గూట్ల తిరుపతి

చిట్యాల, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త :

మండలంలోని బావు సింగ్ పల్లి గ్రామానికి చెందిన మృతులు కాలువల సంజీవ్, కోడిపాక నరసయ్య ల కుటుంబ సభ్యులను కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గూట్ల తిరుపతి శనివారం పరామర్శించారు. గ్రామానికి చెందిన సంజీవ్, నరసయ్యలు భూపాలపల్లి జిల్లా కేంద్రంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం తెలిసిందే, పోస్టుమార్టం అనంతరం మృతదేహాలను వారి స్వగ్రామం భావు సింగ్ పల్లి కి తీసుకువచ్చారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు వారి మృతదేహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చారు. మృతుల కుటుంబాలకు పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు నందరాజు, ఐలయ్య, భీమ్ రావు, తిరుపతిరావు తదితరులు ఉన్నారు.



## ఎంపీటీసీ, జడ్పిటిసిల పోలింగ్ స్టేషన్ జాబితా విడుదల

కాళేశ్వరం, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరంలో తెలంగాణ రాష్ట్రం ఎన్నికల సంఘం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఆదేశాల మేరకు ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికల డ్రాఫ్ పోలింగ్ స్టేషన్ జాబితాను ప్రకటించారు. ఎన్నికల జాబితాపై ప్రజాప్రతినిధులకు, యువతకు, నాయకులకు ఎలాంటి అభ్యంతరాలు ఉన్న ఈనెల 8 వరకు మహాదేవపూర్ ఎంపీడీవో కార్యాలయంలో లిఖితపూర్వకంగా వ్రాసి ఇవ్వాలని ప్రత్యేక అధికారి, నాయబ్ తాసిల్దార్ కే.కృష్ణ ప్రకటనలో తెలిపారు.

## దేవస్థానంలో ప్రత్యేక పూజలు

కాళేశ్వరం, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త



మహాదేవపూర్ మండలం కాళేశ్వరంలో గల పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారికి పంచాయతీరాజ్ శాఖ ఈఎన్ సి నంగునూరి అశోక్ దంపతులు కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. వారికి ఆలయ అర్చకులు మర్యాదపూర్వక స్వాగతం పలికారు. అనంతరం అనుబంధ ఆలయమైన శుభానందాదేవి ఆలయంలో కుంకుమార్చన పూజలు చేశారు. అర్చకులు వేద పండితులు స్వామివారి శేషవస్త్రములతో ఆశీర్వదించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## ప్రమాద బాధితులని పరామర్శించిన నాయిని శ్రీనివాస్

కాటారం, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త



కాటారం గ్రామ పంచాయితీ సిబ్బంది పాడి సత్యంరాజు, తోట శేఖర్ లకు శనివారం కారు ఢీ కొట్టడంతో తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటన విషయం తెలుసుకున్న కాటారం మాజీ ఉప సర్పంచ్ నాయిని శ్రీనివాస్ వారిని పరామర్శించి ఆరోగ్య స్థితిని అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం కోసం కృషి చేస్తానని, గాయపడిన వారికి ధైర్యం ఇచ్చారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి షగీర్ ఖాన్, పున్నం రమేష్, చిలువేరి రూపేష్ లు ఉన్నారు.

# అవగాహన లేమితో ఇరు పార్టీ నాయకుల ఆరోపణలు

**రైతుల పట్ల చిత్తశుద్ధి లేని బిజెపి, బీఆర్ఎస్ నాయకులు..**

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి**



కాటారం, సెప్టెంబర్ 6, ప్రభతవార్త

ఇటీవల బిజెపి నాయకుడు చల్ల నారాయణరెడ్డి, బిఆర్ఎస్ నాయకుడు పుట్ట మధులు అవగాహన లేకుండా అనాలోచితంగా మాట్లాడుతూ రైతులను తప్పుదోవ పట్టిస్తున్నారని కాటారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో విమర్శించారు. యూరియా అనేది కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో రైతులకు పంపిణీ చేయబడుతుందన్నారు. రైతులకు కావలసిన యూరియాను అంచనా వేసి ఆయా రాష్ట్రాలకు పంపించాల్సిన బాధ్యత కేంద్రంలోని బిజెపి పార్టీ ఆధ్వర్యంలోని నరేంద్ర మోడీ సర్కార్ మాత్రమేనని తెలిపారు. యూరియాకు రాష్ట్ర ప్రభుత్వానికి ఎలాంటి సంబంధం లేకున్నా యూరియా కొరతను రాష్ట్ర ప్రభుత్వంపై, రాష్ట్ర మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబుపై నేపం నెట్టి పత్రిక సమావేశాల్లో మాట్లాడడం వారి అవివేకానికి నిదర్శనమని తీవ్రంగా తీయబట్టారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మొదటి నుండి రైతుల పట్ల కపట ప్రేమను ప్రదర్శిస్తుందని, రైతులపై ఏడు నల్ల చట్టాలు చేసి బలవంతంగా రుద్దగా, యావత్ దేశం తిరుగుబాటు చేసి కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేసి ఆ చట్టాలను తొలగించేలా చేయడం జరిగిందన్నారు. దేశాన్ని ఈ దేశ సంపదను అంబానీ, అదాని చేతుల్లో పెట్టడానికి కార్పొరేట్ వ్యవస్థను తీసుకురావడానికి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రయత్నిస్తుంటే అందుకు రాష్ట్రంలోని బిఆర్ఎస్ పార్టీ మద్దతు పలుకుతుందన్నారు. ఈ రాష్ట్రంలో యూరియా కొరత ఉందని దానికి పూర్తి బాధ్యత బిజెపి పార్టీదేనని, కేంద్రంలోని నరేంద్ర మోడీ దేనని సాక్షాత్తు చట్టాలు తెలిసిన వ్యక్తి బిజెపి పార్టీకి చెందిన ఎంపీ రఘునందన్ రావు పత్రికా సమావేశంలో పేర్కొనడం జరిగిందన్నారు. ఆపరేషన్ సింధూర్ వల్ల యూరియా రావడంలో ఆలస్యం జరిగిందని, అందుకు పూర్తి బాధ్యత మాదేనని ఇబ్బందులకు కారణం కూడా బిజెపి పార్టీ దేనని రఘునందరావు అంగీకరించడం కూడా జరిగిందన్నారు. కానీ స్థానికంగా సోయిలేని బిజెపి పార్టీ నాయకులు అందుకు విరుద్ధంగా మాట్లాడడం ప్రవర్తించడం, వారి రాజకీయ అవివేకానికి నిదర్శనమన్నారు. మండలాలలో యూరియా కృత్రిమ కొరతకు కారకులు కూడా బిజెపి పార్టీ వారేనని, అందుకు సహకరించిన టిఆర్ఎస్ పార్టీ వారు కూడా పూర్తి బాధ్యత వహించాలని, అందుకు రైతులకు సమాధానం చెప్పవలసిన అవసరం ఉందని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆరోపించారు. చల్ల నారాయణరెడ్డి, పుట్ట మధు మతిభ్రమించి మా నాయకులు శ్రీధర్ బాబుని, శ్రీను బాబుని అనవసరంగా ఆరోపణలు చేస్తూ ఉన్నారని అన్నారు. ప్రజలను రైతులను తప్పుదోవ పట్టించి శాంతంగా ఉన్న ప్రాంతాన్ని కల్లోల ప్రాంతంగా మార్చాలని కుట్ర పన్నుతున్నారని, అందుకు పూర్తి బాధ్యత వహించవలసి వస్తుందని, రాబోవు కాలంలో ప్రజల చేతిలో శిక్ష తప్పదని హెచ్చరిస్తున్నట్లు ప్రకటించారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఒన్న వంశవర్ధన్ రావు, యూత్ కాంగ్రెస్ మంథని డివిజన్ అధ్యక్షులు చీమల సందీప్, మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు ఆంగోత్ సుగుణ, కుంభం స్వప్న రెడ్డి, జాడి మహేశ్వరి, కొట్టె శ్రీహరి, కొట్టే ప్రభాకర్, చీమల రాజు, అజీజ్, కుంభం రమేష్ రెడ్డి, జాడి రమేష్, చీర్ల తిరుపతిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట సబ్‌సెంటర్‌లో ఆయుష్మాన్ ఆరోగ్య సేవలపై తనిఖీ

నర్సంపేట, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త



పట్టణంలోని సబ్‌సెంటర్ ఆయుష్మాన్ ఆరోగ్య మందిరంలో నేషనల్ క్వాలిటీ అష్యూరేన్స్ స్టాండర్ట్ బృందం సభ్యులు శనివారం ఆరోగ్య సేవల నిర్వహణపై తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా రోగులకు ఇస్తున్నటువంటి ఆరోగ్య సేవలను తెలుసుకున్నారు. అలాగే రికార్డులు పరిశీలించి నాణ్యమైన సేవలు ఏవిధంగా అందుతున్నాయో క్షుణ్ణంగా పరిశీలించారు. అదేవిధంగా మందుల లభ్యత, ఆరోగ్య పరీక్షల లభ్యత ఏవిధంగా ఉందో తెలుసుకున్నారు. అదేవిధంగా బయోమెడికల్ వ్యర్థాల నిర్వాహణ వాడిన వస్తువుల స్టెబ్యులైజేషన్ నిర్వాహణను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డీఎంఅండ్‌హెచ్‌వో డా.సాంబశివరావు, డిప్యూటి డిఎంఅండ్‌హెచ్‌వో ప్రకాష్, నోడల్ ఆఫీసర్లు, వైద్య బృందం డా.శ్రావణ్, పిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్ డా.అరుణ్‌చంద్ర, డిస్ట్రిక్ క్వాలిటి మేనేజర్ అరుణ్, డీపీవో అర్చన ఇతర సభ్యులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయాలి

దుగ్గొండి, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసే విధంగా ప్రతి ఉపాధ్యాయుడు నిరంతరం పాటుపడాలని స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు ఎలుగొండ రామస్వామి అన్నారు. మండలంలోని లక్ష్మమారిపల్లి, రేబల్లె పాఠశాలను శనివారం రికార్డులను పరిశీలించారు. ముందుగా పాఠశాల విద్యార్థుల హాజరు పట్టికలను ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచాలన్నారు. మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం అందించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటే ఉచిత విద్య, రవాణా సౌకర్యం, పాఠ్యపుస్తకాలు ఉపకార వేతనం ప్రభుత్వం అందిస్తుందన్నారు. సర్కారు పాఠశాలలో మౌళిక వసతులు కల్పించే విధంగా చేస్తున్నారన్నారు. అనంతరం గ్రంథాలయంలో ఎన్ని పుస్తకాలు ఉన్నాయో అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు పాఠశాలకు రాకుంటే విద్యార్థుల వివరాలు తెలుసుకొని ఇంటింటికి వెళ్లి బండిపై కుర్చీలో పెట్టుకొని పాఠశాలకు తీసుకొస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీవిద్య, పి.సాయినాథ్‌రెడ్డి, నాంపెల్లి రాజయ్య తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులను పాఠశాలకు తీసుకొస్తున్న దృశ్యం

# విజయ్ శంకర్‌రూా మృతి ప్రజా ఉద్యమాలకు తీరని లోటు

**-ఎంసిపిఐ(యు)**

**జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్**



నర్సంపేట, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త

యంసిపిఐ(యు) మాజీ పోలిట్ బ్యూరో సభ్యుడు, పార్టీ కేంద్ర కమిటీ శాశ్వత ఆహ్వానితులు విజయ్ శంకర్ రూ మృతి ప్రజా ఉద్యమాలకు,ఎంసిపిఐ(యు) పార్టీకి తీరని లోటని పార్టీ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. శనివారం నర్సంపేట ఓంకార్ భవన్ లోఎంసిపిఐ(యు) ఆధ్వర్యంలో రాజస్థాన్ కోటా తల్వాండిలో తన 88 సంవత్సరాల వయస్సులో వృద్దాప్యంతో అమరత్వం పొందిన పార్టీ మాజీ పోలిట్ బ్యూరో సభ్యులు సీనియర్ నేత కామ్రేడ్ విజయ్ శంకర్ రూ చిత్రపటానికి పూలమాలలు వేసి రెండు నిమిషాలు మోనం పాటించి ఘనంగా నివాళి అర్పించారు. అనంతరం పార్టీ నర్సంపేట డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజా సాహెబ్ అధ్యక్షతన జరిగిన సంతాప కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పెద్దారపు రమేష్ మాట్లాడుతూ అమరజీవి కామ్రేడ్ విజయ్ శంకర్ రు కార్మిక ఉద్యమాల్లో ప్రముఖ పాత్ర పోషిస్తూనే రాజస్థాన్ రాష్ట్ర పార్టీ నిర్మాణంలో కామ్రేడ్ మోహన్ పునామియాతో కలిసి కీలకమైన బాధ్యతలు నిర్వహించిన గొప్ప మార్క్సిస్ట్ నాయకుడని ఉన్నారు. కామ్రేడ్ ఓంకార్ చూపిన బాటలో బూర్జువా భూస్వామ్య పెట్టుబడిదారీ పాలకవర్గ శక్తులకు వ్యతిరేకంగా కమ్యూనిస్టులు ఐక్యత కోసం నిరంతరం పరితపించిన గొప్ప వ్యక్తి అని అలాంటి వ్యక్తి మరణం కష్టజీవుల పోరాటాలకు కమ్యూనిస్టు ఉద్యమాలకు తీరనిలోటని పేర్కొన్నారు. ఆయన ఆశయ సాధననే ఆయనకు ఇచ్చే ఘనమైన నివాళి అని అన్నారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు గోనె కుమారస్వామి ఐక్య ప్రజానాట్యమండలి, మహిళా సంఘం రాష్ట్ర కార్యదర్శులు కన్నం వెంకన్న వంగల రాగసుధ పార్టీ రాష్ట్ర నాయకులు కుటుంబ బాబురావు నాగెల్లి కొమురయ్య కనకం సంధ్య జిల్లా నాయకులు మాలోత్ సాగర్ సుంచు జగదీశ్వర్ ముక్కెర రామస్వామి కొత్త కొండ రాజమోళి కేశెట్టి సదానందం ఐతమ్ నాగేష్ మాలోత్ మల్లికార్జున్ ప్రభాకర్ ఒదేలు దాసు కుమారస్వామి నరసయ్యలతోపాటు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతకు ఘన సన్మానం

నల్లబెల్లి, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త



సెప్టెంబర్ 5 గురుపూజోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వం ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేస్తుంది. ఈ నేపథ్యంలో జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయునిగా మండలంలోని రంగాపూర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈ.రాజిరెడ్డి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును పొందగా ఆ ఉపాధ్యాయునికి తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఆ సంఘం జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య కార్యక్రమానికి అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పున్నం యాకుబ్‌రెడ్డి మాట్లాడుతూ విద్యావేర్లు ఎంత చేతుగా ఉంటాయో ఆ చెట్టుపండ్లు అంత మధురంగా ఉంటాయని ఆయన గుర్తు చేశారు. ఇలాంటి విజయానికి రహస్యం ఏమిలేదని కష్టించి పనిచేయడమే అని ఆయన విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఎంచుకొని దానిని సాధించడం కోసం నిరంతరం శ్రమించినప్పుడు మాత్రమే ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారని ఆయన పేర్కొన్నారు. అనంతరం ఇటీవల టిజీ హెడ్మాస్టర్‌గా పదోన్నతి పొందిన పున్నం యాకుబ్‌రెడ్డిని శాలువా కప్పి ఘనంగా సన్మానించినట్లు సాంబయ్య పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామకృష్ణ, సూరి, శ్రీనివాస్, మహేందర్‌రెడ్డి, రాంమనోహర్, వెంకటస్వారాజ్యలక్ష్మి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

-శనిగరం ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా గురుపూజోత్సవం....

మండలంలోని శనిగరం ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవాన్ని శనివారం జరుపుకున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఫ్రాన్సిస్ జేవియర్ అధ్యక్షతన ఈ కార్యక్రమ నిర్వహించి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో నైతిక విలువలు, మానవత్వ విలువలు గల విద్యాబుద్ధులు నేర్చుకొని దేశ భవిష్యత్ నిర్మాణంలో పాలుపంచుకోవాలని ఆయన సూచించారు. దీనికి ఉదాహరణ ఉపాధ్యాయ స్థానం నుండి భారతదేశ రెండో రాష్ట్ర పతిగా ఎదిగిన డా.సర్వేపల్లి రాధకృష్ణ అని ఆయన గుర్తు చేశారు. ఆ మహానుభావుని జన్మదినాన్ని ఉపాధ్యాయుల దినోత్సవంగా నిర్వహిస్తారని తెలిపారు. అనంతరం విద్యార్థుల నందేశాలు, సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. పాఠశాలలోని ఉపాధ్యాయులందరికి ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులు నటరాజు, శ్రీనివాస్, సుశీల, మంజుల, సంధ్యారాణి, రవూఫ్, వెంకట్రాజం, నర్సయ్య, శ్రీలత, సుల్తాన, సంధ్య, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ(ఎం)ఆధ్వర్యంలో పాదయాత్ర

**ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రజా ప్రభుత్వం వైపల్యం...**

**అధ్వానంగా తయారైన వాజేడు వెంకటాపురం రోడ్లు.**

**పునర్నిర్మాణం పై పట్టింపేదని ప్రజా ప్రభుత్వానికి ప్రశ్న.**

**రహదారుల పునర్నిర్మాణానికి 100 కోట్లు కేటాయించాలని డిమాండ్.**

**పాదయాత్ర ప్రారంభించిన సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు సూడి.కృష్ణారెడ్డి.**




**వెంకటాపురం ప్రభాత వార్త,** వాజేడు వెంకటాపురం మండలాలలో అపరిష్కృతంగా ఉన్న అనేక సమస్యల పరిష్కారానికి సిపిఐ(ఎం) గళమెత్తింది. అభివృద్ధి కోసమే కాంగ్రెస్ కండువా కప్పు కున్నాననే మాటలు కోటలు దాటాయి తప్ప ఏజెన్సీ ప్రాంతంలో అభివృద్ధి లేదన్నారు. భద్రాచలం నియోజకవర్గం పరిధిలో ఉన్న వాజేడు వెంకటాపురం మండలాలలో ప్రజా ప్రభుత్వ పాలనలో అభివృద్ధి జాడేది అని ప్రశ్నించారు. ప్రజా సమస్యలపై అధికార పార్టీకి పట్టింపేలేదన్నారు. భద్రాచలం,వెంకటాపురం నుండి వెంకటాపురం వరకు రోడ్డు అడుగుకో గుంట చొప్పున ఏర్పడి అద్వానంగా తయారైందన్నారు. ఆర్టీసీ బస్సులను సైతం కొన్ని నెలలుగా నిలిపివేసిన ప్రజా ప్రభుత్వంలో ఉలుకు లేదన్నారు. ఆర్టీసీ బస్సులు నడవకపోవడంతో కార్యాలయాలకు వెళ్లే ఉద్యోగులు, పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని గుర్తు చేశారు. ఈ రోడ్డు నిర్మాణానికి రూ 100 కోట్లు కేటాయిస్తేనే రోడ్డు నిర్మాణం పూర్తవుతుందన్నారు.

ప్రధాన రహదారి మరమ్మతులకు ప్రజా ప్రభుత్వం అసమర్ధత కారణంగానే నిధులు కేటాయించ లేకపోతున్నారని సిపిఐ(ఎం)రాష్ట్ర కమిటీ సభ్యులు సూడి.కృష్ణారెడ్డి, ములుగు జిల్లా పార్టీ కార్యదర్శి బిరెడ్డి.సాంబశిఘాటు వ్యాఖ్యలు చేశారు. దుర్భరంగా తయారైన భద్రాచలం వెంకటాపురం ప్రధాన రహదారి నిర్మాణానికి రూ.100 కోట్లు కేటాయించాలని సిపిఐ (ఎం) పార్టీ ఆధ్వర్యంలో పాదయాత్రను చేపట్టారు. ఈ పాదయాత్రను శనివారం యాకన్నగూడెం వద్ద సిపిఐ (ఎం) రాష్ట్ర కమిటీ సభ్యుడు సూడి కృష్ణారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా సూడి కృష్ణారెడ్డి, ములుగు జిల్లా కార్యదర్శి బిరెడ్డి సాంబశివ మాట్లాడుతూ... యాకన్నగూడెం

నిర్మాణానికి నిధులు కేటాయించేదాకా ఎర్రజెండా నాయకత్వంలో ఉద్యమాలు చేపట్ట నున్నట్లు హెచ్చరించారు. సిపిఐ(ఎం) ఆధ్వర్యంలో చేపట్టిన పాదయాత్ర ఆదివారం అంబేద్కర్ సెంటర్ కు చేరుతుందని అంబేద్కర్ సెంటర్లో జరిగే ముగింపు సభకు సిపిఐ(ఎం)పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి హాజరుకానున్నట్లు తెలిపారు. ముగింపు సభలో అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ పాదయాత్రలో సిపిఎం మండల కార్యదర్శి గ్యానం వాసు, కుమ్మరి శ్రీను, చారి,తోట నాగేశ్వరావు, కుంజా శ్రీను, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.




## ప్రభుత్వంపై టిఆర్ఎస్ పార్టీ అసత్య ఆరోపణలు

**స్థానిక ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీకి పరాభవం తప్పదు**

**జిల్లా కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ హ్యూమన్ రైట్స్ ఆర్ టి ఐ చైర్మన్ కిరణ్ కుమార్**



**వెంకటాపురం,ప్రభాతవార్త** ప్రభుత్వంపై బిఆర్ఎస్ పార్టీ అసత్య ఆరోపణ లు చేస్తుందని కాంగ్రెస్ నాయకులు కిరణ్ కుమార్ అన్నారు .మండల కేంద్రంలోని రోడ్డు భవనాల విశ్రాంతి భవనం నందు మండల కాంగ్రెస్ సమావేశంలో మాట్లాడారు .రాబోయే స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి పరాభవం తప్పదని జోస్యం చెప్పారు .ప్రభుత్వంపై బురద చల్లేందుకు యూరియా కొరత ఉందని అసత్య ఆరోపణలు చేస్తున్నారన్నారు. వెంకటాపురం మండలంలో రైతులందరికీ సంపూర్ణంగా యూరియా అందుబాటులో ఉందన్నారు .యూరియా కొరత ఉందని బిఆర్ఎస్ పార్టీ రైతులను తప్పు దోవ పట్టించేందుకు రాస్తారోకో పేరుతో రాజకీయ నాట్యం చేస్తుందన్నారు. బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం పైన చేస్తున్న దుష్ప్రచారాలను కాంగ్రెస్ కార్యకర్తలు తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. మండలంలో ఖరీఫ్ సీజన్ కు 800 మెట్రిక్ టన్నుల యూరియా ఉండగా 600 మెట్రిక్ టన్నులు యూరియా రైతులకు ఇవ్వడం జరిగిందన్నారు ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య రైతులకు ఇబ్బంది రాకుండా యూరియా నిలువలపై హామీ ఇచ్చారు అన్నారు. బిఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వం పై చేసిన ఆరోపణను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిట్టి మల్ల దేవా, యాసం రమేష్, రైతులు సురేష్ ,బొటవిజయ్, షేక్ సంసుద్దీన్, బొల్లె పురుషోత్తం ,శుభ వెంకటేష్, చెల్లూరు పాండు తదితరులు పాల్గొన్నారు.

## లంబాడీలతో గిరి పుత్రులకు తీవ్ర అన్యాయం..?

**లంబాడీలను ఎస్టీ జాబితానుండి తొలగించాలి**

**ఆదివాసి సంక్షేమ పరిషత్ జిల్లా కన్వీనర్ పర్షిక సతీష్**

**వెంకటాపురం,ప్రభాతవార్త** గిరి పుత్రులకు అందాల్సిన ఫలాలు లంబాడీలు అను భవిస్తున్నారని జిఎస్పీ జిల్లా కన్వీనర్ పర్షిక సతీష్ అన్నారు. లంబాడీ లను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని 2011 సంవత్సరంలో హైకోర్టులో కేసు వేసింది ఆదివాసి సంక్షేమ పరిషత్ అని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో బంజారా,సుగాలీలు ఎస్టీలు కాదని ఆరోపించారు. ఆదివాసులకు విభిన్నమైన సంస్కృతి సాంప్రదాయాలు ఆచారాలు ఉన్నాయన్నారు .దొడ్డి దారిన ఎస్టీ జాబితాలో చేరి ఆదివాసుల రాజ్యాంగ ఫలాలను అనుభవిస్తున్నారని తెలిపారు. లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించే వరకు ఆదివాసి సంఘాలు ,ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలు, ఆదివాసి యువత ప్రజలు ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఆదివాసీల అస్తిత్వం కాపాడుకునేందుకు ఉద్యమాలలో యువత భాగస్వామ్యం కావాలని అన్నారు. పెద్ద ఎత్తున ఆదివాసి ఉద్యమాలు చేయవలసిన సమయం ఆసన్నమైందని ప్రజలకు పిలుపునిచ్చారు .ప్రభుత్వం లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ నాయకులు బాబు ,రాంబాబు ,శంకర్ ,నాగరాజు ,రఘు, రాజ్ కుమార్ ,సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## లడ్డూ !! లక్ష 16 వేల రూపాయలు.

**ములుగు జిల్లా కేంద్రంలో గణపతి లడ్డు పాటకి భారీ డిమాండ్.**

**లక్ష 16 వేలకి లడ్డూ నీ కైవసం చేసుకున్న వారాహి రెస్టారెంట్ యజమాన్యం.**

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,** గణపతి నవరాత్రుల సందర్భంగా గణపతి మండపాలలో ఏర్పాటు చేసిన లడ్డు ప్రసాదంకి ప్రాంతాన్ని బట్టి విపరీతమైన డిమాండ్ ఉంటుంది. లడ్డూని కైవసం చేసు కునేందుకు పోటాపోటీగా ధర పెంచు కుంటూ పోవడం చూస్తూనే ఉంటాం. ఇందుకు వేదికగా ములుగు జిల్లా కేంద్రంలో శ్రీ వినాయక ఉత్సవ సమితి మెయిన్ రోడ్డు ములుగు గణేష్ చౌక్ ఆధ్వర్యంలో తొమ్మిది రోజులపాటు అంగరంగ వైభవంగా నవరాత్రి ఉత్సవాలు కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ములుగు పట్టణ ప్రజలందరూ, వ్యాపారస్తులు, పట్టణ ప్రముఖులు తొమ్మిది రోజులపాటు పూజలో పాల్గొని తొమ్మిది రోజులపాటు అన్నదాన కార్యక్రమాలు చేస్తూ గణపతిని పూజించారు. గణపతికి ప్రీతికరమైన లడ్డూ వేలంపాటను నిర్వాహకులు పోటాపోటీగా వేలంపాట నిర్వహించిన క్రమంలో లడ్డూ లక్ష 16 వేల రూపాయలుకి వారాహి రెస్టారెంట్ నిర్వాహకులకు లడ్డు దక్కింది. జిల్లాలోని అత్యధిక లడ్డు పాట ధర ఇదే అని తెలిసింది. ఈ నిమజ్జన శోభాయ యాత్రలో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు,ప్రజలు,కమిటీ సభ్యులు కొత్త సురేందర్, ఇమ్మడి. రాకేష్ యాదవ్,సానికొమ్ము. శ్రీనాథ్ రెడ్డి, ఎల్లావులఅశోక్,దేవిరెడ్డి. ఇంద్రసేనారెడ్డి,రుద్రోజు. వంశీ,బైకని. మధుయాదవ్, కోయిల. కవిరాజు, ఎల్కతుర్తి. శివరాం తదితరులు పాల్గొన్నారు.



## ఉత్తమ ఉపాధ్యాయుడు బి జయరాం కు ఘన సన్మానం...

**క్రమశిక్షణ ,నిబద్ధత, దార్శినికత, సేవ భావం కలిగిన ఉపాధ్యాయుడు జయరాం**



**వెంకటాపురం,ప్రభాతవార్త** వెంకటాపురం(నూగూరు) మండలంలో ని జిల్లా పరిషత్ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న భౌతిక శాస్త్ర ఉపాద్యాయుడు బోదే బోయిన జయరాం కు అరుదైన గౌరవం దక్కింది. ఉపాధ్యాయ దినోత్సవం సందర్బంగా జిల్లా కలెక్టర్ దివాకరా టి ఎస్ చేతుల మీదగా ఉత్తమ ఉపాధ్యాయుడి పురస్కారం జయరాం అందుకున్న విషయం పాఠకులకు విధితమే. దీనితో తాను పని చేస్తున్న పాఠశాల లోని తోటి ఉపాధ్యాయులు ,పాఠశాల ప్రధాన ఉపాద్యాయుడు, ఎంఈఓ జివి వి సత్యనారాయణ పాఠశాల విద్యార్థుల సమక్షం లో జయరాం ని శనివారం ఘనంగా సన్మానించారు. ఎంఈఓ జివి వి సత్యనారాయణ మాట్లాడుతూ క్రమశిక్షణ, నిబద్దత, దార్శనికత కలిగిన ఉపాద్యాయుడు జయరాం అని కొనియాడారు. విద్యార్థులలో సృజనాత్మకతను వెలికి తీసే విధంగా బోధనోపకరణలతో బోధించే నైపుణ్యం ఉన్న ఉపాధ్యాయుడు జయరాం అన్నారు. విద్యార్థులను లక్ష్యం వైపు ప్రయాణించేలా నిత్యం ఎప్పటికప్పుడు వారికి అవగాహనా కల్పిస్తాడని తెలిపారు. ఉత్తమ ఉపాద్యాయుడు అర్హత తమ పాఠశాల లో పని చేస్తున్న జయరాం కు రావడం పాఠశాలకు మండలానికి గర్వకారణం అని తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయులు జయరాం ని సాల్వా తో సత్కరించారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు..

## నీటి కుంటలో పడి వ్యక్తి మృతి.

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త,**

ములుగు జిల్లా మంగపేట మండలం బ్రాహ్మణపల్లిలో ప్రమాదవశాత్తు నీటి కుంటలో పడిగారా అంజన్న (54) మృతి చెందిన ఘటన శనివారం చోటుచేసుకుంది. స్థానికుల నుండి సేకరించిన వివరాల ప్రకారం ములుగు జిల్లా వాజేడు మండలం ధర్మారం గ్రామానికి చెందిన వ్యక్తి బ్రాహ్మణపల్లిలో గణేష్ నిమజ్జనానికి బంధువుల ఇంటికి వచ్చినట్లు సమాచారం. ఈ క్రమంలో అంజన్న ప్రమాదవశాత్తునీటి కుంటలో పడి మరణించాడు. ఈ సంఘటన ఆ ప్రాంతంలో విషాదాన్ని నింపింది.

## అట్టహాసంగా మండల స్థాయి టిఎల్ఎం మేళా

**ముఖ్య అతిథిగా ఎంపీడీవో రాజేంద్రప్రసాద్**

**వెంకటాపురం,ప్రభాతవార్త** బోధనోపకరణాలతో విద్యాబోధన విద్యార్థుల్లో నైపుణ్యతను పెంచుతుందని ఎంపీడీవో రాజేంద్ర ప్రసాద్ అన్నారు. వెంకటాపురం మండలం చిరుతపల్లి ఆశ్రమ పాఠశాల1 లో మండల స్థాయి టిఎల్ఎం మేళా కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు సులభతరంగా నేర్చుకోవడానికి కఠిన తరమైనటువంటి అంశాలను అర్థం చేసుకోవడానికి బోధనోపకరణాలు ఉపయోగ పడతా యన్నారు. విద్యార్థులు సృజనాత్మకత నైపుణ్యత పై దృష్టి సారించా లన్నారు. మండల విద్యాశాఖ అధికారి జి వి వి సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థులను తార్కిక ఆలోచనల నైపుణ్యాల వైపు ఉపాధ్యాయుల బోధన ఉండాలని అన్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకత వెలికి తీసే విధంగా బోధనోపకరణాలతో బోధన ఉండాలని ఉపాధ్యాయులకు సూచించారు .మండల స్థాయి మేళాలో వివిధ పాఠశాలల నుండి 150 ఎగ్జిబిట్స్ ప్రదర్శించడం జరిగిందన్నారు . ఈ మండల స్థాయి మేళ న్యాయ నిర్ణేతలుగా పశువుల సూర్యనారాయణ, పండ రామారావు, సురేష్,విజయ్,సిద్దబోయిన భుజింగరావు వ్యవ హరించారని తెలిపారు. సబ్జెక్టుకు రెండు నుండి మొత్తంగా 10 ఎగ్జిబిట్స్ ఎంపిక చేసి జిల్లా స్థాయిలో ప్రదర్శించడం జరుగుతుందని తెలియ జేశారు. జిల్లా స్థాయికి ఎంపికైన పాఠశాలల ఉపాధ్యాయులను అభినందించ నైనదని తెలిపారు. మండల స్థాయి మేళ కార్యక్రమంలో ఆలు బాకా ,చిరుతపల్లి, వెంకటాపురం, లక్ష్మీనగరం కాంప్లెక్స్ ప్రధానో పాధ్యాయులు దేశ వెంకట్రావు ,జివివి సత్యనారాయణ, సోమ్లా, కోడి రవీందర్, సీఆర్పీలు రాంబాబు, రాజారావు ,నరసింహారావు, నరసింహులు విద్యారులు పాల్గొన్నారు.




# మేడారం అడవుల్లో పెద్ద పులి

**మేడారం ప్రభాతవార్త సెప్టెంబర్ 06**



ఏజెన్సీ ప్రాంతమైన తాడ్వాయి మండలం మేడారం అడవుల్లో పెద్దపులి సంచరిస్తున్నట్లు తెల్సింది, పశువుల కాపరుల కు అడుగులు కనిపించినట్లు తెలిపారు. ఊరట్టం సమీపం లోని కొంద్రేటివాగు నీళ్లపారకం ఉంటుంది. ఎల్లకాలం ప్రవహిస్తుంది. మేడారం, కన్నెపెల్లి ఏరియా అడవి ప్రాంతం నుంచి వాగులు పత్తి, వరి పంటల్లో తిరిగినట్లు అడుగులు ఉన్నాయని తెలిపారు. వర్షాకాలంలో పెద్దపులి సంచారం ఏముటి? అనేది పలుగ్రామాల గిరిజనుల్లో ఒకవైపున భయపడుతున్నారు. మరొకవైపున సందేహాలువ్యక్తం చేస్తున్నారు. ములుగుజిల్లాలో పెద్దపులి సంచరిస్తున్నట్లు, రెండురోజులుగా తెలుస్తుంది. మేడారం అడవుల్లోకు వచ్చినట్లు ఆహారం కోసం సంచ˘రుస్తున్నట్లు కొందరు అంటున్నారు. మేడారం, తాడ్వాయి, కొండాయి, దొడ్ల గ్రామాల్లో గిరిజనులకు పశువులు ఉంటాయి. వెంకటాపురం( రామప్ప)శివారు అడవుల్లో నుంచి కాల్వపెల్లి ,కన్నెపెల్లి, మేడారం అడవుల్లోకి ప్రవేశించినట్లు ఆ ఏరియా పశువుల కాపర్లద్వార గ్రామస్తులకు తెల్సినట్లు చెప్పారు. ఈ సమారం



అంతటా దానంలావ్యాపించింది. పైనతెలిపిన అటవీశాఖ అదికారులు అప్రమత్తం అయునట్లు తెల్సింది. రామప్ప,వెంకటాపురం ఏరియాలో ఫారెస్టు అదికారులు పెద్దపులి అడుగులను గుర్తించినట్లు తెలపడంతో మేడారం, కన్నెపెల్లి ఊరట్టం ఏరియాలో పనుచేస్తున్న అటవీశాఖ అధికారులు అప్రమత్తం అయ్యరు...ప్రజలను అలెర్టుచేసినట్లు ఎఫ్ ఆర్ ఓ తెలిపె!!!!!!!!!!పెద్దపులి సంచారంపై ప్రభాతవార్త మేడారం ఎఫ్ ఆర్ ఓ ఎల్లయను వివరణ అడిగింది.ఇప్పటికి మాకు ఎలాంటి విషయం తెలవదు ఒకవేళ తెలిస్తె ప్రజలను అలెర్థు చేస్తామన్నారు.పెద్దపులి వెంకటాపురం అడవుల నుంచి మేడారం వైపుగా వచ్చినట్లు సోషల్ మీడియలో వైరల్ అవడంపై తాముకుడ అలెర్థు చేసినట్లు తెలిపారు ...మేడారం తూర్పు ఎఫ్ ఎస్ ఓ లింగయ్య వివర!!!!!!!!!!!!వెంకటాపురం అడవుల నుంచి మేడారం అడవుల్లోకని తెల్సింది మేముకూడ అప్రమత్తం ఆయ్యము, మేడారం, కామారం, బోడిగూడ ఏరియవాల్లకు తెలిపి అలెర్టు చేస్తమని తెలిపారు. గత ఎడాది వేసవిలో ఈవిదంగానె వచ్చి కామారంలో పశులను పట్టింది. పులినిచూసిన పశుల కాపరులు అడవిలో తప్పించుకున్నట్లు తెలిపారు. ఈసారి ముందుగానే జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలిపారు.




## ఉత్తమ ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం

**సమాజంలో భావి భారత పౌరులుగా, తీర్చిదిద్దడమే ఉపాధ్యాయులుగా మా లక్ష్యం**



**గోవిందరావుపేట ప్రభాతవార్త** మండల విద్యా వనరుల కేంద్రంలో శనివారం నాడు మండల విద్యాధికారి గొంది దివాకర్ అధ్యక్షతన ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించినారు. మండలము లో నుంచి మండల స్థాయిఉత్తమ ఉపాధ్యాయులు గా ఎంపికైన 22 మంది ఉపాధ్యాయిని ఉపాధ్యాయులను, శాలువాలతో మండల విద్యాధికారి ఘనంగా సన్మానించారు. అనంతరం సన్మాన గ్రహీతలు ఒక్కొక్కరు మాట్లాడుతూ, ప్రభుత్వం పాఠశాలల పట్ల,చూపిస్తున్న శ్రద్ధ విద్యార్థుల పట్ల ప్రభుత్వానికి ఉన్న అంకిత భావం గురించి కొనీ ఆడారు. తమ పాఠశాలలో వచ్చే విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధన అలాగే సామర్థ్యా దారిత విద్యాబోధన చేపట్టడం జరుగుతుందని, దాంతో విద్యార్థులు శాస్త్ర సాంకేతిక విద్యను కూడా అందిపుచ్చుకొని తమ విజ్ఞానాన్ని పెంచు కుంటున్నారని అన్నారు. తల్లి జన్మనిస్తే తండ్రి స్వశక్తి వచ్చేవరకు పోషిస్తే గురువు అజ్ఞానంలో నుంచి ఆత్మజ్ఞానంలో నడిపించే ఒక మార్గదర్శిగా విద్యార్థుల పట్ల వ్యవహరిస్తున్నారని అన్నారు. ప్రేమ అభిమానాలు తమ సద్గుణాలను వారికి పంచి సమాజంలో భావి భారత పౌరులుగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని అన్నారు మండలంలోని కేజీబీవీ మోడల్ స్కూల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు ప్రాథమిక పాఠశాలలు నుంచి ఉపాధ్యాయులను ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేసినారు ఈ కార్యక్రమంలో జిల్లా అకాడమీ మానిటరింగ్ ఆఫీసర్ కె మల్లారెడ్డి, జిల్లా సైన్స్ అధికారి ఏ. జయదేవ్, స్కూల్ ప్రధానో పాధ్యాయులు కె.సోమారెడ్డి, ఉపాధ్యాయ సంఘాల జిల్లా బాధ్యులు రెడ్డి వాసుదేవ రెడ్డి ,హెచ్.సమ్మయ్య మండల బాధ్యులు,కే. నాగేశ్వరావు, ఎస్. చంద్రారెడ్డి,బానోతు రామ్ కుమార్,ఏ.సంతోష్ మరియు సన్మాన గ్రహీతలు తదితరులు పాల్గొన్నారు

# సోమవారం చలో కలెక్టరేట్ ముట్టడి విజయవంతం చేయాలి..

**వి.హెచ్. పి ఎస్, సి.పి.హెచ్.పి.ఎస్. ఆధ్వర్యంలో గ్రామాలలో చైతన్య ప్రచారం.**

**ఎన్నికల ముందు ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలి**

**ఎం.ఆర్.పి.ఎస్,మండల అధ్యక్షుడు ఎనగందుల మొగిలి మాదిగ.**



**గోవిందరావుపేట ప్రభాతవార్త** మండలం కేంద్రంలో శనివారం నాడు, గోవిందరావుపేట, రంగాపురం మెద్దుల గూడెం గ్రామాల వితంతువులు వికలాంగులు గ్రామాలలో వికలాంగులకు వృద్ధులు వితంతువులకు కల్లుగీత కార్మికులకు చేనేత పెన్షన్దారులకు, రక్తహీనత, బీడీ కార్మికుల వ్యాధి గ్రస్తులకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఎన్నికల మేనిఫెస్టో ద్వారా బహిరంగ సభల లో, ఏ హామీ అయితే ఇచ్చిందో ఆ హామీని నెర వేర్చాలని. ఎమ్మార్పీఎస్, వి హెచ్ పి ఎస్, ఆధ్వర్యంలో ఆరోగ్యశ్రీ పోరాట ఉద్యమాల వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణమాదిగ,ఆదేశాల మేరకు చేయూత పెన్షన్దారుల హక్కుల పోరాట సమితి నాయకులు బుర్రి వీరయ్య మాదిగ నేతృత్వంలో గ్రామాలలోప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఎనగందుల మొగిలిమాదిగ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, ప్రచారం లో వికలాంగులు చేయూత పెన్షన్ థారుల హక్కుల పోరాట సమితి, ఉద్యమ పోరాట కార్యాచరణ సన్నాహక చైతన్య ప్రచార కార్య క్రమంలో ముఖ్య అతిదులు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ, ఉద్యమ పోరాటాలతోనే,గతంలో పెన్షన్ హెచ్చింపు సాధ్య మైందని, గీత కార్మికులు,చేనేత కార్మికులు, బీడీ కార్మికులకు పెన్షన్ పెంచు తామని, ఎన్నికల ముందు స్పష్టమైన హామీ, ఇచ్చి ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచి బహిరంగ సభలలో వాగ్దానం చేసిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలోకి వచ్చి 21 నెలలు గడుస్తున్నా మాట్లాడని ప్రతిపక్ష పార్టీ తెలంగాణ బిఆర్ఎస్ పార్టీ, అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం వికలాంగుల పక్షాన మరియు చేయూత పెన్షన్ దారుల పక్షాన పూర్తిగా విఫలమ య్యాయని, సోమవారం నాడు కలెక్టరేట్ ముట్టడి జయప్రదం చేయాలని ప్రజలకు పిలుపు నిచ్చారు.వికలాంగుల హక్కుల పోరాట సమితి, చేయూత పెన్షన్ దారుల హక్కుల పోరాట సమితి కల్లుగీత కార్మిక సంఘం నాయకురాలు కాసగాని లక్ష్మీ గౌడ్, వికలాంగుల హక్కుల పోరాట సమితి నాయకులు నాతిన ధనమ్మ ఎమ్మార్పీఎస్ నేతలు తదితరులు పాల్గొన్నారు

# టి ఎల్ ఎం మేళాను ప్రారంభించిన ఎంఈఓ మల్లయ్య

**ప్రభాతవార్త ఏటూరు నాగారం సెప్టెంబర్ 6:**



స్థానిక మండల విద్యా వనరుల కేంద్రంలో టి ఎల్ ఎం మేళాను మండల విద్యాశాఖ అధికారి కొయ్యడ మల్లయ్య శనివారం ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పాఠశాల విద్యార్థులలో గణిత,భాష విద్యాసామర్థ్యాలను పెంపొందించేందుకు రూపొందించిన ఎఫ్ ఎల్ ఎన్ కార్యక్రమంలో భాగంగా టి ఎల్ ఎం మేళాను ప్రారంభించడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా మండలం లోని వివిధ పాఠశాలలోనీ ఉపాధ్యాయులు అందరూ తెలుగు, ఇంగ్లీష్, గణితం, పరిసరాల విజ్ఞానం సబ్జెక్టుల సబ్జెక్టులను విద్యార్థుల స్థాయికి అనుగుణంగా సులభరీతిలో బోధించేందుకు విద్యార్థుల గుణాత్మక అభ్యసనకు వీలుగా బోధించేందుకు వినూత్న రకాలైన టీచింగ్ లెర్నింగ్ మెటీ రియల్ తయారు చేసుకొచ్చి మండల స్థాయిలో నిర్వహించిన టిఎల్ఎం మేళా పోటీలలో ప్రదర్శించారనీ తెలిపారు. ఉత్తమ టిఎల్ఎం ప్రదర్శించి గెలు పొందిన విజేతలుతెలుగు విభాగంలో డి .ప్రవళిక రామన్నగూడెం ప్రథమ స్థానం, ఎస్. స్రవంతి ఎంపీయుపీఎస్ శంకరాజు పల్లి, ద్వితీయ ద్వితీయ స్థానం,గణితం విభాగంలో ఎస్. స్రవంతి ఎంపీపీ ఎస్ శంకరాజు పల్లి,ప్రథమ స్థానం,ఎ .రాజేందర్ ద్వితీయ ఎంపీపీ ఎస్ ఇప్పలగడ్డ ఆంగ్లము విభాగము పి.రాజశేఖర్ ప్రథమ స్థానం ఎంపీపీ ఎస్ నార్త్,బి. ప్రవీణ్ ద్వితీయ ఎంపీపీఎస్ రామ్ నగర్,పరిసరాల విజ్ఞానం విభాగంలో బి .ప్రవీణ్ ప్రథమ ఎంపీపీ ఎస్ రాంనగర్,టీ .నీలిమ ద్వితీయ ఎంపీపీ ఎస్అంబేద్కర్ నగర్,మరియు ప్రత్యేక బహుమతి డి. సౌజన్య ఎంపీపీస్ ఎటూర్ నాగారం ,బి. సారంగపాణి ఎంపీపీ ఎస్ నార్త్ , పై ఉపాధ్యా యులు జిల్లా స్థాయి టి.ఎల్.ఎమ్ మేళాకు ఎంపిక కావడం జరిగిందనీ అన్నారు. జిల్లాస్థాయి ఎంపికైన వారికి ఈ సందర్భంగా ఆయన ప్రశంసా పత్రాలు అందజేశారు .ఉత్తమ టిఎల్ఎం ప్రదర్శించిన ఉపాధ్యాయులకు అభి నందనలు తెలిపి జిల్లా స్థాయిలో కూడా రాణించాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు

## సామాజిక వైద్యశాలలో రోగులకు పండ్లు పంపిణీ

**ప్రభాతవార్త ఏటూర్ నాగారం సెప్టెంబర్ 6:** మహమ్మద్ ప్రవక్త పుట్టినరోజు వేడుకల సందర్బముగ మిలాద్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఏటూరు నాగారం ప్రభుత్వ సామాజిక వైద్యశాలలో రోగులకు పండ్ల పంపిణి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మత పెద్దలు సలీం ఖాన్, అయ్యూబ్ ఖాన్, ఖలీల్, గౌస్,మరియు మిలాద్ కమిటి యువకులు తదితరులు పాల్గొన్నారు



## గుంతలు పడిన మేడారం రోడ్లు,!

**అవస్థలు పడుతున వాహన చోదకులు,,**

**ఆర్టీసివైజంక్షన్ నుంచి హరితా హోటల్ దాక గొయ్యిలు,,కొత్తూరు,, నార్లాపురం చెక్ పోస్టుదాక కొట్టుకుపోయె, తు తు మంత్రంగా మరమ్మత్తు పనులు,**



**మేడారం ప్రభాతవార్త సెప్టెంబర్ 06)** మేడారం సందర్సించె గుంతలుపడిన రోడ్డే దిక్కుగా మారింది, ప్రతీరోజు వందలాది మంది భక్తులు పొరుగురాష్టాలనుంచి వస్తున్నారు ఆర్టీసి వైజంక్షన్ సమీపం నుంచి పూజారుల ఇండ్లనుంచి రెడ్డిగూడెం వెల్లెక్రాస్ రోడ్డు దాకగుంతలు పడ్డాయి. అంతెకాకుండా జంపన్నవాగు అవతలనుంచి ఉరట్టం స్తూపం, నార్లాపురం చెక్ పోస్టు వరకు రోడ్డుపై పెద్ద,పెద్దగుంతలు పడ్డాయి. వాహనచోదకులు వెల్లలేని విధంగా ప్రమాదకరంగా మారాయి. దేవతలను దర్సించుకునేందుకు వాహనాలలో వస్తున్న భక్తులు అవస్థలు పడుతున్నారు. గుంతలుమాత్రం భయంకరంగా ఉన్నాయి. వాహనాలు నడవలేని విధంగా ఉన్నాయని భక్తులు ఆరోపిస్తున్నారు.

## క్రీడల్లో రాణించి జిల్లాకు పేరు తీసుకురావాలి

ప్రభాతవార్త సుబేదారి:

రాష్ట్ర, జాతీయస్థాయి క్రీడల్లో రాణించి జిల్లాకు పేరు తీసుకురావాలని నిట్ ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ రవికుమార్ అన్నారు. జేఎన్ఎస్ లో శనివారం నిర్వహించిన జిల్లా స్థాయి సివిల్ సర్వీసెస్ సెలక్షన్స్ కు డాక్టర్ రవికుమార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగుల కోసం నిర్వహించే జిల్లా స్థాయి సివిల్ సర్వీసెస్ క్రీడా సెలక్షన్స్ మంచి స్పందన రావడం సంతోషకరమన్నారు. వివిధ ప్రభుత్వ ఉద్యోగాల్లో ఉద్యోగం చేస్తూ క్రీడలపై మక్కువతో పోటీల్లో పాల్గొనడం అభినందనీయమన్నారు. ఉద్యోగులు అని ఒత్తిడి గురికాకుండా ఇలాంటి పోటీల్లో పాల్గొనాలని సూచించారు. అనంతరం సెలక్షన్స్ కు హాజరైన ఉద్యోగులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. అనంతరం జిల్లా యువజన క్రీడా అధికా రి గుగులోత్ అశోక్ కుమార్ మాట్లాడుతూ డాక్టర్ రవికుమార్ ఫిజికల్ ఎడ్యుకేషన్ లో ఉన్నత స్థాయిలో చేరుకుని పలువురి



జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులు అందించిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. ఈ సందర్భంగా డిఎస్ఏ ఆఫీసులో ఆవరణలో రవికుమార్ మొక్కలు నాటారు. అనంతరం డాక్టర్ రవికుమార్ ను ఘనంగా సన్మానించారు. డీఎస్ఏ కోచ్ లు, ఆఫీస్ ఇబ్బంది, తదితరులు పాల్గొన్నారు

## అంపశయ్యపై మడికొండ గ్రంథాలయం

కాజీపేట్ మండల్,సెప్టెంబర్ 6(ప్రభాత వార్త)



మడికొండ కాళోజి నివసించిన,నడయాడిన నేల టంక శాల అశోక్ ప్రముఖ పాత్రికేయుడు పుట్టిన ఊరు మడికొండ గ్రంథాలయం అంతశయ్య పై ఉండి దీనంగా అభివృద్ధి కొరకు ఎదురుచూస్తుంది. 1993 సంవత్సరంలో జవహర్ రోజ్గార్ యోజన పథకం క్రింద గ్రంథాలయం ప్రారంభమైంది.నేటికీ 32 సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ పూర్తిస్థాయిలో లైబ్రేరియన్ ఇప్పటికీ లేరు.ఇన్చార్జి లైబ్రేరియన్ తో నడుపుతున్నారు రెండు సంవత్సరాల క్రితం గోడ కూలిపోయింది.గత సంవత్సరం గుర్తు తెలియని దుండగులు కిటికీలు పగలగొట్టారు.అయినా అధికారులు నాయకులు ఇటు వైపు కన్నెత్తి చూడడం లేదు.విషయం తెలుసుకున్న సామాజిక కార్యకర్తలు ప్రకాష్,సుధాకర్ గ్రంథాలయాన్ని సందర్శించి గ్రామస్తులను వివరాలు అడిగి తెలుసుకున్నారు,వెంటనే గ్రంథాలయ అభివృద్ధి పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు.లేనియెడల గ్రామస్తులతో కలిసి కలెక్టర్ కి ఫిర్యాదు చేస్తామని చెప్పారు .కార్యక్రమ తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ సిటిజన్ లీగల్ ఎయిడ్ క్లినిక్ ను ప్రారంభించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి

ప్రభాతవార్త సుబేదారి:

హనుమకొండ జిల్లా ప్రజా పరిషద్ లోని వయో వృద్దుల డే కేర్ సెంటర్ లో సీనియర్ సిటిజెన్ లీగల్ ఎయిడ్ క్లినిక్ ను హనుమకొండ జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీ కే. పట్టాభి రామారావు గారు ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ వయోవృద్ధులు అంటే వృద్దులు కాదు అనుభవం కలిగిన వ్యక్తులు అని అలాగే వారిని, వారి యొక్క హక్కులను గౌరవించి కాపాడాలని అన్నారు. అడ్వకేట్ లు వయోవృద్దుల యొక్క కేసులను త్వరితగతిన పూర్తి అయ్యేలా న్యాయమూర్తుల ముందుకు తీసుకురావాలన్నారు. వయోవృద్దుల లీగల్ ఎయిడ్ క్లినిక్ గురించి మాట్లాడుతూ ఈ యొక్క వ్యవస్థను పట్టణాల్లో కాకుండా మండల పరిధిలో మరియు గ్రామా పరిధిలో ఏర్పాటు చేయడానికి సహకరిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమం లో హనుమకొండ జిల్లా న్యాయ



సేవాధికార సంస్థ కార్యదర్శి క్షమా దేష్పాండే గారు, జిల్లా సంక్షేమ అధికారి శ్రీమతి జయంతి గారు, జిల్లా ట్రిబ్యునల్ సభ్యులు శ్రీమతి అనిత రెడ్డి గారు, దేవాచారి గారు, నాగులగాం నరసయ్య గారు,!! రేపాల నర్సింహారాములు గారు, దామోదర్ గారు, గోకారపు రాజేందర్ గారు, గంటి సాంబయ్య గారు, సత్యనారాయణ గారు, భూశిరెడ్డి గారు, వివిధప్రాంతానుండి వందమంది సీనియర్ సిటిజన్స్ పాల్గొన్నారు. తదనంతరం సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి రాల యుగంధర్ వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది పాల్గొన్నారు.

## టిజిఎన్పిడిసిఎల్ అసోసియేషన్ కంపెనీ సెక్రటరీగా దిలీప్ కుమార్

ప్రభాతవార్త సుబేదారి:



వరగల్ జిల్లా తొర్రూర్ ప్రాంతానికి చెందిన మడిపెద్ది దిలీప్ కుమార్ టి జి ఎన్ పి డి సి ఎల్ ఏ ఈ కంపెనీ సెక్రటరీ గా ఎన్నికయ్యారు. ఈనెల రెండవ తేదీన స్టేట్ వారిగా నాలుగు కంపెనీల ఎన్నికలు జరగగా శుక్రవారం ప్రకటించిన ఎన్నికల ఫలితాలలో టీజీడీసీఎల్ కంపెనీ సెక్రటరీగా మడిపెద్ది దిలీప్ కుమార్ విజయం సాధించారు ఇతను ప్రస్తుతం గొర్రెకుంట ఏఈగా విధులు నిర్వర్తిస్తున్నారు. వైస్ ప్రెసిడెంట్ గా నవీన్ జగిత్యాల ఏఈగా,జాయింట్ సెక్రటరీ గా సిహెచ్ నవీన్ నయీమ్ నగర్ ఏఈగా ప్రస్తుతం పని చేస్తున్నారు. వీరికి ఏఈలు అధికారులు పలువురు నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా ఉపాధ్యాయులైన వేళ

కాజీపేట్ మండల్,సెప్టెంబర్ 6(ప్రభాత వార్త)


కాజీపేట్ రహమత్ నగర్ మేధా కాన్సెప్ట్ స్కూల్ లో ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు స్కూల్ పిల్లలు ఉపాధ్యాయులుగా బాధ్యతలు నిర్వహించారు.ఈ సందర్భంగా మేధా కాన్సెప్ట్ స్కూల్ డైరెక్టర్స్ వి.మధుకర్ రెడ్డి,దివ్య శృతి రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయ దినోత్సవం అనగా అజ్ఞానమనే అంధకారాన్ని పారద్రోలి విజ్ఞానమనే వెలుగును నింపే ఉపాధ్యాయుడ్ని భారతదేశంలో సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినం రోజు సెప్టెంబర్ 5న ప్రతి సంవత్సరం జరుపుకుంటారు.ఈ రోజు సెలవుదినం కాదు.ఉత్సవం జరుపుకొనవలసిన దినం.పాఠశాలలు యధావిధిగా జరిగి,ఉత్సవాలు ఈ రోజున ఉపాధ్యాయులకు జాతీయ,రాష్ట్రీయ, జిల్లా స్థాయిలలో పురస్కారాలు,గౌరవసత్కారాలు జరుగుతాయి.మన జీవితంలో ఉన్నత స్థానం గురువుకు ఇస్తాం. మనల్ని జ్ఞానవంతులుగా తీర్చిదిద్దడంలో ఒక గురువు కృషి వెలకట్టలేనిది.అటువంటి గొప్ప వ్యక్తులను



స్మరించుకుంటూ సర్వేపల్లి రాధాకృష్ణన్ పుట్టినరోజు సందర్భంగా సెప్టెంబర్ 5వ తేదీన భారతదేశంలో టీచర్స్ డే జరుపు కుంట న్నాముఈరోజున,విద్యార్థులు తమ ఉపాధ్యాయుల పట్ల గౌరవం, కృతజ్ఞతను ,ప్రదర్శించారు.పాఠశాలలు సమావేశ ాలు,నృత్యాలు,ప్రసంగాలు, ఉపాధ్యాయుల కోసం బహుమతులు నిర్వహించారు.ఉపాధ్యాయులు చదువుల జీవితంలో మనల్ని నడిపిస్తారు.అని ప్రేరేపించారు. ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలుపుతూ కార్డులు,పువ్వులు,పాటలతో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు స్కూల్ పిల్లలు,పేరెంట్స్ తదితరులు పాల్గొన్నారు

## రైతు రమేష్ సేవలు అభినందనీయం

హసన్ పర్తి, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త.



గత 33 సంవత్సరాలుగా విద్యుత్ సంస్థలో హెల్పర్ ఉద్యోగంలో చేరి లైన్ ఇన్స్పెక్టర్ గా ఇటీవల పదవీ విరమణ చేసిన రౌతు రమేష్ కుమార్ ను శాసనమండలి ఉపసభాపతి బండ ప్రకాష్ ఘనంగా సన్మానించారు .శనివారం రోజు హనుమకొండలోని ఎమ్మెల్సీ బండ ప్రకాష్ తన క్యాంపు కార్యాలయంలో పూ లబోకేతో శాలువాతో రమేష్ కుమార్ ను సన్మానించారు ,ఒకవక్క ఉద్యోగం చేస్తూనే మరో పక్క దళిత బహుజనుల కోసం నిరంతరం పోరాటం చేసిన వ్యక్తి అని ఆయన అభిప్రాయపడ్డారు రాబోయే కాలంలో పేద ప్రజల కోసం తన శక్తి వంచన లేకుండా కృషి చేయాలని వారి సమస్యలు పరిష్కారం కోసం నిరంతర పాటుపడాలని ఆయన కోరారు అనేక సంవత్సరాలుగా పేద ప్రజల కోసం పరితపించిన వ్యక్తి రమేష్ కుమార్ అని ఆయన సేవలను కొనియాడారు ఈ సందర్భంగా డాక్టర్ కృష్ణకుమార్ , జడల రవి , కె . కృష్ణ, పులి రజనీకాంత్ తదితరులు రమేష్ కుమార్ కు అభినందనలు తెలిపారు.

## 9న చలో వరంగల్,లంబాడీల శాంతి ర్యాలీకి తరలిరావాలి

సెప్టెంబర్ 6, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్



:తెలంగాణలో కోయ, గోండులకు చెందిన కొద్దిమంది స్వార్థ రాజకీయ నాయకులు తమ రాజకీయ లబ్ధికోసం, స్వార్థం కోసం లంబాడీ జాతిపై దుష్ప్రచారం చేస్తూ విషం కక్కుతున్నారు అని లంబాడా హక్కుల పోరాట సమితి జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు జైసింగ్ రాథోడ్ అన్నారు. స్థానిక హనుమకొండ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ లంబాడీలు అసలు గిరిజనులే కాదంటూ గిరిజన తెగల మధ్య చిచ్చు పెట్టి అశాంతిని రగలిస్తున్నారు. రాజ్యాంగబద్ధంగా ఎస్టీ జాబితాలో ఉన్న లంబాడీలను తొలగించాలంటూ రాజ్యాంగాన్ని ధిక్కరించే పద్ధతిలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు కష్టపడి ఈ దేశ ప్రజలకు అందించిన మహోత్తరమైన రాజ్యాంగ స్ఫూర్తికి వ్యతిరేకంగా వీరు వ్యవహరిస్తున్నారు.శాంతి కాముకులైన లంబాడి బిడ్డలు ఏనాడు తమ విచక్షణను కోల్పోయి కోయా గోండు బిడ్డలపై అసహనం వ్యక్తం చేయలేదు. ప్రభుత్వ వ్యతిరేక చర్యలకు పాల్పడలేదు. కోయ, గోండు రాజకీయ నాయకులు గతంలో లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని హైకోర్టులో కేసు వేశారు చేశారు, అట్టి కేసును హైకోర్టు చట్టబద్ధతలేని వాదనను విచారించలేమని కొట్టివేయడంతో ఈ డిమాండ్ ను కోయ, గోండు రాజకీయ నాయకులు వదిలేశారు. కొంతకాలం తర్వాత కొద్దిమంది అగ్రవర్ణ రాజకీయ నాయకుల అండ దండతో సుప్రీంకోర్టులో మరోసారి కేసు వేశారు. ఇది కూడా రాజ్యాంగ విరుద్ధమే.దేశంలో అన్ని కులాల సామాజిక హోదా ఒకే రకంగా లేదు. కొన్ని బీసీ కులాలు కొన్ని రాష్ట్రాల్లో ఎస్సీలు గాను మరికొన్ని రాష్ట్రాల్లో ఓసీ లుగా ఉన్నారు కనుక లంబాడీల ఎస్టీ హోదాను కచ్చితంగా కాపాడుకునేందుకు ప్రతి లంబాడి బిడ్డ సంతకం కావాలి శాంతియుత మార్గంలో ప్రతి తండా నుండి మండలానికి నియోజకవర్గానికి జిల్లాలకు రాష్ట్ర స్థాయి వరకు ఐక్యతను చాటుకోవాలి శాంతియుత మార్గంలో ప్రజాస్వామ్యబద్ధంగా మన రిజర్వేషన్లను కాపాడుకునేందుకు పోరాటం సాగిస్తాము.ప్రభుత్వం మరియు రాజకీయ పార్టీల వైఖరి స్పష్టం చేయాలి. ఎస్టీ రిజర్వేషన్ కాపాడుకునేందుకు మొదటి దశలో ఉమ్మడి వరంగల్ జిల్లా కేంద్రంగా ఈనెల 9న లంబాడీల శాంతి ర్యాలీ వేల మందితో నిర్వహించి ప్రభుత్వ ప్రభుత్వ వైఖరితో పాటు అన్ని రాజకీయ పార్టీల వామపక్షాల వైఖరిని స్పష్టం చేయాలని డిమాండ్ చేస్తాము.ఈ సమావేశంలో తెలంగాణ లంబాడి లంబాడి జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు జైసింగ్ రాథోడ్, జాటోత్ కిషన్ నాయక్ నాయక్, కోరిక జవహర్లాల్ నాయక్, బానోత్ విద్యాసాగర్ నాయక్, వి ఎన్ నాయక్, వాంకుడోత్ వీరన్న నాయక్, బానోత్ వసంత నాయక్, గుగులోత్ వీరమ్మ గోపి సింగ్ నాయక్, తరం సోత్ అనసూయ, బానోత్ వెంకన్న నాయక్, సమ్మయ్య రాథోడ్, ధరం సూట్ జగ్రామ్ నాయక్, ధరావత్ రామచంద్ర నాయక్, భూక్య శ్రావణ్ నాయక్, లకావత్ కరుణాకర్ నాయక్, సిద్దు నాయక్, అజ్మీర వెంకట్ నాయక్, సుధాకర్ నాయక్, గోపి సింగ్ నాయక్, ధరావత్ బాలు నాయక్, భూక్య సారయ్య నాయక్, బానోత్ ఈరియా నాయక్, బోడ లచ్చు శ్రీజ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పంటపొలాలను సందర్శించిన శాస్త్రవేత్తల బృందం

**పర్వతగిరి, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త**



తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం, వరంగల్ శాస్త్రవేత్తల బృందం పర్వతగిరి మండలంలోని కొంకపాక. గ్రామంలో శనివారం పత్తి, వరి, మొక్కజొన్న సందర్శించారు. ఈ సందర్భంగా సీనియర్ శాస్త్రవేత్త, కోఆర్డినేటర్ డా.ఏ.విజయ భాస్కర్ గారు మాట్లాడుతూ పత్తి పంటలో ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో వడలు తెగులు నివారణకు కాపర్ ఆక్సి క్లోరైడ్ 3గ్రా. లీ నీటిలో కలిపి మొక్క మొదలు తడిచేలా పిచికారి చేసుకోవాలి. అలాగే రసం పీల్చేచే పురుగుల నివారణకై వేప నూనె (1500పిపిఎం) ఎకరాకు లీటర్ మందు చొప్పున లేదా అసిఫేట్ ఎకరాకు 300 గ్రాములు చొప్పున లేదా ఫ్లునికామైడ్ 0.25 మీ.లీ. చూపిన 200లీ నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలని సూచించారు.మొక్కజొన్న లో కత్తెర పురుగులు , ఆకు మాడు తెగులు గమనించడం జరిగింది, నివారణకు కత్తెర పురుగు నివారణకు ఎమమెక్టిన్ బెంజోయేట్ మందు ఎకరాకు 80 గ్రా చొప్పున మొవ్విలో పడే విధంగా పిచికారి చేసుకోవాలని అలాగే ఆకుమాడు తెగులు నివారణగా ప్రాపికోనజోల్ అనే మందును ఎకరాకి 200ఎంఎల్ పిచికారి చేయాల్సిందిగా సూచించారు.ఆలస్యంగా వరి సాగు చేసేవారు కలుపు యాజమాన్యం పై జాగ్రత్త వహించాలని. నీరు చాలా రోజులు నిల్వ ఉన్న వరి పొలాల్లో సల్ఫైడ్ ఇంజురీ వల్ల వేర్లు కుళ్ళిపోవడం గమనించామని, వెంటనే నీరు తీసేసి పొలాలను ఆరా పెట్టాలని సూచించారు.పసుపు పంట లో అధిక వర్షాల సమయంలో దుంప కుళ్ళు మరియు దుంప పుచ్చు ఆశించే అవకాశం ఉందని, దుంపకుళ్ళు నివారణకు మొక్క మొదట్లో వర్షపు నీరు నిలవకుండా జాగ్రత్తలు తీసుకొని, మెటల్ ఆక్సిల్ మరియు మ్యాంకోజెబ్ కలిగిన మందును 2.5 గ్రాములు లీటర్ నీటికి కలుపుకొని మొదలు తడిచేలా పిచికారి చేసుకోవాలి. దుంప పుచ్చు ఆశించకుండా దుంప ఈగ నివారణకు కార్బోఫ్యూరాన్ 3 సిజి గుళికలను ఎకరానా 8 నుంచి 10 కిలోలు ఇసుకలో కలుపుకొని పొలమంతటా జల్లుకోవాలి.అలాగే పొటాష్ లోపం నివారణకు (13-0- 45) 5 గ్రా లీటరు నీటికి కలుపుకొని ఆకుల పై పిచికారీ చేసుకోవాలి.ఈ బృందంలో శాస్త్రవేత్తలు డాఆర్. విశ్వతేజ, డాక్టర్ శేషు, డాక్టర్ డి. వీరన్న, ప్రశాంత్ కుమార్ మండల వ్యవసాయ అధికారి,కార్తీక్ పలువురు అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.

# కేయూ ఇంజనీరింగ్ విద్యార్థులకు స్కాలర్ షిప్‌లు

**ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 6 ప్రభాతవార్త :**



వరంగల్ ఇన్నర్ వీల్‌క్లబ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమంలో ఉపాధ్యాయులకు సన్మానంచేసి, పేద అగ్రవర్ణ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందజేశారు.ఈ స్కాలర్‌షిప్‌లకు కాకతీయ విశ్వవిద్యాలయ మహిళా ఇంజనీరింగ్ కళాశాల. విశ్వవిద్యాలయ ఇంజనీరింగ్ కళాశాల (కో ఎడ్యుకేషన్) కు చెందినా విద్యార్థినీలు ఎంపికయ్యారని కళాశాల ప్రిన్సిపాల్‌లు డాక్టర్ కే.భిక్షాలు, డాక్టర్ ఎన్.రమణ ఒక సంయక్త ప్రకటనలో తెలిపారు. ఈ.సి.ఈ. విభాగంలో పులివిజ్ఞ, సోమా శివాణి, నైడ్ల అఖిలా, ఐ.టి. విభాగంలో ఎస్. శ్రావణి, సి.ఎస్.డి. విభాగములో గట్టు అభిజ్ఞ స్కాలర్‌షిప్‌లకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ లు డాక్టర్ కే.భిక్షాలు, డాక్టర్ ఎన్.రమణ ఒక ప్రకటనలో తెలిపారు. సెప్టెంబర్ 5న వాసవి కాలనీ, వరంగల్ లోని ఇన్నర్ వీల్ క్లబ్ ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిధులు ప్రతీ విద్యార్థినికి రూ.10వేలు ఆర్థిక సహాయం నేరెళ్ల శోభవతి చేతుల మీదుగా 16మంది ఓసి విద్యార్థులకు అందజేశారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా వరంగల్ వాసవికాలనీలో ఇన్నర్ వీల్ క్లబ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులతో పాటు వివిధ రంగాల్లో విశేష సేవలందించిన ప్రముఖులను శుక్రవారం సన్మానించారు. ఈ సమావేశంలో కార్పొరేటర్ బసవరాజ్ కుమార్ స్వామి, పైడిపల్లి స్కూల్ టీచర్ విజయరాణి, నర్స్ శారద, గురుకుల్ మ్యూజిక్ టీచర్ శేషమని, న్యాయవాది నీరజ, ప్రజాపిత బ్రహ్మకుమారి వైష్ణవి రెడ్డి, ఎస్సై పరమేశ్వరుని ఘనంగా సత్కరించారు. క్లబ్ అధ్యక్షురాలు మర్రి రేణుక, క్లబ్ సెక్రటరీ వి.అర్చన. ఈ కార్యక్రమానికి వ్యవస్థాపక సభ్యురాలు నేరెళ్ల శోభవతి పాస్ట్ అసోసియేషన్ కోశాధికారి పద్మశర్మ ముఖ్య అతిథిగా తూర్పాటి వెంకటేష్, పిడిసి కస్తూరి ప్రమీల, జిల్లా ఎడిటర్ లక్ష్మి, డాక్టర్ సంధ్యారాణి , మాజీ అధ్యక్షురాలు లావణ్య , శ్రీలత, తోట వాణి, మొదలైన వారు పాల్గొన్నారు. వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం, నేరెళ్ల శోభావతి, ఇన్నర్ వీల్ క్లబ్ బాధ్యులు విద్యార్థినులను అభినందించారు.

## లంబాడీల ఆత్మగౌరవ మార్చ్‌ను విజయవంతం చేయండి

**ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 6 ప్రభాతవార్త :**




తెలంగాణ రాష్ట్రంలో లంబాడీలు ఎస్టీలు కాదని దొడ్డదారిన రిజర్వేషన్ అనుభవిస్తున్నారని సుప్రీంకోర్టులో భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు మాజీ ఎంపీ సోయం బాపూరావు దాఖలు చేసిన పిటిషన్లను నిరసిస్తూ అసత్య ఆరోపణలకు నిరసనగా సెప్టెంబర్ 9న హన్మకొండ నక్కలగుట్టలోని టానునాయక్ విగ్రహం నుండి నుండి అంబేద్కర్ విగ్రహం వరకు జరిగే లంబాడీల ఆత్మగౌరవ మార్చ్ ను విజయవంతం చేయాలని లంబాడి రిజర్వేషన్ పరిరక్షణ జేఏసీ రాష్ట్ర సమన్వయకర్తలు గుగులోత్ రాజు నాయక్, ఆంగోత్ వినోద్ లోక్ నాయక్ పిలుపునిచ్చారు. కాకతీయ యూనివర్సిటీ అతిధి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నిజాం రాష్ట్రంలోనే లంబాడీలు ఎస్టీ జాబితాలో ఉన్నారని, కావాలని రాజకీయ కుట్రలో భాగంగానే భద్రాచలం ఎమ్మెల్యే తెల్ల వెంకటరావు మాజీ ఎంపీ సోయం బాపురావు కుట్ర పన్నుతూ సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లంబాడి రిజర్వేషన్ పరిరక్షణ జేఏసీ స్టీరింగ్ కమిటీ సమన్వయకర్తలు డాక్టర్ చందు నాయక్, లకావత్ రవీందర్ నాయక్, భూక్య రాజు నాయక్, కెలోతు బిక్షపతి నాయక్ అజ్మీర శ్రీరామ్ నాయక్, వాలు నాయక్, సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు మురళి నాయక్, మోహన్ నాయక్, కేయూ విద్యార్థి బాధ్యులు భూక్యా రమేష్ నాయక్, తిరుపతి నాయక్, అశోక్ నాయక్, ఆలోజి నాయక్, సునీల్ నాయక్, అఖిల్ నాయక్, చందూలాల్ నాయక్ బంజారా విద్యార్థి సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆచార్యులతో పోటీపడలేదు

**ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 6 ప్రభాతవార్త :**

కాకతీయ విశ్వవిద్యాలయం నాయకళాశాలలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రిన్సిపల్ ప్రొఫెసర్ నిమ్మ సుదర్శన్ మాట్లాడుతూ సమాజం నేటికి ఎన్నో మార్పులకు గురై పరిణామం చెందిందని అందులో భాగంగానే నేడు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) అందరికీ అందుబాటులోకి వచ్చిందని అది మన యొక్క నిత్యజీవితంలో ఉపయోగపడ్డప్పటికీ ఒక విద్యార్థి ఆచార్యుల మానవ సంబంధాలను అది కలిగి ఉండదని అన్నారు. నూతన పరిశోధనలకు అలాగే అజ్ఞానం నుండి విజ్ఞానం పొందడం అనేది ఉపాధ్యాయుల తోనే సాధ్యమని అన్నారు. మానవ మనుగడ ఉన్నంతవరకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆచార్యులతో పోటీపడలేదు అని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఆచార్యులను శాలువాతో సన్మానించారు అనంతరం కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్లు మాతంగి రమేష్ బాబు, డా.చల్లా శ్రీనివాస్, డా.హరిప్రసాద్, డా.మధు, విద్యార్థులు కావ్య, సంయుక్త, దిశ, చాందిని, అంజలి, అమూల్య తదితరులు పాల్గొన్నారు.



# వరంగల్ వార్త

## వంగర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా సంధ్య

**భీమదేవరపల్లి సెప్టెంబర్ 6 ప్రభాతవార్త:**



మాజీ ప్రధాని పివి స్వగ్రామ వంగర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా వెల్దండి సంధ్యా నియమితులయ్యారు. శనివారం రోజున భీమదేవరపల్లి మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు చిత్రాల స్వరూప ఆధ్వర్యంలో రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు హనుమకొండ జిల్లా ఇన్చార్జ్ శైలజా రెడ్డి, జిల్లా అధ్యక్షురాలు బంక సరళ చేతుల మీదుగా సంధ్య కు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంధ్య మాట్లాడుతూ వంగర మహిళా కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షురాలుగా నియమించినందుకు మంత్రి పొన్నం ప్రభాకర్ కు, శైలజ రెడ్డి కి, సరళకు, స్వరూప కు స్థానిక మహిళ నాయకురాలకు, స్థానిక కాంగ్రెస్ నాయకులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సుహాసిని మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు శారద, మండలం మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ స్రవంతి, అన్నపూర్ణ ,మంజుల, స్నేహలత తదితరులు పాల్గొన్నారు.

## 8న జాతీయ లోక్ అదాలత్

**భీమదేవరపల్లి సెప్టెంబర్ 6 ప్రభాతవార్త:**

ఈనెల 8న జాతీయ లోక్ అదాలత్ జరుగునని ముల్కనూర్ ఎస్సై ఎం రాజు తెలియజేశారు. శనివారం రోజున ప్రెస్ నోట్ ద్వారా స్థానిక ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం ముల్కనూర్ పోలీస్ స్టేషన్ పరిధి లోని సత్వర జ్ఞానం కోసం కేసుల పరిష్కారానికి ఈ నెల 8 నుండి 13 వరకు హనుమకొండ జిల్లా కోర్టు ప్రాంగణంలో జాతీయ న్యాయ సేవాధికార సంస్థ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థల ఆదేశానుసారం క్రిమినల్ కేసులు, సివిల్ కేసులు, భూత దాతలు మోటార్ వెహికల్ యాక్సిడెంట్ కేసులు వివాహ కుటుంబ తగల కేసులు చెక్ బోన్స్ కేసులు ప్రీ లిమిటేషన్ కేసులు డిజాస్టర్ మేనేజ్మెంట్ కేసులు ఇన్సూరెన్స్ కేసులు ఎక్సైజ్ కేసులు విద్యుత్ చోరీ బ్యాంకు సంబంధిత కేసులు చిట్ఫండ్ సంబంధిత కేసులపై పరిష్కారం కోసం జాతీయా లోకదాలత్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

## కె.యూ పరిధిలో డిగ్రీ నూతన తెలుగు సిలబస్ ఆమోదం

**ఎడ్యుకేషన్ కేయూ, సప్టెంబరు 6 ప్రభాతవార్త :**



కాకతీయ విశ్వవిద్యాలయం తెలుగు విభాగంలో బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్ డా,,చిర్ర రాజు అధ్యక్షతన సమావేశం జరిగింది.డిగ్రీ ప్రథమ సంవత్సరం 2025 అకాడమి సంవత్సరంకు తెలుగు ఫస్ట్ సెకండ్ సేమ్ సెలబస్‌పై చర్చించి రాష్ట్ర ఉన్నత విద్యా మండలికి పంపిన సిలబస్‌ను యథావిధంగా అందరూ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదముద్ర వేయడం జరిగింది. తెలుగు శాఖ అధ్యక్షులు మామిడి లింగయ్య, పాఠ్య ప్రణాళిక సంఘం సభ్యులు,కే. డి.సి తెలుగు అధ్యాపకులు డాక్టర్ సీతారాములు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఖమ్మం తెలుగు అధ్యాపకులు డా,,యం.వి రమణ, ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంచిర్యాల తెలుగు అధ్యాపకులు డా.హరీష్ పాల్గొని డిగ్రీ ప్రథమ సంవత్సరం నూతన సిలబస్‌ను రూపకల్పన చేసి కేయూ స్టాండింగ్ కమిటీకి పంపడం జరిగింది.

# గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

జనగామ టౌన్, సెప్టెంబరు 6 (ప్రభాతవార్త) :

ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాల జనగామ నందు ఈరోజు ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జె.లచ్చిరాం, స్టాఫ్ సెక్రటరీ బి.వాసు మాట్లాడుతూ ఉపాధ్యాయవృత్తి చాలా పవిత్రమైనదని, ఈ వృత్తిని చేపట్టి దేశంలోనే గొప్ప టీచర్‌గా పేరు పొంది మొట్టమొదటి భారత



ఉపరాష్ట్రపతిగా ఎన్నిక కాబడిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినాన్ని దేశమొత్తం ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహించడం చాలా శుభసూచకమని ఆనందకరమని వారు పేర్కొన్నారు. ఈ ప్రపంచంలోని



అన్ని వృత్తులు చేసేవారిని తయారు చేయగల ఒకే ఒక వ్యక్తి ఉపాధ్యాయుడని అలాంటి ఉపాధ్యాయ వృత్తిని నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని, ప్రపంచాన్ని మార్చే శక్తి చదువులో ఉందని అలాంటి కానాన్ని ప్రసాదించే ఉపాధ్యాయ వృత్తి ప్రపంచంలోనే చాలా పవిత్రమైన వృత్తి అని వారు పేర్కొన్నారు. ఈరోజు సమాజం ఇలా తయారవ్వడానికి ప్రధానకారణం ఉపాధ్యాయుడు తన చేతిలోని బెత్తాన్ని పక్కకు పెట్టడం వల్ల మాత్రమే సమాజం ఇంత ప్రమాదకరమైన స్థితిలో ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతిసంవత్సరం పాఠశాలల్లో విద్యాలయాల్లో ఉపాధ్యాయ దినోత్సవాన్ని జరుపుకోవడం ద్వారా వారి యొక్క కృషిని ఒకసారి స్మరించుకొని విద్యార్థులు ప్రేరణ పొంది సమాజంలో గొప్ప వ్యక్తులుగా తయారు కావడానికి ఉపయోగపడుతుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులను శాలువాతో సత్కరించి పాదాభివందనం చేశారు. కార్యక్రమంలో హెచ్‌డబ్ల్యూ హరిచంద్, ఉపాధ్యాయులు ఎల్.రాములు, ఎల్.రాజయ్య, ఎల్.వరమేశ్వ, ఆర్.శత్రు, జి.సారయ్య, బి.స్వరూప, కవిత, స్వాతి, రవికుమార్,

## ఓటరుజాబితా ముసాయిదా విడుదల

బచ్చన్నపేట, సెప్టెంబరు 6 (ప్రభాతవార్త) :

ఎంపీటీసీ జడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించిన ఓటరు జాబితా ముసాయిదాను ప్రకటించినట్లు ఎంపిడివో మమతభాయి తెలిపారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం సిద్ధమౌతున్న క్రమంలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించిన ఓటరు జాబితా ముసాయిదాను శనివారం అధికారులు ప్రకటించారు. ఈ జాబితాలో అభ్యంతరాలుంటే ఈ నెల6 నుంచి 8వరకు వాటిపై దరఖాస్తు చేసుకోవాలి. వాటిని ఈనెల 9న పరిశీలించి 10న తుది జాబితా విడుదల చేయనున్నారు. ఈ మేరకు ఆయా గ్రామ పంచాయతీల్లో ఓటరు జాబితాను అందుబాటులో ఉంచనున్నారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నిర్వ హణకు ప్రభుత్వం సిద్ధమౌతుండంగా పరిషత్ ఎన్నికలకు తుది ఓటరు జాబితాతోపాటు పోలింగ్ స్టేషన్ల తదితర ఏర్పాట్లల్లో అధికారులున్నారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ శ్రీనాథ్‌రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ పంకజ, జూనియర్ అసిస్టెంట్లు నితిన్, నర్మదా, తదితరులు పాల్గొన్నారు.



# కొత్త రేషన్ కార్డులకు బియ్యం పంపిణీ

బచ్చన్నపేట, సెప్టెంబరు 6 (ప్రభాతవార్త) :

కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేసి రేషన్‌కార్డుకు బియ్యం ఇవ్వడం కాంగ్రెస్ ప్రభుత్వ అద్భుత నిర్ణయం అని కాంగ్రెస్ పార్టీ బచ్చన్నపేట పట్టణ అధ్యక్షుడు కోడూరి మహాత్మాచారి అన్నారు. బచ్చన్నపేట మండల కేంద్రంలో లబ్ధిదారుడైన పిల్లి ఆంజనేయులు నూతన రేషన్ కార్డుపై



బియ్యం తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ వివాహమై కొన్ని సంవత్సరాలు గడుస్తున్న రేషన్ కార్డు లేక బియ్యం రాక ఎంతో ఇబ్బందులకు గురయ్యానని నేడు కొత్తరేషన్ కార్డులో సన్న బియ్యం తీసుకోవడం ఒక పండుగ వాతావరణం లాగా అనిపిస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు కోడూరి మహత్మ చారి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే ప్రజల మేలును కోరే ఇందిరమ్మ రాజ్యం అని, ఇందిరమ్మ రాజ్యంలో ఇందిరమ్మ ఇండ్లు పేదవారికి రేషన్ కార్డులు తినడానికి సన్నబియ్యం ఇంటికి ఉచిత కరెంటు, సబ్సిడీపై గ్యాస్, అక్కలకు చెల్లెళ్లకు ప్రయాణం చేయడానికి ఉచిత బస్సు ప్రయాణాన్ని కల్పించిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. ఇన్ని పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుంటే టీఆర్ఎస్ పార్టీ నాయకులకు కండ్లు కనబడడం లేదా అని హెచ్చరించారు. ఎప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఏ పథకాలు రావడం లేదు ఏం మార్పు లేదని అనడం విడ్డూరంగా ఉందని అన్నారు. రానున్న ఎన్నికలలో టీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు డిపాజిట్లు కూడా దక్కదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి అల్వాల ఎల్లయ్య, బాలకిషన్ గౌడ్, మినలాపురం సిద్దులు, సందెల రాములు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## విద్య నేర్పే గురువులకు సన్మానం

తరిగొప్పుల, సెప్టెంబరు 6 (ప్రభాతవార్త) :

తరిగొప్పుల మండలకేంద్రంలోని స్థానిక పిఎమ్ శ్రీ ప్రభుత్వ బాలుర పాఠశాలలో గురుపూజోత్సవ వేడుకల్లో భాగంగా మండల విద్యాధికారిని




ఎన్.జానకి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కే.మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం మండలస్థాయి ఉపాధ్యాయులకు శాలువాలతో సత్కరించి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులు నేర్పించిన విద్యాబుద్ధులను పాటిస్తూ ఉన్నత స్థాయిలో ఎదగాలని, దేశ సేవలో ముందుండాలని విద్యార్థులకు వివరించారు. తల్లిదండ్రుల తర్వాత విద్యార్థులకు గురువు స్థానమే ప్రధానమైనదని,సమాజానికి దిశా నిర్దేశం చేసే సమాజం కేవలం ఉపాధ్యాయులతో మాత్రమే నిర్మితమైతుందని వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ ఇంటిలిజెన్స్ జిల్లా కో ఆర్డినేటర్ గా కూచన విక్రమ్ నియామకం

**నియామక పత్రం అందజేసిన రాష్ట్ర చైర్మన్ టి. చిరంజీవులు**

సెప్టెంబర్ 6, (ప్రభాతవార్త), హన్మకొండ టౌన్ :

శాయంపేట వాస్తవ్యులు కూచన విక్రమ్ ను బీసీ మేధావుల వేదిక జిల్లా కో ఆర్డినేటర్ గా నియమిస్తూ రాష్ట్ర చైర్మన్ టీ చిరంజీవులు గారు నియామక పత్రాన్ని అందజేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యాలయం ప్రారంభోత్సవం సందర్భంగా జిల్లా చీఫ్ కో ఆర్డినేటర్ డాక్టర్ కె వీరస్వామి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఈ విషయాన్ని ప్రకటించారు. దీనికి కూచన విక్రమ్ మాట్లాడుతూ తన పై నమ్మకముంచి తన నియామకం చేయించినందుకు ఉమ్మడి వరంగల్ జిల్లా చీఫ్ కో ఆర్డినేటర్ డాక్టర్ కె వీరస్వామి గారికి కృతజ్ఞతలు తెలియజేశారు. బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం నిర్మాణం కోసం పూర్తిగా కట్టుబడి దాని ఆశయాలను ప్రచారం చేసి చైర్మన్ టీ. చిరంజీవులు ని ఉన్నతంగా నిలబెడుతానని ఈ సందర్భంగా వాగ్దానం చేశారు.




జనగామ వార్త

# 51వ డాక్ అదాలత్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

జనగామ టౌన్, సెప్టెంబరు 6 (ప్రభాతవార్త) :

హైదరాబాద్, తెలంగాణ సర్కిల్ ఈనెల 17వ తేదీన 51వ డాక్ అదాలత్‌ను నిర్వహిస్తున్నందున హనుమకొండ పరిధిలోని ప్రజలు తపాలా శాఖకు సంబంధించిన ఫిర్యాదులు అందచేయాలని హనుమకొండ డివిజన్ పోస్టమాస్టర్ జనరల్ సహాయ సంచాలకులు కే శ్రీకాంత్ తెలిపారు.జనగామ జిల్లా ప్రజలు తమ ఫిర్యాదులను ఈ నెల 8వ తేదీలోగా అట్టి ఫిర్యాదుల వివరాలను కవరులో పెట్టి కవర్పై 51డాక్ అదాలత్ అని తప్పక వ్రాయాలని, కే. శ్రీకాంత్, అసిస్టెంట్ డైరెక్టర్, పోస్టుమాస్టర్ జనరల్, హైదరాబాద్ రీజియన్, హైదరాబాద్ 500001 అను చిరునామాకు పోస్ట్ ద్వారా పంపించాలన్నారు. అట్టి ఫిర్యాదులను ఈనెల 17వ తేదీ ఉదయం 11 గంటలకు గూగుల్ మీట్ ద్వారా పరిష్కరిస్తారని తెలిపారు.

## ఈనెల 17వ తేదీన పోస్టల్ పెన్షన్ అదాలత్

జనగామ టౌన్, సెప్టెంబరు 6 (ప్రభాతవార్త) :

ఈనెల 17వ తేదీన పోస్టల్ పెన్షన్ అదాలత్‌కు సంబంధించిన ఫిర్యాదులపై మధ్యాహ్నం 12గంటలకు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్నందున ఫిర్యాదుదారులు ఈనెల 12వ తేదీలోపు తమ విజ్ఞప్తులు అందజేయాలని హనుమకొండ డివిజన్ పోస్టల్ కార్యాలయం శనివారం ఒక ప్రకటనలో తెలిపింది.హనుమకొండ పోస్టల్ పెన్షనర్లు తమ ఫిర్యాదులను ఒక పోస్టల్ కవర్లో పెట్టి కవర్పై పోస్టల్ పెన్షన్ అదాలత్ ఆఫ్ హైదరాబాద్ రీజియన్ అని తప్పక వ్రాయాలని ద సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్, పోస్టమాస్టర్ జనరల్, హైదరాబాద్ రీజియన్, హైదరాబాద్-1, తెలంగాణ సర్కిల్ డాక్ సదన్, 5వ ఫ్లోర్, ఆబిడ్స్, హైదరాబాద్-500001 అను చిరునామాకు, లేదా ఈమెయిల్‌కు ఈనెల 12వ తేదీలోగా పంపాలన్నారు.

## ఎంపిడివోను కలిసిన కాంగ్రెస్ నాయకులు

బచ్చన్నపేట, సెప్టెంబరు 6 (ప్రభాతవార్త) :

బచ్చన్నపేట మండలం నూతన ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించిన



మమతని బచ్చన్నపేట మండలకాంగ్రెస్ పార్టీ నాయకులు శుభాకాంక్షలు తెలియజేస్తూ శాలువలతో సన్మానించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు కోడూరి మహత్మచారి ప్రధాన కార్యదర్శి అల్వాల ఎల్లయ్య, బాలకిషన్ గౌడ్ గుర్రపు బాలరాజు, సందెల రాములు, జంగిడి సిద్దులు, పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

# జిల్లా సదస్సును జయప్రదం చేయండి

నర్సంపేట, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త



ఈనెల 8వ తేదీన వరంగల్ ఓంకార్ భవన్ లో జరిగే జిల్లా సదస్సును జయప్రదం చేయాలని నర్సంపేట డివిజన్ కేంద్రంలో ఎస్ఆర్ ఒకేషనల్ కాలేజీలో కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏఐఎఫ్‌డిఎస్ వరంగల్ జిల్లా సహాయ కార్యదర్శి మార్త నాగరాజు మాట్లాడుతూ నర్సంపేట మాజీ శాసనసభ్యులు, తెలంగాణ రైతాంగ సాయుధపోరాట యోధులు మద్ది కాయల ఓంకార్ శతజయంతి వార్షికోత్సవ సందర్భంగా ఈనెల 8వ తేదీన వరంగల్ ఓంకార్ భవన్లో విద్యార్థి సంఘం, యువజన సంఘం ఆధ్వర్యంలో జిల్లా సదస్సు నిర్వహించడం జరుగుతుందని విద్య వైద్యం ప్రభుత్వ రంగంలో ఉండాలని ప్రైవేటు రంగంలో ఉండకూడదని రాజ్యాంగం కల్పించిన విద్యా వైద్యం హక్కులను ప్రభుత్వాలు పేద చెవిన పెడుతున్నాయని వారన్నారు. ప్రభుత్వాలు నేటికీ కూడా కార్పొరేట్ విద్యా వైద్యమును ప్రోత్సహిస్తూ ప్రభుత్వ విద్య వైద్య రంగాలపై సవతి తల్లి ప్రేమ చూపుతున్నారు అని వారు అన్నారు. చివరికి మంత్రులు ముఖ్యమంత్రులే ఈ కార్పొరేట్ విద్య, వైద్య కళాశాలలకు ప్రారంభం చేస్తున్నారు అంటే ఏ మేరకు రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను గౌరవించడం జరుగుతుందని నేటి విద్యార్థి యువత ఆలోచించాలని వారు విద్యార్థి యువజన లోకానికి పిలుపునిచ్చారు. ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన పేద ప్రజలకు విద్య వైద్యం ఉచితంగా ఇచ్చేది లేదు. విద్య వైద్యం అందరికీ అందనిద్రాక్ష లాగా మిగులుతుంది ఈ పరిస్థితిలో విద్య వైద్యంతో పాటు సకల వర్గాల హక్కుల కోసం పోరాటాలకు సిద్ధం కావాలని యువజన విద్యార్థి సంఘాలను వారు కోరారు. తక్షణమే విద్య వైద్య రంగాలను ప్రభుత్వ రంగాలలో కొనసాగించాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎఫ్‌డిఎస్ జిల్లా కమిటీ సభ్యులు కట్కెపెల్లి రాకేష్ ఓ. దినేష్ , రాజు, రాకేష్, నితిన్ ,వంశి, శ్యామ్, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే దొంతి

చెన్నారావుపేట, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త



మండలంలోని పలు గ్రామాల్లో బాధిత కుటుంబాలను నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి శనివారం పరామర్శించారు. అక్కల్‌చెడ గ్రామ శివారు కట్టయ్యపల్లిలో ఇటీవలే మంకు శశిరేఖ ట్రాక్టర్ ప్రమాదంలో మృతిచెందింది. అలాగే బొంత కొమురయ్య చెన్నారావుపేట మండల కేంద్రంలో అంద్ర లక్ష్మి ఎల్లాయిగూడెంలో భూక్యా దేవ్లా మృతిచెందగా వారి కుటుంబాలను ఎమ్మెల్యే పరామర్శించారు. అలాగే చెన్నారావుపేట పాతముగ్దుంపురం గ్రామాల్లో ఇటీవలే అనారోగ్యానికి గురైన కొండవర్తి కృష్ణమోహన్ రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. వీరితో పాటే ఆటో డ్రైవర్ తాళ్లపెల్లి రమేష్, బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్‌యాదవ్‌భార్య జీవిత ఆసుపత్రిలో చేరి చికిత్స పొందగా వారిని సైతం ఎమ్మెల్యే పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. మండల పార్టీ అధ్యక్షుడు సిద్దెన రమేష్‌తో పాటు జిల్లా మండల గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## గురుకుల పాఠశాలలో ఎలక్ట్రిక్స్ లైట్స్‌ను ప్రారంభించిన ఆర్‌సివో

నర్సంపేట, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త



నర్సంపేట (బాలికల) మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో ఎలక్ట్రిక్ లైట్స్‌ను ఆర్‌సిఓ రాజ్ కుమార్ శనివారం ప్రారంభించారు. అనంతరం ఏ బి ఎస్ ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్, స్వేరోస్ జిల్లా మాజీ అధ్యక్షుడు శనిగరపు రాజేందర్ ప్రసాద్ మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల బాలికల పాఠశాలలో విద్యార్థులు సాయంత్రం స్టడీ అవర్స్ లో చదువుకోవడానికి ఇబ్బంది పడుతున్నారని విద్యార్థి సంఘాల నాయకుల దృష్టికి రావడంతో అట్టి సమస్యపై స్పందించి స్ఫూర్తి కార్యక్రమం ద్వారా వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద దృష్టికి తీసుకువెళ్లగా అట్టి సమస్యపై స్పందించి విద్యార్థులకు వీధిలైట్లు ఏర్పాటు చేస్తానని నర్సంపేట (తాసిల్దార్ మాజీ బోనగని రాజేష్) ముందుకు రావడంతో విద్యార్థులకు చదువుకునేందుకు వీలుండే విధంగా పాఠశాల ఆవరణంలో లైట్లు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తాసిల్దార్‌కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. రీజినల్ కోఆర్డినేటర్ రాజ్ కుమార్, డి సి ఓ సరిత, నల్లబెల్లి ప్రిన్సిపాల్ మల్లయ్య, ప్రిన్సిపాల్ రాజేశ్వరి ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపిన జీపీవోలు

నర్సంపేట, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన భూభారతి అమలు కోసం గ్రామ పరిపాలన అధికారి వ్యవస్థను ఏర్పాటు చేయడం పట్ల మండలానికి చెందిన పలువురు జీపీవోలు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.గతంలో వీఆర్ఏ వీఆర్వోలుగా పనిచేసిన వారిని గత ప్రభుత్వం శాఖలు మార్చడం వల్ల ఎన్నో ఇబ్బందులకు గురయ్యామని తద్వారా గ్రామాలలో భూ సమస్యలు పెరిగిపోయాయన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రెవిన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిలు ఈ మహత్తరమైన ఆలోచన చేసి తిరిగి గ్రామాలలో జీపీవోల పాలనను ప్రవేశపెట్టడం ఎంతో హర్షనీయమన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేటకు చెందిన వార్డు ఆఫీసర్లు బిక్షపతి నాయక్, కొక్కు నర్సింహస్వామి, ఎడవెల్లి విజయశంకర్, పర్లపెల్లి రవీందర్‌లు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీలో చేరిన మాజీ సర్పంచ్

నెక్కొండ, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త



మండలంలోని సూరిపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ గీత భాస్కర్, పూజారి సాంబయ్యలు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి వారిని కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సంఘం సూరయ్య, సీనియర్ నాయకులు కొమ్ము రమేష్ యాదవ్, మాజీ పిఎసిఎస్ చైర్మన్ మారం రాము,సూరపల్లి గ్రామ ఇంచార్జి కారింగుల సురేష్ గౌడ్,సీనియర్ నాయకులు ధోనిపాల సారంగపని, గుంటుక సోమయ్య, నరేందర్ రెడ్డి,సీనియర్ నాయకులు గాదె భద్రయ్య, అధ్యక్షులు చార్ల సుధీర్ రెడ్డి, మాజీ పిఎసిఎస్ చైర్మన్ బండ సత్యనారాయణ రెడ్డి, మోహన్ రెడ్డి, గడ్డం సురేష్, దొమ్మటి పురుషోత్తం, రాజశేఖర్,తిలీలి సోషల్ మీడియా ఇంచార్జి చెరుకు లెనిన్ పాల్గొన్నారు.

## యూరియా కోసం రైతులు అధైర్యపడొద్దు

దుగ్గొండి, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త

యూరియా కోసం రైతులు అధైర్య పడవద్దని నర్సంపేట ఏడిఏ దామోదర్‌రెడ్డి అన్నారు. మండలంలోని గిర్నిబావి కిసాన్ ఫర్టిలైజర్, లక్ష్మీపురం సొసైటీలో శనివారం యూరియా బస్తాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పట్టాదారు పాస్‌పుస్తకం, ఆధార్ కార్డు నెంబర్లు నమోదు చేసుకొని రెండు బస్తాలు ఇస్తున్నారన్నారు. లైన్లో నిలబడి ఇబ్బంది లేకుండా బస్తాలు తీసుకోవాలన్నారు. కిసాన్ ఫర్టిలైజర్‌కు 444 బస్తాలు, 20 మెట్రిక్ టన్నులు, లక్ష్మీపురం సొసైటిలో 444 బస్తాలు, 20 మెట్రిక్ టన్నులు పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో మాధవి, ఏఈవోలు వైజయంతి, రాజేష్, విజయ్‌నాయక్, జూనియర్ అసిస్టెంట్ మురళి, సొసైటి సిబ్బంది సుధాకర్, అమ్మరాజు, సాంబయ్య, వెంకటేశ్వర్లు, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయునికి ఘన సన్మానం

-అవార్డు గ్రహీత ఎర్ర జగన్మోహన్‌రెడ్డి

నర్సంపేట, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త



వరంగల్ జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డుకు నర్సంపేట పట్టణానికి చెందిన ఎర్ర జగన్మోహన్‌రెడ్డి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్యశారద, నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, నగర మేయర్ గుండు సుధారాణిల చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా శనివారం మాంటిస్సోరి పాఠశాల బృందం, విద్యార్థిని విద్యార్థులు, ఆయనను అభినందించారు.

## గ్రామాల్లో ఓటర్ లిస్టు ప్రదర్శన

చెన్నారావుపేట, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త



మండలంలోని అన్ని గ్రామాల్లో సంబంధిత అధికారులు పంచాయతీ కార్యదర్శులు, ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికలకు సంబంధించిన ఓటర్ లిస్ట్‌లను ప్రదర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికలు త్వరలోనే జరుగనున్న నేపథ్యంలో ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు సంబంధిత అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. ఈ మేరకు ఆయా పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన ఓటర్ లిస్టును ప్రదర్శించారు. వీటిపై ఎలాంటి సందేహాలు, అభ్యంతరాలు ఉన్నా మండల పరిషత్ కార్యాలయంలో సంప్రదించాలని ఎంపిడివో శ్రీవాణి తెలిపారు. అలాగే మండల పరిషత్ కార్యాలయంలో సైతం ఓటర్ లిస్ట్‌ను ఏర్పాటు చేశారు. మండల పరిషత్ కార్యాలయం సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయుడిగా భాస్కర్ ఎంపిక

దుగ్గొండి, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త



దుగ్గొండి మండలం అడవిరంగాపురం యూపిఎస్ పాఠశాల ప్రధానోపాధ్యా యుడిగా పనిచేస్తున్న ఎస్ భాస్కర్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడి గా ఎంపకయ్యారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా వరంగల్‌లోని ఆకుతోట గార్డెన్‌లో జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమంలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, నగర మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ సత్యశారద, జడ్పీసీవో రామ్‌రెడ్డి చేతుల మీదుగా ఉత్తమ అవార్డు తీసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికైన భాస్కర్‌ణు పాఠశాల ఉపాధ్యాయులు వీరభద్రయ్య, విజయబాబు, దివ్య, రాజు, ఆదర్శపాఠశాల కమిటి చైర్మన్ రజితలు అభినందించారు. ఆయన మాట్లాడుతూ ఈ అవార్డు అందుకున్నందుకు నాకు సంతోషంగా ఉందన్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# హత్య కేసులో ఆరుగురి అరెస్ట్ రిమాండ్

**వివరాలు వెల్లడించిన డి.ఎస్.పి సంపత్ రావు**



**భూపాలపల్లి రూరల్, సెప్టెంబర్ 06, ప్రభాతవార్త :** భూపాలపల్లి జిల్లా కేంద్రానికి చెందిన బాసిత్ (20) అనే యువకుడు మేడారం తాడ్వాయి అడవిలో హత్యకు గురైన విషయం విధితమే. అతని హత్య చేసిన ఘటనపై ఆరుగురు నిందితులను అరెస్టు చేసి భూపాలపల్లి పోలీసులు రిమాండ్ పంపించారు. అందుకు సంబంధించిన వివరాలను భూపాలపల్లి డిఎస్పి సంపత్రావు శనివారం విలేకరులకు వివరించారు. ఈ నెల 4న నమోదైన కిడ్నాప్ కేసులో, కిడ్నాప్ కి గురైన ఎండి బాసిత్ తండ్రి గబ్బర్, వయస్సు: 20 సంవత్సరాలు, నివాసం: రాజీవ్ నగర్ కాలనీ, భూపాలపల్లి అనే వ్యక్తిని పాత కక్షలు మనసులో పెట్టుకొని ఆరుగురు వ్యక్తులు కలిసి హతమార్చినట్లు భూపాలపల్లి డిఎస్పి సంపత్ రావు గారు తెలిపారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరుగురు నిందితులు అనగా ఏ1) రాదపాక భాస్కర్ అలియాస్ బబ్లు తండ్రి సారయ్య అలియాస్ అశోక్, వయసు: 22 సంవత్సరాలు, కులం: ఎస్సీ మాదిగ, వృత్తి: డాన్స్ మాస్టర్, నివాసం: శాంతినగర్, భూపాలపల్లి ఏ2) బుస్స ప్రశాంత్ అలియాస్ సోను తండ్రి మల్లయ్య, వయస్సు: 28 సంవత్సరాలు, కులం: ఎస్సీ మాదిగ, వృత్తి: కూలి, నివాసం: శాంతినగర్ భూపాలపల్లి, ఏ3) గాజుల కుషాల్ తండ్రి చంద్రయ్య వయస్సు: 26 సంవత్సరాలు, కులం: ఎస్సీ మాదిగ, వృత్తి: సింగరేణి అప్రెంటిస్, నివాసము: శాంతినగర్, భూపాలపల్లి. ఏ4) పందిల్ల శ్రవణ్ అలియాస్ పవన్ తండ్రి కనకరాజు, వయసు: 22 సంవత్సరాలు, కులం: మేదర, వృత్తి: ప్రైవేట్ ఎంప్లాయ్, నివాసం: : టీ 2 క్వార్టర్స్,భూపాలపల్లి, ఏ5) బరిగల ప్రణయ్ తండ్రి అంజయ్య, వయస్సు: 23 సంవత్సరాలు, కులం: ఎస్సీ మాదిగ, వృత్తి: ప్రైవేట్ ఎంప్లాయ్, నివాసం: యాదవ్ కాలనీ భూపాలపల్లి, ఏ6) చొప్పరి నవీన్ తండ్రి రాజమౌళి, వయస్సు: 28 సంవత్సరాలు, కులం: ముదిరాజ్, వృత్తి: ప్రైవేట్ ఎంప్లాయ్, నివాసం: సుభాష్ కాలనీ, భూపాలపల్లి, లుకలిసి మృతున్ని కార్లో తీసుకొని మేడారం శివారులో గల అటవి ప్రాంతానికి తీసుకువెళ్లి. అక్కడ కత్తితో పొడిచి చంపి, ఆ తర్వాత మృతదేహం పై పెట్రోల్ పోసి అంటించారని ఆయన తెలిపారు. ఈ నేరంలో పాల్గొన్న పైన తెలిపిన ఆరుగురిని అదుపులోకి తీసుకొని విచారణ జరిపి, అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరిచినట్లు ఆయన తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో భూపాలపల్లి పట్టణ సిఐ డి నరేష్ కుమార్ గారు, భూపాలపల్లి ఎస్ఐ సాంబమూర్తి మరియు కానిస్టేబుల్ రాంబాబు, రాజశేఖర్, శ్రీను పాల్గొన్నారు.

## ఫోటో ట్రేడ్ ఎక్స్పో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**ఫోటోగ్రాఫర్ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు రగోతం రెడ్డి**

**పోస్టర్ ను ఆవిష్కరించిన రేగొండ ఎస్సై రాజేష్**

**రేగొండ సెప్టెంబర్ 6 ప్రభాతవార్త :**



ఈనెల హైదరాబాదులో జరిగే ఫోటో ఎక్స్పో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు బండ రగోతం రెడ్డి తెలిపారు. శనివారం రేగొండ మండల కేంద్రంలో ఫోటోగ్రాఫర్ల సంఘం మండల అధ్యక్షులు జంబుల రఘుపతి ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ ఆవరణంలో ఫోటో ఎక్స్పో పోస్టర్ ను ఎస్సై రాజేష్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ ఈనెల 19, 20, 21 తేదీలలో హైదరాబాదులో జరిగే ఫోటో ట్రేడ్ ఎక్స్పో కార్యక్రమానికి ఫోటోగ్రాఫర్ లంతా పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. ఫోటో, వీడియోల పైన, నూతన టెక్నాలజీ గురించి అవగాహన పెంపొందించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరూ పాల్గొని నూతన టెక్నాలజీని పెంపొందించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్ల సంఘం ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు శ్రీరాముల రాజు, ఫోటోగ్రాఫర్ల సంఘం జిల్లా కోశాధికారి ఎల్దండి రాకేష్, మండల ప్రధాన కార్యదర్శి గుగులోతు రాజేందర్ నాయక్, మండల కోశాధికారి బండి కమలాకర్, ఫోటోగ్రాఫర్లుగ్రాజోరు సుదర్శన్, మోరే మొగిలి, సింగరి సతీష్, మల్లెబోయిన స్వామి, చుట్టాకుల సుమన్, వల్లెబోయిన వెంకటేష్, సామల సురేందర్ రెడ్డి, పబ్బు నాగరాజు, కోల రాజు, బైకాని విజేందర్, ఖ్యాతం నాగరాజు, మోటం రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రొబెల్ పాఠశాల ఉపాధ్యాయుడు జగన్‌కు ఉత్తమ పురస్కారం

**ప్రభాతవార్త జయశంకర్ భూపాలపల్లి బ్యూరో**



గణపురం మండల కేంద్రంలోని ప్రొబెల్ పాఠశాల డైరెక్టర్ ఉపాధ్యాయుడు జగన్ రెడ్డి ఉత్తమ పురస్కారం అందుకున్నారు. సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా శనివారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కలెక్టర్ రాహుల్ శర్మ ల చేతుల మీదుగా సుంకరి జగన్ రెడ్డి ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ల్యాదల్ల కృష్ణ గౌడ్ ప్రిన్సిపాల్ ,పబ్బు శివ శంకర్ గౌడ్ , డైరెక్టర్ ల్యాదల్ల యాదగిరి గౌడ్ ఉపాధ్యాయ బృందం జగన్ రెడ్డికి అభినందనలు తెలిపారు.

## శ్రీ నేతాజీ పాఠశాల ఉపాధ్యాయురాలికి ఉత్తమ పురస్కారం

**ప్రభాతవార్త జయశంకర్ భూపాలపల్లి బ్యూరో**

గణపురం మండలంలోని బసవరాజు పల్లి శ్రీ నేతాజీ పాఠశాల ఉపాధ్యాయురాలు వెంకటలక్ష్మి ఉత్తమ పురస్కారానికి ఎంపికయ్యారు. శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి వేడుకల్లో ఈ అవార్డును వెంకటలక్ష్మి అందుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఉడుత సాంబయ్య, యాదవ్ ప్రిన్సిపల్ సారయ్య లు ఉపాధ్యాయ బృందం



## కుటుంబ కలహాలతో మహిళ ఆత్మహత్య

**చిట్యాల, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త;**



మండలంలోని నైన్ పాక గ్రామానికి చెందిన మారపల్లి స్వప్న (38) అనే మహిళ కుటుంబ కలహాలతో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడింది. గ్రామస్తులు తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన మారేపల్లి స్వప్న తన సోదరుడు అనారోగ్యానికి గురి కావడంతో అతనిని చూసేందుకు ఆసుపత్రికి వెళ్ళింది. ఆయన పరిస్థితి సక్కబడే వరకు అక్కడే ఉన్నట్లు చెప్పారు. శుక్రవారం ఇంటికి రాగానే భర్త, మృతురాలి అత్త తో గొడవ జరిగినట్లు చెప్పారు. దీంతో మానసిక వేదనకు గురైన స్వప్న ఇంట్లో ఉన్న పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు చెప్పారు. గమనించిన కుటుంబ సభ్యులు స్థానికంగా ప్రథమ చికిత్స అనంతరం మండల కేంద్రంలోని సివిల్ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు చెప్పారు. ఈ విషయమై పోలీసులను వివరణ కోరగా పూర్తి సమాచారం అందలేదని పోలీసులు చెప్పారు. కాగా స్వప్న మృతికి కారణాలు తెలియ రాలేదు.

## ప్రశాంతంగా గణనాథుని నిమజ్జనం

**- నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్**

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**



తొమ్మిది రోజులు ఘనంగా పూజలు అందుకున్న గణనాథుని నిమజ్జనం ప్రశాంతంగా, సజావుగా జరగాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా అన్నారు. లింగాలఘణపురం మండలం నెల్లుట్ల చెరువులో జరుగుతున్న వినాయక నిమజ్జన తీరును అలాగే వివిధశాఖల ద్వారా చేసిన ఏర్పాట్లను డీసీపీ రాజమహేంద్రనాయక్, ఏసీపీ పండరి చేతన్ నితిన్‌లతో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా పరిశీలించారు. ముందుగా కలెక్టర్ నిమజ్జనంకోసం తీసుకొచ్చిన గణనాథునికి పూజలు చేయడంతో పాటు నిమజ్జనం జరిగే తీరును స్వయంగా పరిశీలించి సిబ్బందికి పలుసూచనలు జారీ చేశారు.నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా అన్నిశాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు.పోలీస్, విద్యుత్, వైద్య, మున్సిపల్, అగ్నిమాపకశాఖ అధికారులు నిమజ్జన పూర్తయ్యేంతవరకు అలర్ట్‌గా ఉండాలన్నారు.నిమజ్జనంకోసం 2క్రేన్లు, 2తెప్పలు, 25మంది సిబ్బంది, పదిమంది గజ ఈతగాళ్ళను ఏర్పాటు చేశామన్నారు. ఎలాంటి అవాంఛనీయమైన సంఘటనలు, ఇబ్బందులు తలెత్తకుండా నిమజ్జనం ప్రశాంతంగా జరగాలన్నారు. ఇందుకోసం కలెక్టర్ వివిధ శాఖల అధికారులకు పలు ఆదేశాలను, సూచనలను జారీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ గోపీరామ్, తహసీల్దార్, మున్సిపల్ కమిషనర్ తదితరులు పాల్గొన్నారు.

## 8న జరిగే మహా ధర్నాను విజయవంతం చేయాలి

**ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు దొడ్డే శంకర్**

**చిట్యాల, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త :**



రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు వికలాంగులు, అన్ని రకాల పెన్షన్లను పెంచి పంపిణీ చేయాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు దొడ్డే శంకర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం ఆయన ఇక్కడ మాట్లాడుతూ వికలాంగు పెన్షన్ రూ 4 వేల నుండి రూ 6 వేలకు పెంచాలని, అలాగే వృద్ధులు, వితంతువులు ,ఒంటరి మహిళలు , టాటి టాపర్లు , బీడీ కార్మికులు, చేనేత కార్మికుల కు రూ 2 వేల నుండి 4 వేలకు పెంచాలని అన్నారు. ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఈ నెల 8 న నిర్వహించ తలపెట్టిన మహా ధర్నాను విజయవంతం చేయాలని దొడ్డే శంకర్ పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వికలాంగుల పెన్షన్ రూ 6 వేలకు పెంచి ఇస్తున్నాడ నీ గుర్తు చేశారు. తెలంగాణలో రూ 6 వేలు ఇస్తామని చెప్పిన ప్రభుత్వం మోసం చేసిందనీ మండిపడ్డారు. భూపాలపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ఈనెల 8న జరిగే మహాధర్నాకు మండల పరిధిలో ఉన్న అన్ని గ్రామాల వికలాంగులు మరియు చేయూత పెన్షన్ దారులు మహాధర్నాకు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. పెంచిన పింఛన్లు అమలు చేసేంతవరకు ఎంతటి పోరాటానికైనా ఎమ్మార్పీఎస్ వెనుకాడదని స్పష్టం చేశారు.

# కమ్యూనిటీ మీడియెటర్‌లు చురుకైన పాత్ర పోషించాలి

**-జూనియర్ సివిల్ జడ్జి స్వాతిమురారి**

మహబూబాబాద్ టౌన్, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త: కమ్యూనిటి వివాదాల పరిష్కారంలో మీడియెటర్‌లు చురుకైన పాత్ర పోషించాలని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి స్వాతిమురారి అన్నారు. శిక్షణ పొందిన కమ్యూనిటి మీడియెటర్‌లతో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ మీడియెటర్ల




శిక్షణ పూర్తి అయి చాలాకాలం అయినప్పటికీ ఇంకా కమ్యూనిటి సెంటర్ల ఏర్పాటు జరుగలేదన్నారు. కమ్యూనిటి పెద్దల మాటకు సమాజంలో ఎంతో గౌరవం ఉంటుందని ప్రజలకు వివిధ చట్టాలపై అవగాహన కల్పించాలని కోరారు. ముఖ్యంగా బాల్యవివాహాలను నిరోధించడం, గంజాయి వంటి మహమ్మారికి వ్యతిరేకంగా అవగాహన కల్పించాలని, 18సంవత్సరాల లోపు బాలికల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తే ఫోక్సో చట్టం కఠినంగా శిక్షిస్తుందని యువతకు తెలియజేయాలన్నారు. ఈ సమావేశంలో కమ్యూనిటి పెద్దలు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లోకి చేరికలు

చిన్నగూడూరు, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త:



చిన్నగూడూరు మండలకేంద్రంలోని రావుల రాంరెడ్డి స్వగృహంలో కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు దాసరి రాజు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లోకి భారీగా చేరికలు జరిగాయి. ఈ సందర్భంగా రావుల రాంరెడ్డి, డోర్నకల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గునిగంటి కమలాకర్, మండలపార్టీ అధ్యక్షుడు మారబోయిన వెంకటేశ్వర్లు కాంగ్రెస్‌లో చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కమలాకర్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పాలనలో ప్రజలు విసిగిపోయారన్నారు. డోర్నకల్ ఎమ్మెల్యేగా, ప్రభుత్వ విప్‌గా డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్ చేస్తున్న అభివృద్ధిని చూసి కాంగ్రెస్ పార్టీలోకి వలస వస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో శ్రీను, వెంకన్న, నాగేష్, యాకన్న, చంద్రశేఖర్, రాజు, అశోక్, రవి, మహేష్, ప్రశాంత్, వినయ్, మధార్, కిషన్, వెంకన్న, యాకన్న అశోక్‌లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పట్ల కిరణ్, ఉగ్గంపల్లి గ్రామ అధ్యక్షులు భద్రయ్య, ఇందిరమ్మ కమిటీ సభ్యులు యాకన్న, గ్రామ ఉపాధ్యక్షులు మేఘ్యా, సేవాలాల్ కమిటీ మండల అధ్యక్షుడు ఆంగోత్ జగన్, యూత్ నాయకులు శ్రావణ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు చిన్ని, నాయకులు వెంకన్న, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గంగమ్మ ఒడిలోకి గణనాథులు

**-పాకాల చెరువులో గణేష్ నిమజ్జనం**

గార్ల, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త: గణపతి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని శనివారం మండలంలో గణపయ్య విగ్రహాలకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి ఘనంగా నిమజ్జనం చేశారు. ఉదయం నుండి గణపయ్యకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించి డప్పుచప్పుళ్ళు, కోలాటాలు, నృత్యాలతో గణపతి బొప్పా మోరియా అంటూ నినాదాలు చేస్తూ ప్రధాన వీధుల గుండా శోభాయాత్ర నిర్వహించి పాకాల యేటిలో గణపతి నిమజ్జనాన్ని ఘనంగా నిర్వహించారు. ఎస్సై షేక్ రియాజ్‌పాషా ప్రధాన కూడలి, నిమజ్జన ఘాట్ వద్ద ప్రత్యేక పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తూ ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా గట్టి బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, గ్రామపంచాయతీ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, పోలీస్ సిబ్బంది, ఉత్సవ కమిటీల సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## రైతుల పట్ల కేంద్రం మొండి వైఖరి

గార్ల, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త:




రైతాంగం పట్ల కేంద్రప్రభుత్వం మొండి వైఖరి అవలంభిస్తుందని ఏఐకేఎంఎస్ రాష్ట్ర నాయకులు జి.సత్రు విమర్శించారు. సంయుక్త కిసాన్ మోర్చ జాతీయ రాష్ట్ర కమిటీల పిలుపులో భాగంగా కేంద్రప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా సెప్టెంబర్ 9న నిరసన కార్యక్రమం చేపట్టిందని, ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం అందజేశారు. అనంతరం జి.సత్రు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతుల ప్రయోజనాలను నెరవేరుస్తామని ఆగస్టు 15న ఎర్రకోట మీద వాగ్దానం చేసిన నాలుగు రోజులకే రద్దుచేసి నోటిఫికేషన్ ఇచ్చారని ఇది దారణమన్నారు. దీనివలన దేశంలో పత్తి పండించే 60లక్షల మంది రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. పత్తిపంటకు స్వామినాథన్ కమిషన్ సిఫారసు మేరకు 50శాతం కలిపి 10075 రూపాయల ధర ఇవ్వాలని, రైతు రుణమాఫి చేయాలన్నారు. ఎరువుల సంక్షోభాన్ని నివారించి బ్లాక్‌మార్కెట్‌ను అరికట్టాలని రైతులకు సరిపోను యూరియా సరఫరా చేయాలని కౌలు రైతులను చట్టం ప్రకారం ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాధవరావు, వెంకన్న, గణేష్, శంకర్, కొండయ్య, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీల వారిగా రైతులను గుర్తించి యూరియా పంపిణీ

**-మండల వ్యవసాయ అధికారి రాంజీ**

బయ్యారం, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త:



మండలంలో సాగు రైతులు తమ పట్టాపాస్ పుస్తకం జీరాక్స్, ఆధార్‌కార్డు జీరాక్స్‌తో సంబందిత గ్రామపంచాయతీ కార్యదర్శి వద్ద పేరు నమోదు చేయించేకోవాలని మండల వ్యవసాయ అధికారి రాంజీ తెలిపారు. శనివారం స్థానిక ఎంపిడివో కార్యాలయంలో ఎంపిడివో విజయలక్ష్మితో కలసి ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని అధికారుల సమన్వయంతో రైతులకు యూరియా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. కౌలు రైతులు, పట్టాపాస్ పుస్తకం లేని రైతులు సంబందిత రెవెన్యూ అధికారులు, ఎఈవోలతో ధృవీకరణ పత్రం తీసుకున్న రైతులకు యూరియా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. మండలంలో ఏ గ్రామ, రెవెన్యూ, సొసైటి పరిధిలో ఉన్న వారికి గ్రామ, రెవెన్యూ, పరిధిలో యూరియా ఆ ప్రాంతంలోనే పంపిణీ జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పంచాయతీ సెక్రటరీలు, రెవెన్యూ అధికారులు, వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

**మహబూబాబాద్ వార్త**

మహబూబాబాద్, తొర్రూరు

## విద్యార్థులు తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలి

మహబూబాబాద్ ప్రతినిధి, ప్రభాతవార్త:




ఇంజనీరింగ్ విద్యార్థులు తమ తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని మహబూబాబాద్ ఎంపి పోరిక బలరాంనాయక్ అన్నారు. శనివారం జిల్లాకేంద్రంలోని జెఎన్‌టియు ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఫ్రెషర్స్‌డే వేడుకల్లో ఎమ్మెల్యే భూక్య మురళినాయక్‌తో కలసి పాల్గొని వారు మాట్లాడుతూ తెలంగాణలో నాణ్యమైన విద్యను అందించడమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ లక్ష్యం అన్నారు. జిల్లాలో జెఎన్‌టియు ఇంజనీరింగ్ కళాశాల కోసం 70ఎకరాల స్థలం కేటాయించడం జరిగిందని అన్ని వసతులతో నూతన భవనాన్ని నిర్మించనున్నట్లు తెలిపారు. హాస్టల్ విద్యార్థుల కష్టాలు తెలుసుకొని విద్యార్థులకు డైట్, కాస్మోటిక్ చార్జీలు పెంచడం జరిగిందన్నారు. విద్యార్థులు సమయాన్ని వృధా చేయకుండా కష్టపడి చదివి జీవితంలో ఉన్నతస్థాయికి ఎదిగి తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ బలరాంనాయక్, డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ డాక్టర్ బాలునాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సాదుల శ్రీనివాస్‌కు మాతృవియోగం

మహబూబాబాద్ టౌన్, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త:



సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ తల్లి సాదుల రామనర్సమ్మ(90) శనివారం మృతిచెందారు. విషయం తెలుసుకున్న ఎంపి పోరిక బలరాంనాయక్, ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్‌రావు, ఎమ్మెల్యే భూక్య మురళినాయక్, సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జి.నాగయ్యలు ఆమె పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. సాయంత్రం నిర్వహించిన రామనర్సమ్మ అంతిమ యాత్రలో ప్రజలు, శ్రీనివాస్ అభిమానులు, ఆయా పార్టీల నాయకులు పెద్దసంఖ్యలో పాల్గొని నివాళులు అర్పించారు. నివాళులు అర్పించిన వారిలో పోతినేని సుదర్శన్, నున్న నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే బండి పుల్లయ్య, విజయ సారథి, జయసారథిరెడ్డి, మండల వెంకన్న, గౌని ఐలయ్య, డాక్టర్ నెహ్రూరాథోడ్, వద్దిరాజు కిషన్, భూక్య నెహ్రూనాయక్, డోలి సత్యనారాయణ, చుక్కయ్య, ఉప్పలయ్య, గుగులోతు కిషన్‌నాయక్, ప్రేమ్‌చంద్‌వ్యాస్, సూర్నపు సోమయ్య, ఆకుల రాజు, గునిగంటి రాజన్న, ఎం.డి అరుణ్, అలువాల వీరన్న, భూక్య వీరన్న లతో పాటు పలువురు ప్రముఖులు ఉన్నారు.

## డెంగ్యూ కేసులపై ప్రత్యేక చొరవ తీసుకోవాలి

**-సబ్‌యూనిట్ ఆఫిసర్ వడ్డెబోయిన శ్రీనివాస్**

మహబూబాబాద్ అగ్రికల్చర్, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త:



డెంగ్యూ కేసులపై ప్రత్యేక చొరవ తీసుకొని నివారణ చర్యలు చేపట్టాలని సబ్ యూనిట్ ఆఫిసర్ వడ్డెబోయిన శ్రీనివాస్ అన్నారు. శనివారం జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో మేల్, ఫిమేల్, చిల్డ్రన్స్ వార్డులను పరిశీలించారు. డెంగ్యూ పాజిటివ్ వచ్చి చికిత్స పొందుతున్న వారికి తగు సలహాలు, సూచనలు ఇచ్చారు. వారికి పరీక్షలు నిర్వహించి వారి చిరునామ పూర్తిగా నమోదు చేయాలన్నారు. ఇతర జిల్లాలకు చెందిన పాజిటివ్ కేసులను ప్రత్యేకంగా నమోదు చేయాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో డెంగ్యూ కేసులకు ప్రత్యేకంగా వార్డు కేటాయించి చికిత్స అందించడం జరుగుతుందన్నారు. సిబ్బంది వారికి పూర్తి చికిత్స అందేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో వాంకుడోతు గోపిచంద్, నర్సింగ్ ఆఫిసర్‌లు, సిబ్బంది పాల్గొన్నారు.

## యూరియా దొరకక ఆందోళనలో రైతులు

**ఇనుగుర్తి ప్రభాతవార్త సెప్టెంబర్ 6**

యూరియా కొరతతో రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. శనివారం మండల కేంద్రంలో యూరియా వచ్చిందన్న సమాచారంతో రైతు వేదిక వద్దకు పరుగులు పెట్టారు, ఈరోజు పంపిణీ చేయడం లేదని తెలియడంతో ఆగ్రహించిన రైతులు కేసముద్రం తొర్రూర్ ప్రధాన రహదారిపై నిరసన చేపట్టారు మండల కేంద్రంలోని ఒక రైతు వారం



రోజులుగా యూరియా కోసం తిరిగి విసిగి వేసారి ప్రభుత్వ తీరుకు నిరసనగా చెప్పులతో కొట్టుకుంటూ వినూత్న నిరసన చేపట్టాడు ఇంతలో మండల ఇన్చార్జి ఎస్ఐ కరుణాకర్ నిరసన స్థలానికి చేరుకొని ఆందోళన చేస్తున్న రైతులను సముదాయించారు ఇకనుండి యూరియాను సక్రమంగా పంపిణీ అయ్యే విధంగా చూస్తానని ఇంతకుముందు తీసుకున్న వారికి కాకుండా అసలు యూరియా అందకుండా ఉన్న రైతులకు అందించే విధంగా చర్యలు తీసుకుంటామని ఎస్సై హామీ ఇవ్వడంతో రైతులు శాంతించారు అలాగే ఏ ఈ ఓ భాస్కర్ మాట్లాడుతూ ఇంతకుముందు యూరియా పొందిన వారే మళ్లీ లైన్లో వస్తున్నారని ఇకమీదట రైతు భరోసా పడేవిధంగా సీరియల్ ప్రకారం యూరియా బస్తాలు అందించడం జరుగుతుందని రైతులకు తెలియజేశారు మండలం పరిధిలోని పలు గ్రామాల రైతులు యూరియా కోసం ఎదురు చూస్తూ వర్షాలు కురిసినప్పుడు యూరియాను అధికారులు అందుబాటులో ఉండే విధంగా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని ఇప్పటికే యూరియా వేసే సమయం దాటిపోతుందని దిగుబడి మాట దేవుడెరుగు కనీసం తిండిగింజల కోసమైనా పంట చేతికి వస్తే చాలని రైతు వేదిక చుట్టూ తిరుగుతున్నామని రైతులు వాపోతున్నారు

## సమస్యల పరిష్కారం కోసం పిఆర్టిఎస్

**నరసింహుల పేట సెప్టెంబర్ 6 ప్రభాతవార్త**

ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం పిఆర్టియుటిఏ శాఖ ఎల్లప్పుడూ ముందుంటుందని ఆ శాఖ మండల అధ్యక్షులు ఎర్ర పూర్ణచందర్ అన్నారు. శనివారం మండలంలోని బోడక తండ పాఠశాలలో



9 సంవత్సరాల నుండి విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయురాలు ఎండి రిజ్వాన్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో మండల శాఖ తరపున వారి కుటుంబ సభ్యులకు 44 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించి అనంతరం వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులకు ఎలాంటి సమస్య వచ్చినా వారి పక్షాన నిలబడుతుందని ప్రభుత్వం గత ఎన్నికల్లో మాట ఇచ్చిన విధంగా సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునర్ధించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కొండం సంజీవ జిల్లా నాయకులు కరుణాకర్ రెడ్డి రఘునాథపల్లి మండలం సంఘ ప్రధాన కార్యదర్శి బిట్ల వేణు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థాన హుండీ లెక్కింపు

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:**

ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థాన హుండీ లెక్కింపు ప్రతి నాలుగు నెలలకు ఒకసారి జరుగుతుంది. శనివారం దేవాదాయ, ధర్మదాయ పరిశీలకులు పి సత్యనారాయణ, ఆలయ ఈవో కె. సుధాకర్, ఆలయ కమిటి చైర్మన్ ఇంగిలి రామారావు సమక్షంలో హుండీ లెక్కింపు సాంప్రదాయబద్ధంగా జరిగింది. మొత్తం హుండీ ఆదాయం రూ. 8,59,961 ఆదాయం వచ్చిందని తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలలో పుస్తకాలు అందజేత

**మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 6**

స్ఫూర్తి ఎడ్యుకేషన్!!రూరల్ డెవలప్మెంట్ సొసైటీ, తెలుగు సేవా సమితి ఆఫ్ నేబ్రాస్క ఆధ్వర్యంలో శ్రీబీళీ కంబాలపల్లి పాఠశాలలో ఎన్.ఎం.ఎం.యస్ రాయబోయే ఎనిమిదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు పుస్తకాలను అందించడం జరిగింది .ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రధానోపాధ్యాయులు కె.గిరిజ మాట్లాడుతూ స్ఫూర్తి ఎడ్యుకేషనల్ సొసైటీ



వారు పేద పిల్లలపై చూపించే ఔదార్యానికి కృతజ్ఞతలు తెలపడం జరిగింది. అదేవిధంగా స్ఫూర్తి ఎడ్యుకేషన్ సొసైటీ ప్రధాన కార్యదర్శి మేకల కృష్ణయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద పిల్లలకు అన్ని రకాలుగా సహకారం అందించాలని అటువంటి ఉద్దేశంతో ఈ పుస్తకాలు అందివ్వడం జరుగుతుందని ఈ పరీక్షలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు ఇంటర్మీడియట్ వరకు ప్రతి సంవత్సరం 12000 చొప్పున స్కాలర్ షిప్ వస్తుందని ,కావున విద్యార్థులు బాగా చదివి ఉత్తీర్ణులు కావాలని పేర్కొనడం జరిగింది. ఈ పాఠశాల లలో స్ఫూర్తి ఎడ్యుకేషన్ అనేక సేవా కార్యక్రమాలు చేపట్టడం జరిగింది అన్నారు శీళీది విద్యార్థులకు స్నాక్స్ కు సహకారం అందిస్తున్నామన్నారు ఈ కార్యక్రమంలో స్ఫూర్తి ఎడ్యుకేషనల్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు రా మసహాయం శ్రీధర్ రెడ్డి సభ్యులు వీరిశెట్టి వినోద్ ఉపాద్యాయులు జి.ఉప్పలయ్య ,సోహెన్ బీ ,శ్రీనివాస రావు,తిరుపతి సతీష్ కుమార్,ఝాన్సీ,కృష్ణ మూర్తి వీరభద్రం,వెంకటేశ్వర్లు,యుంగేందర్,కవిత మరియు విద్యార్థినీ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల, పోలింగ్ కేంద్రాల జాబితా విడుదల

**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:**

ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎంపిటిసి, జెడ్పిటిసి ఎన్నికల నేపథ్యంలో ఓటర్ల జాబితా, పోలింగ్ కేంద్రాల జాబితాను శనివారం విడుదల చేయడం జరిగిందని హుజురాబాద్ మండల అభివృద్ధి అధికారి తూర్పాటి సునీత తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల కోసం ఓటర్ల జాబితా చర్చించడానికి ఈనెల 8న హుజురాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో రాజకీయ పార్టీల నేతలతో సమావేశం నిర్వహిస్తున్నట్లు, ఈ జాబితా పై ఎలాంటి అభ్యంతరాలు ఉన్న వాటిని తెలియజేయాలని కోరారు. సోమవారం జరగబోయే రాజకీయ పార్టీల నేతలతో జరిగే సమావేశంలో అభ్యంతరాలను, సూచనలను తెలియజేసి ఎన్నికలు ప్రశాంతంగా జరిగే విధంగా అధికారులు చేసే ప్రయత్నాలకు సహకరించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ ఎంపిఓ సతీష్ కుమార్, సూపరిండెంట్ వేణు గోపాల్, పలువురు కార్యదర్శులు పాల్గొన్నారు.

## వైద్య సేవల్లో నిరక్ష్యం వహిస్తే చర్యలు..

**.రాష్ట్ర ప్రజారోగ్య విభాగం డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర నాయక్....**

**తొర్రూరు సెప్టెంబర్ 06 ప్రభాతవా**

వైద్య సేవలో నిరక్ష ్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ప్రజారోగ్య విభాగం డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర నాయక్ స్పష్టం చేశారు. శనివారం మండలంలోని మాటేడు గ్రామంలోని ఆరోగ్య ఉప కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. మాతా శిశు సంరక్షణకు చర్యలు, ప్రసవాలు, దీర్ఘకాలిక వ్యాధులకు అందిస్తున్న మందులు, సీజనల్ వ్యాధుల పట్ల తీసుకుంటున్న జాగ్రత్తల పై ఆరోగ్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.డి ఎం హెచ్ ఓ డాక్టర్ రవి రాథోడ్ తో కలిసి డాక్టర్ రవీంద్ర నాయక్ మాట్లాడుతూ....ఆరోగ్య కేంద్రాలకు వచ్చే రోగులకు వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించి మందులను అందించాలని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలను పకడ్బందీగా చేపట్టాలని అన్నారు. విధుల్లో నిరక్ష ్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.నార్మల్ డెలివరీల బాధ్యత ఆశా వర్కర్లదేనని, ప్రభుత్వ ఆస్పత్రుల్లో సాధారణ ప్రసవాలు జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు గర్భిణుల వద్దకు వెళ్లి బలవర్ధకమైన ఆహారం తీసుకునేలా, సహజ కాన్పుకు ఫిజికల్ యాక్టివిటీస్పై అవగాహన కల్పించాలన్నారు.చిన్నారులు, గర్భిణీలకు టీకాలు అందించడం, అవసరమైన పరీక్షలు, ఎన్సీడీ కార్యక్రమాలు, టిబి, లెప్రసీ, పోలియోలపై స్థానికులకు అవగాహన కల్పించడం వంటివి విధిగా చేపట్టాలన్నారు. సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలన్నారు. జ్వర సర్వే నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్వో సుధీర్ రెడ్డి, వైద్యాధికారి నందనాదేవి, ఎం ఎల్ హెచ్ పి సాయికుమార్, డిపిఎమ్ఓ వనాకర్ రెడ్డి, సిహెచ్ఓ విద్యాసాగర్, సూపర్వైజర్లు జిలుకర రమేష్, కమల, ఏఎన్ఎం చంద్రకళ ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.



# తొర్రూరు వార్త

## చలో వరంగల్ ర్యాలీని విజయవంతం చేయాలి.....

**తొర్రూరు సెప్టెంబర్ 06 ప్రభాతవా**

లంబాడీల రాజ్యాంగబద్ధమైన రిజర్వేషన్లను కాపాడుకునేందుకు చలో వరంగల్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని లంబాడి జాయింట్ యాక్షన్ కమిటీ (ఎల్ జేఏసి) ఉమ్మడి జిల్లా కోకన్వీనర్ ధరావత్ కిషన్ నాయక్,ఎల్ హెచ్ పిఎస్ రాష్ట్ర నాయకులు జాటోత్ బాలు నాయక్ లు కోరారు.శనివారం పట్టణంలోని విశ్రాంతి భవనంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ లంబాడీలను గిరిజన తెగ నుండి తీసివేయాలని



కొంతమంది కోయ,గోండు నాయకులు కుట్ర చేస్తున్నారని విమర్శించారు, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కోసం ఓటు వేసి 45 అసెంబ్లీ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కారకులైన లంబాడీలను ఎస్టీ జాబితాలో నుంచి తొలగించాలని కొంతమంది స్వార్థపరులు కుట్రలు చేస్తున్నారని, అలాంటి వారిపై కాంగ్రెస్ పార్టీ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ నెల 9న హన్మకొండ ఏకశిలా పార్కు సమీపంలోని తెలంగాణ సాయుధ పోరాట యోధుడు,అమరుడు టాను నాయక్ విగ్రహం నుండి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు 10వేల మంది లంబాడి బిడ్డలతో లంబాడీల శాంతి ర్యాలీ నిర్వహించి ఆత్మగౌరాన్ని చాటుకోవాలని వారు పిలుపునిచ్చారుఅనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. లంబాడి జాయింట్ యాక్షన్ కమిటీ పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ గా ధరావత్ జై సింగ్ నాయక్,కో కన్వీనర్లుగా మాలోత్ కాలు నాయక్, జాటోత్ స్వామి నాయక్, మాలోత్ సురేష్ నాయక్, నియోజకవర్గ మీడియా కన్వీనర్ గా లకావత్ యాదగిరి నాయక్, ఎల్జేఏసీ మండల కన్వీనర్ గా జాటోత్ రమేష్ నాయక్, కో కన్వీనర్లుగా జాటోత్ టీకు నాయక్, ధరావత్ బాలు నాయక్, పట్టణ కన్వీనర్ గా గుగులోత్ రమేష్ నాయక్, ముఖ్య సలహాదారులుగా ధరావత్ బీమా నాయక్, జాటోత్ బాలు నాయక్,డి.శంకర్ నాయక్, జి.శంకర్ నాయక్,తారా సింగ్ నాయక్,న్యాయశాఖ సలహాదారులుగా ధరావత్ నాగేశ్వర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# గూడూరు వార్త

గూడూరు, కొత్తగూడ, గంగారం, కేసముద్రం

## పరిషత్ ఎన్నికలకు 88 పోలింగ్ కేంద్రాలు

*గూడూరు, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త*

రాష్ట్ర ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు మండల పరిషత్, జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ సభ్యుల ఎన్నికల పోలింగ్ నిర్వహణకు సంబంధించి పోలింగ్ కేంద్రాల గుర్తింపుతో ముసాయిదా జాబితాలను అధికారులు శనివారం విడుదల చేసారు. ఎన్నికల కమీషన్ గత నెల 30న జారీ చేసిన షెడ్యూలు మేరకు శనివారం పోలింగ్ కేంద్రాల డ్రాఫ్ట్ జాబితాలను ప్రకటించి రాజకీయపార్టీల ప్రతినిధులతో సమావేశాలు, అభ్యంతరాల స్వీకరణ వంటి అంశాల తర్వాత ఈనెల 10 నాటికల్లా పోలింగ్ కేంద్రాల నిర్ధారణ తుది జాబితాలను ప్రకటించాల్సి ఉంది. ఈ మేరకు గూడూరు మండలంలో కూడా శనివారం డ్రాఫ్ట్ పబ్లికేషన్ చేసారు. మండలంలో మొత్తం 17 ఎంపిటిసి స్థానాలు, 1 జెడ్పిటిసి స్థానానికి ఎన్నిక నిర్వహించాల్సి ఉండగా అందుకు ఆయా గ్రామాలలో ఈ ఎన్నికల పోలింగ్ కొరకు 88 పోలింగ్ స్టేషన్‌లను గుర్తించి జాబితాలను సిద్ధం చేసి అందుబాటులోకి తెచ్చారు. స్థానిక ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకునే ఓటర్ల సంఖ్య మండలంలో 48570 ఉండగా వారి కొరకు ఈ పోలింగ్ కేంద్రాల ఏర్పాటు అవసరాన్ని గుర్తించారు. మండలంలో ఎంపిటిసిల పరిధిలోని పోలింగ్ కేంద్రాల వివరాలు ఇలా ఉన్నాయి. పొనుగోడు ఎంపిటిసి పరిధిలో పొనుగోడు 2, పడమటితండా 1, రాములుతండా 2, చిర్రకుంటతండా 1, గుండెంగ పరిధిలో గుండెంగ 3, గన్యచక్యతండా 2, రాంసింగ్‌తండా 2, గాజులగట్టు పరిధిలో గాజులగట్టు 2, హరిచంద్రుతండా 1, మదనాపురం 2, అయోధ్యాపురం 2, చిన్నఎల్లాపురం పరిధిలో చిన్నఎల్లాపురం 2, వెంగంపేట 2, కోబల్‌తండా 2, భూపతిపేట పరిధిలో భూపతిపేట 2, సీతానాగారం 3, బొల్లెపెల్లి పరిధిలో బొల్లెపెల్లి 3, రాజనపల్లి 2, గూడూరు-1, గూడూరు-2 పరిధిలోని గూడూరులో 8, మర్రిమిట్ట పరిధిలో మర్రిమిట్ట 2, లైన్‌తండా 2, బ్రాహ్మణపల్లి పరిధిలో బ్రాహ్మణపల్లి 2, ఏపూరు 2, తీగలవేణి పరిధిలో తీగలవేణి 2, లక్ష్మీపురం 1, పాటిమీదితండా 1, నాయకపల్లి 2, దామరవంచ పరిధిలో దామరవంచలో 2, చక్కతండాలో 1, మచ్చర్ల పరిధిలో మచ్చర్ల 4, ఊట్ల 1, గోవిందాపురం పరిధిలో గోవిందాపురం 2, దుబ్బగూడెం 2, అప్పరాజుపల్లి పరిధిలో అప్పరాజుపల్లి 3, జంగుతండా 1, జగన్నాయకులగూడెం 2, మట్టెవాడ పరిధిలో మట్టెవాడ 4, శ్రీహనుమాన్‌తండా 2, బొద్దుగొండ పరిధిలో బొద్దుగొండ 2, ఎర్రకుంటతండా 2, కొల్లాపురం 2 పోలింగ్ కేంద్రాలను గుర్తించినట్లు ఎంపిడిఓ సత్యనారాయణ తెలిపారు. ఒకో పోలింగ్ కేంద్రంలో సరాసరిన 552 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం ఉందన్నారు. ఈ జాబితాతో పాటు ఎంపిటిసిల వారీగా ఓటర్ల జాబితాలను కూడా ప్రదర్శించినట్లు తెలిపారు.

## మూడోరోజు కొనసాగిన నిమజ్జనం

*గూడూరు, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త*

వినాయక నిమజ్జన వేడుక గూడూరులో శనివారం కూడా కొనసాగింది. మండలంలోని గ్రామాల్లో 155 చోట్ల మండపాలు ఏర్పాటు చేసి వినాయక



నవరాత్రి ఉత్సవాలు నిర్వహించగా ఈనెల 4 నుండే నిమజ్జనాల ప్రక్రియ ప్రారంభించారు. తొలిరోజు కొద్ది సంఖ్యలో విగ్రహాలను నిమజ్జనం చేయగా రెండో రోజు శుక్రవారం రాత్రి పెద్ద సంఖ్యలో విగ్రహాలను అంగరంగ వైభవంగా ఊరేగించి నిమజ్జనం చేసారు. పాకాల వాగుతో పాటు పలు చెరువుల్లో శుక్రవారం రాత్రి వరకు 140 విగ్రహాలు నిమజ్జనం చేయగా శనివారం రాత్రి మిగిలి ఉన్న విగ్రహాలను నిమజ్జనం చేసారు. పట్టణంలోని గూడూరు, చంద్రుగూడెం ప్రాంతాల నుండి కూడా శనివారం రాత్రి వినాయక విగ్రహాలను పట్టణ వీధుల్లో ఊరేగించి పాకాల వాగులో నిమజ్జనం చేసారు.

## పాఠశాలల అభివృద్ధి భాధ్యత ఉపాధ్యాయులదే

### మండల ఉత్తమ ఉపాధ్యాయుల పురస్కారాలు

*గూడూరు, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త*

ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి భాధ్యత ఉపాధ్యాయులదేనని, పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచుకోవడంతో పాటు వారికి గుణాత్మక విద్యను అందించడంలో ఉపాధ్యాయులు అంకితభావంతో కృషి చేయాలని గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు ఎండి రఫీ, మండల విద్యాధికారి రవికుమార్‌లు కోరారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని తొలిసారిగా మండలంలోని 30 మంది ఉత్తమ ఉపాధ్యాయులుగా మరో ఇద్దరు ఎమ్మార్సీ ఉద్యోగులను ఉత్తమ ఉద్యోగులుగా గుర్తించి వారికి పురస్కారాలు అందించేందుకు శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో వీరు పాల్గొని మాట్లాడారు. సమావేశానికి ముందు సరస్వతిమాత వద్ద జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలోని ఉపాధ్యాయుల కృషి వల్ల గత రెండు సంవత్సరాలుగా ఎస్‌ఎస్‌సిలో నూరుశాతం ఫలితాలు సాధించడం జరుగుతున్నదని, గత విద్యాసంవత్సరంలో ఉత్తీర్ణులైన 11 మంది విద్యార్థులకు ట్రిపుల్‌ఐటిలో సీట్లు రావడం మండలానికి గర్వకారణమని అన్నారు. ఈసారి కూడా ప్రతి ఉన్నత పాఠశాలలో నూరు శాతం ఫలితాలు సాధించడంతో పాటు ట్రిపుల్‌ఐటిలో కూడా స్థానం లభించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. ప్రధానంగా ఉపాధ్యాయుల్లో నూతనోత్తేజం, ఉత్సాహాన్ని నింపడానికే మండలస్థాయిలో కూడా ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేసి సత్కరించుకోవడం జరుగుతున్నదని, ఇందుకు ఉపాధ్యాయ సంఘాలు, కాంప్లెక్స్ హెచ్‌ఎంల సహకారం ఎంతో ఉందని అన్నారు. అనంతరం ఉత్తమ ఉపాధ్యాయులకు ప్రశంసాపత్రాలు, మెమెంటోలు అందజేసి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ సత్యనారాయణ, హెచ్‌ఎంలు ఫరూఖ్, సుజాత, సత్యనారాయణ, ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు.





## జెసిబి ఓనర్స్ అసోసియేషన్ ఎన్నిక

*కొత్తగూడ, సెప్టెంబర్ 6, ప్రభాత వార్త*

కొత్తగూడ గ్రామపంచాయతీ ఆవరణలో శనివారం కొత్తగూడ, గంగారం మండలాల్లో ఉన్న జెసిబి యజమానుల సమావేశంలో నిర్వహించడం జరిగిందని, ఈ సమావేశంలో నూతనంగా ఉమ్మడి మండలాల కమిటీని ఏక గ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని అధ్యక్షులుగా కొత్తపల్లి గ్రామానికి చెందిన ఎస్ కె యాకూబ్ పాషా, ప్రధాన కార్యదర్శిగా పెద్దెల్లాపురం గ్రామానికి చెందిన కూనూరు అశోక్ ను, కోశాధికారిగా ఓటాయి గ్రామానికి చెందిన రాముును, ఉపాధ్యక్షులుగా గుంజేడు గ్రామానికి చెందిన అజ్మీరా రమేష్ , సహాయ కార్యదర్శిగా కొత్తపల్లి గ్రామానికి చెందిన రవి, కార్యవర్గ సభ్యు లుగా కే మహేందర్, శంకర్, శ్రీరాములను ఎన్నుకోవడం జరిగిందన్నారు.



## యూరియా పంపిణికి ప్రత్యేక చర్యలు

*గూడూరు, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త*


యూరియా పంపిణికి సంబంధించి ఎలాంటి ఇబ్బందులు ఎదురవకుండా పిఎసిఎస్‌కు చెందిన మూడు స్టాక్ పాయింట్ల ద్వారా రైతులకు యూరియా బస్తాల పంపిణి చేపట్టడం జరుగుతుందని, రైతులెవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మండల ప్రత్యేకాధికారి శ్రీనివాసరావు అన్నారు. గూడూరు రైతువేదికలో పంచాయతి కార్యదర్శులు, ఏఇఓలతో నిర్వహించిన కోఆర్డినేషన్ సమావేశంలో ఆయన మాట్లాడారు. పిఎసిఎస్‌కు సంబంధించి గూడూరు, అప్పరాజుపల్లి, పొనుగోడులలో స్టాక్ పాయింట్లు ఏర్పాటు చేయడం జరిగిందని, వాటి పరిధిలోకి కొన్ని గ్రామాలను తీసుకొని యూరియా అందుబాటులో ఉన్నపుడు ఆయా గ్రామాల రైతులకు నేరుగా యూరియా అందించడం జరుగుతుందని అన్నారు. రైతుల రద్దీ దృష్ట్యా యూరియా పంపిణి కొరకు జారీ చేసిన పాత టోకెన్లు రద్దు చేయడం జరుగుతుందని, ఇకముందు కూడా ఎలాంటి టోకెన్లు జారీ చేయడం జరగదని తెలిపారు. యూరియా ఉన్నప్పుడు ఆయా ప్రాంతాల రైతు వేదికల్లో రైతుభరోసా పొందిన రైతుల జాబితా ప్రకారం యూరియా కేటాయింపు జరుగుతుందని తెలిపారు. గూడూరు పిఎసిఎస్ పాయింట్ నుండి ఉమ్మడి గూడూరు, నీలవంచ, తిమ్మాపురం, వెంగంపేట, మచ్చర్ల, ఊట్ల, చిన్నఎల్లాపురం, తీగలవేణి, భూపతిపేట, సీతానాగారం, ఆదివారంపేట గ్రామాలు, అప్పరాజుపల్లి పిఏసిఎస్ గిడ్డంగి పాయింట్ నుండి అప్పరాజుపల్లి, కొంగరగిద్ద, మట్టెవాడ, కొల్లాపురం, బొద్దుగొండ, గోవిందాపురం, దామరవంచ గ్రామాలు, పొనుగోడు పిఏసిఎస్ పాయింట్ నుండి పొనుగోడు, గుండెంగ, గాజులగట్టు, మదనాపురం, నాయకపల్లి, అయోధ్యాపురం, బొల్లెపెల్లి, రాజనపల్లి గ్రామాలకు యూరియా పంపిణి చేసేందుకు నిర్ణయించినట్లు తెలిపారు. రెవెన్యూ గ్రామాల జాబితా ప్రకారం దీనిని నిర్ణయించినట్లు వివరించారు. రైతులు సహకరించి పంపిణి ప్రక్రియ సజావుగా కొనసాగేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో తహసిల్దార్ నాగభవాని, ఎంపిడిఓ సత్యనారాయణ, ఎఓ అబ్దుల్‌మాలిక్, ఎస్ఐ గిరిధర్‌రెడ్డి పాల్గొన్నారు.



## ఓటర్ జాబితాలు వెరీఫై చేసుకోవాలి :ఎం పి డి ఓ

*కొత్తగూడ సెప్టెంబర్ 6 ప్రభాత వార్త*

ఎంపిటిసి వారిగా ఓటర్లిస్టులు మండలపరిషద్ కార్యాలయంలో పబ్లికేషన్ చేయడం జరిగిందని ఎం పి డి ఓ రోజా రాణి శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఓటర్ జాబితా ల్లో వెరిఫై చేసుకొని 8 వ తారీకు సాయంత్రం 3 గంటల వరకు ఏమైనా అభ్యంతరములు ఉంటే రాతపూర్వకంగా మండల పరిషత్ కార్యాలయంలో తెలియజే యాలని తెలిపారు.



## యూరియా కోసం రాస్తారోకో

*గూడూరు, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త*

తమకు యూరియా సరిపడ అందివ్వాలని డిమాండ్ చేస్తూ గూడూరులో రైతులు శనివారం ఆందోళనకు దిగారు. ఈమేరకు ఆరోజు ఉదయం స్థానిక బస్టాండ్ సెంటర్‌లో బైఠాయించి రాస్తారోకో చేపట్టగా విషయం తెలుసుకొని అక్కడికి చేరుకున్న సిఐ సూర్యప్రకాష్ రైతులకు నచ్చజెప్పి ఆందోళన విరమింపజేసారు. గూడూరులోని ఓ ప్రైవేటు డీలరుకు శుక్రవారం 222 బస్తాల యూరియా రాగా శనివారం వాటి పంపిణి చేపట్టారు. యూరియా కోసం రైతులు పెద్ద సంఖ్యలో రాగా యూరియా దొరకని రైతులు ఆందోళనకు దిగారు. ఈ క్రమంలో ఓ రైతు ఫర్టిలైజర్ షాపు గిడ్డంగి షెట్టర్‌పై రాళ్లు విసరడంతో పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా కొంత వాగ్వివాదం చోటు చేసుకోగా అక్కడున్న రైతులు నేరుగా బస్టాండ్ సెంటర్‌కు చేరుకొని రాస్తారోకోకు దిగారు.

# ఏర్పాట్లు భేష్...

**నిమజ్జన ప్రాంతాన్ని సమీక్షించిన ఎస్పీ కిరణ్ ఖరే, సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్**

# తల్లి ఒడిలోకి బుజ్జి గణపయ్యలు

**కాళేశ్వరం, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం కాళేశ్వరంలోని అంతరాష్ట్ర వంతెన వద్ద వినాయకుల నిమజ్జనాన్ని శుక్రవారం రాత్రి జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ నిమజ్జనం జరుగుతున్న ప్రాంతాన్ని పరిశీలించారు. గణపతిలతో వచ్చిన వాహనదారులకు, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఎస్పీ, సబ్ కలెక్టర్ పోలీస్, రెవెన్యూ, పంచాయతీ రాజ్ శాఖల వారికి పలు సూచనలు చేస్తూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కాళేశ్వరం ప్రధాన రహదారి నుండి అంతర్రాష్ట్ర వంతెన వరకు ఏర్పాట్లు చాలా బాగున్నాయని, పలు శాఖల అధికారుల పనితీరును మెచ్చుకున్నారు.

**గంగమ్మ తల్లి ఒడిలోకి 481 గణపయ్య ప్రతిమలు..**

వివిధ ప్రాంతాల నుండి సుమారుగా 481 గణపయ్య ప్రతిమలు తల్లి ఒడిలోకి చేరుకున్నాయని అధికారులు తెలిపారు. గణపయ్య ప్రతిమలతో వచ్చే వాహనాలకు ఇబ్బందులు లేకుండా రెండు క్రేన్లు ఏర్పాటు చేసి నిమజ్జన ప్రక్రియను పలు శాఖల అధికారులతో కలిసి శాంతియుతంగా నిమజ్జనం జరిపించ కలిగామని వారు తెలిపారు.



**గంగపుత్రుల సేవలు అమోఘం..**

నిమజ్జన ప్రక్రియలో పోలీస్, రెవెన్యూ, పంచాయతీరాజ్ శాఖల వారు ఎంత ముఖ్యమో వారికి సమానంగా గంగపుత్రుల సేవలు అమోఘమని చెప్పుకోవచ్చు. సుమారు 481 పై చిలుకు వినాయక ప్రతిమలను ఎలాంటి సంఘటనలు జరగకుండా రెండు చోట్ల ఏర్పాటు చేసిన నిమజ్జన స్టాండ్ ల వద్ద శనివారం ఉదయం వరకు తమ వంతుగా సేవలు అందించారు. నిమజ్జన ప్రక్రియను శుక్రవారం నుండి శనివారం ఉదయం వరకు కాటారం డిఎస్పి సూర్యనారాయణ, మహాదేవపూర్ సిఐ వెంకటేశ్వర్లు, కాళేశ్వరం ఎస్సై గన్ రెడ్డి తమాషారెడ్డిలు సిబ్బందితో కలిసి బందోబస్తు నిర్వహించారు.



# జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారిపై ఉద్యోగుల తిరుగుబాటు

**-బినామి ఉద్యోగులను నియమించి అవినీతికి పాల్పడుతున్న అధికారి**

**-ఉద్యోగులపై వేదింపులకు పాల్పడుతున్న వైనం**

**-తక్షణమే అతనిపై చర్యలు తీసుకోవాలంటు పిర్యాదు**

**మహబూబాబాద్ ప్రతినిధి, ప్రభాతవార్త:**

మహబూబాబాబాద్ జిల్లాలో గత కొన్ని నెలలుగా జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి వేదింపులకు తాళలేక కిందిస్థాయి ఉద్యోగులు శనివారం జిల్లా కలెక్టర్ పెషిలో పిర్యాదు చేశారు. వారు తెలిపిన వివరాల ప్రకారం జిల్లా డిప్యూటి



డైరెక్టర్ సరైన కారణం లేకుండానే ఉద్యోగులను వేదించడం, వ్యక్తిగతంగా దూషించడం చేస్తున్నాడని ఆరోపించారు. అధికారిక విధులకు బదులుగా తన వ్యక్తిగత, కుటుంబ విషయాలను చూసుకోవడానికి కార్యాలయ సబార్డినేటర్లను, ఉద్యోగులను కేటాయిస్తున్నాడన్నారు. కొంతమంది ఉపాద్యాయులు విధులకు హాజరు కాకున్నా వారు జీతాలు తీసుకోవడానికి అనుమతులు ఇస్తున్నాడన్నారు. కొంతమందిని బినామి ఉద్యోగులును నియమించడం ద్వారా అవినీతికి పాల్పడుతున్నాడన్నారు. ఎసిఎంవో ఆఫీస్, స్పోర్ట్స్ ఆఫీసర్, జిసిడివో, జాబ్ చార్ట్, ఆఫిస్ డేకరేషన్ పాటించకపోవడం, పిఎంఆర్సి ఆఫీస్ డేకరేషన్ పరిగణలోకి తీసుకోకపోవడం, ఎసిఎంవో ఆఫీస్కు ప్రాధాన్యత ఇవ్వకుండా జాబ్చార్ట్ను ఉల్లంగించడం చేస్తున్నాడన్నారు. డేటా ఎంట్రీ ఆపరేటర్, ఆఫీస్ సబార్డినేటర్కు కేటాయింపులు చేయకపోవడం వంటి అనేక అవకతవకలకు పాల్పడుతున్నాడన్నారు. గత ఆరు నెలలుగా సరైన డిప్యూటేషన్ ఆర్డర్లు లేకుండా, సెక్షన్ వర్క్ ఆర్డర్ ఇవ్వకుండా వేరువేరు కార్యాలయాల్లో పనిచేయించడం ద్వారా ఉద్యోగులను తప్పుదారి పట్టిస్తున్నాడన్నారు. పని సమయంలో తీవ్ర పదజాలంతో దూషించడంతో తాము మనో వేదనకు గురవుతున్నామన్నారు. తక్షణమే సదరు అధికారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని అతని నుండి రక్షణ కల్పించాలని ఉద్యోగులు కోరుతున్నారు. అదేవిధంగా ఐటిడిఏ ఏటూరు నాగారం ప్రాజెక్ట్ అధికారికి పిర్యాదు చేసినట్లు ఉద్యోగులు తెలిపారు.

# యూరియా సరఫరాకు పకడ్బందీ చర్యలు

**కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్**

**మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:**

జిల్లాలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా యూరియా సరఫరాకు పకడ్బందీ చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. శనివారం జిల్లా సమీకృత కలెక్టరేట్ భవనంలో ఎస్పి సుధీర్‌రాంనాథ్ కేకన్, అధనపు కలెక్టర్‌లు లెనిన్ వత్సల్‌టొప్పో, అనిల్‌కుమార్‌లతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటి వరకు 23,749,296మెట్రిక్ టన్నుల యూరియా అమ్మకాలు జరిపామన్నారు. జిల్లాలో రైతులు



ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు మండలాల వారిగా రైతులకు ముందస్తు సమాచారంతో యూరియాను ప్రణాళిక ప్రకారం ఆన్‌లైన్ విధానం ద్వారా పిఓఎస్, రిజిస్టర్‌లో నమోదు చేసి అమ్మకాలు జరుపాలన్నారు. ప్రైవేట్ డీలర్ల వద్ద ఉన్న నిల్వలను తనిఖీ చేస్తూ నిల్వ ఉన్న స్టాక్‌ను రైతులకు అమ్మకాలు చేయుటకు చర్యలు చేపట్టాలన్నారు. ఎవరైనా ఉద్దేశ్యపూర్వకంగా రైతులను ఇబ్బందులకు గురిచేస్తే శాఖపరమైన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తామన్నారు. కొనుగోలు అధికంగా ఉన్న కేంద్రాల్లో అధనపు క్యూలైన్లు, త్రాగునీరు సదుపాయాలను ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా నానో యూరియాపై కూడా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద స్టాక్‌ను ప్రదర్శించాలని, పంపిణీ చేసే తేదీని విస్తృతంగా ప్రచారం నిర్వహించాలన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా పోలీస్, రెవెన్యూ, వ్యవసాయ, సహకార, కోఆర్డినేటర్స్ తదితర సిబ్బందిని నియమించాలన్నారు. డిఏవో విజయనిర్మల, డిసిఓ వెంకటేశ్వర్లు, ఆర్డీవోలు కృష్ణవేణి, గణేష్, డిఎస్పి తిరుపతిరావు, మండల ప్రత్యేక అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులని ఉన్నత శిఖరాలకు చేర్చడమే నా లక్ష్యం

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ చేతుల మీదుగా**

**జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ**

**అవార్డు అందుకున్న దౌనికల రాజేందర్**

**కాళేశ్వరం, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం కాళేశ్వరంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భౌతిక రసాయన శాస్త్రం బోధిస్తున్న దౌనికల రాజేందర్, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి ్మ, చేతుల మీదుగా శనివారం జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందుకున్నారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాళేశ్వరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, విద్యను అభ్యసిస్తున్న విద్యార్థి, విద్యార్థినిలను, ఉన్నత శిఖరాలకు చేర్చడమే నా లక్ష ్యమని.వారు తెలిపారు, జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న ధోనికల రాజేందర్ ను, మండల విద్య అధికారి బాల్నే ప్రకాష్ బాబు, ఉపాధ్యాయులు పెంటి శ్యామ్, అల్వాల శ్రీధర్, విద్యార్థులు వారి తల్లిదండ్రులు అభినందనలు తెలిపారు

# డాక్టర్ రాజ్ కుమార్‌కు గురు బ్రహ్మ అవార్డ్

**ఎడ్యుకేషన్ కేయూ, సప్టెంబరు 6 ప్రభాతవార్త :**



కాకతీయ విశ్వవిద్యాలయ చరిత్ర టూరిజం విభాగ అధిపతి డాక్టర్ రాజ్ కుమార్ చిలువేరుకు విశాఖపట్నం లోని "సెయింట్ మదర్ తెరిస్సా ఆర్గనైజేషన్" 2025 సంవత్సరానికి గాను "గురు బ్రహ్మ స్టేట్ అవార్డు 2025" కి ఎంపిక చేశారు. సెప్టెంబర్ 7వ తేదిన ఈఅవార్డు ను విజయవాడలోని ప్రెస్‌క్లబ్‌లో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో అందచేయునట్టు డాక్టర్ రాజ్ కుమార్ తెలిపారు. పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు డాక్టర్ రాజ్‌కుమార్ చిలువేరును అభినందించారు.


విలేకరులు కావలెను

ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో అనుభవం కలిగిన విలేకరులు కావలెను.

అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత

భూపాలపల్లి జిల్లా : పలిమేల, గణపవరం
మహబూబాబాద్ జిల్లా : మరిపేడ, కురవి, పెద్దవంగర, దంతాలపల్లి
ములుగు : కన్నాయిగూడెం, వరంగల్ : నడిగూడ

వార్త
సంప్రదించ వలసిన చిరునామా
జె. వెంకట రత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364

# సాంప్రదాయ పోషకాహారం ముద్దు జంక్ ఫుడ్ వద్దు

*ప్రభాతవార్త విద్యా విభాగం హనుమకొండ సెప్టెంబర్ 6:*

స్థానిక పింగిళి ప్రభుత్వ మహిళా డిగ్రీ, పిజి కళాశాల (అటానమస్) హనుమకొండ నందు జాతీయ పోషణ వారోత్సవం (ఈట్ రైట్ ఫర్ ఎ బెటర్ లైఫ్) లో భాగంగా న్యూట్రిషన్ డిపార్ట్మెంట్ అధిపతి డా. జె. లకన్ సింగ్ ఆధ్వర్యంలో ఈరోజు కళాశాల నందు విద్యార్థులచే తయారు చేయబడిన వివిధ రకాల పోషకాలతో కూడుకున్న ఆహార పదార్థాలను ప్రదర్శించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కళాశాల ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్.బి. చంద్రమోళి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ జంక్ ఫుడ్ కు ఆకర్షితులు కాకుండా సాంప్రదాయ పోషక విలువల తో కూడుకున్న ఆహర పదార్థాలను తీసుకోవాలని దానితో ఆయురారోగ్యాలు పెంపొందించుకోవచ్చున్నారు. కాలను గుణంగా వచ్చే వ్యాధులకు



పోషకాహారంతో అధిగమించవచ్చు అన్నారు. వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జి.సుహాసిని మాట్లాడుతూ విద్యార్థినిలు జంక్ ఫుడ్ మూలంగా పి సి ఓ డి కి, ఇరెగ్యులర్ పీరియడ్స్ కి గురవు తున్నారు అని వివరించారు. తరువాత విద్యార్థినిలచే తయారు చేయబడిన ఆహార పదార్థాలను రుచి చూసి వాటి తయారీ విధానం మరియు పోషక విలువల గురించి అతిథులు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అకడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ అరుణ, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డా. సురేష్ బాబు,డా. పి. సుభాషిని, డా.బి. కల్పన, బి. సంతోషి కుమారి డిపార్ట్మెంట్ ఆఫ్ అప్లైడ్ న్యూట్రిషన్ తోపాటు వివిధ విభాగాధిపతులు,అధ్యాపకులు పాల్గొన్నారు.

# సీనియర్ సిటీజన్స్ ఆత్మగౌరవం తో జీవించాలి

*సెప్టెంబర్ 6, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*

సీనియర్ సిటీజన్స్ సమస్యలకు దూరంగా ఆత్మగౌరవంతో జీవించాలని హనుమకొండ జిల్లా ప్రధాన న్యాయమూర్తి పట్టాభిరామారావు అన్నారు. శనివారం హనుమకొండలో సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ గోపాలపురం, హన్మకొండ వారిచే ఏర్పాటు చేయబడిన కార్యక్రమం లో మొదట డే కేర్ సెంటర్ లో "లీగల్ ఏయిడ్ క్లినిక్ "ను ప్రారంభం చేసిన సందర్భంగా.. ఏర్పాటు చేసిన కార్యక్రమం లో ముఖ్య అతిథి గా హాజరై ప్రసంగిస్తూ.. కుటుంబంలో లేదా సామాజికంగా గానీ ఎదురయ్యే ఎదురయ్యే సమస్యలకు చట్టపరమైన సలహాలు, సూచనలు ఇవ్వబడతాయని అన్నారు. సీనియర్ సిటిజన్స్ ఎక్కడా రాజీపడకుండా హుందాగా జీవించాలని అన్నారు. న్యాయపరంగా వారికి భరోసా ఉంటుందని అన్నారు. కార్యక్రమం లో పాల్గొన్న ట్రెబ్యునల్ మెంబర్ అనితా రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాల్లో మహిళలను, గ్రామీణ ప్రాంతం నుండి సీనియర్ సిటిజన్స్ పాల్గొనేలా చూడాలని వారికి సమస్యలపట్ల చట్టలపట్ల అవగాహన ఉండాలని అన్నారు. కార్యక్రమంలో డి. ఎల్. ఎస్. ఏ కార్యదర్శి క్షమాదేశ్ పాండే , సంక్షేమ అధికారిణి జయంతి, దేవాచారి, నాగులగాం నరసయ్య, రేపాల నర్సింహారాములు, దామోదర్, గోకారపు రాజేందర్, గంటి సాంబయ్య, సత్యనారాయణ, భూశిరెడ్డి, వివిధప్రాంతానుండి వందమంది సీనియర్ సిటిజన్స్ పాల్గొన్నారు. తదనంతరం సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి రాల యుగంధర్ వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది

# పత్రికా విలువలను కాపాడుకోవలసిన బాధ్యత జర్నలిస్టులదే

*హసన్ పర్తి, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త.*

సమాజంలో నెలకొన్న మూఢనమ్మకాలను పారద్రోలి, ప్రభుత్వ పథకాలను సామాన్య ప్రజలకు, ప్రజల అవసరాలను ప్రభుత్వాలకు చేరవేయడంలో ముందు వరుసలో ఉండే జర్నలిస్టు మిత్రులు నేడు దిగజారుతున్న పత్రిక విలువలను కాపాడుకోవలసిన తక్షణ బాధ్యత జర్నలిస్టులపై ఉందని కిట్స్ వాకర్స్ అసోసియేషన్ , వాసవి క్లబ్ సభ్యులు సంయుక్తంగా మండల విలేకరులను సన్మానించారు . ఈ సందర్భంగా చేకిలం రాజేశ్వరరావు ,నాగమల్ల సుధీర్, బిఆర్ఎస్ పార్టీ 66వ డివిజన్ అధ్యక్షుడు శ్రీధర్ లో తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని బాలాజీ గార్డెన్ లో జరిగిన విలేకరుల సన్మాన సభలో వారు మాట్లాడారు. ఫోర్త్ ఎస్టేట్ గా



పిలవబడుతున్న పత్రికా రంగం మరింత ఉత్సాహంగా పనిచేయాల్సిన అవసరం ఉందని వారు గుర్తు చేశారు. కిట్స్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సన్మాన కార్యక్రమంలో వాకర్ సభ్యులైన బొక్క కుమార్, బోడ యుగంధర్, పుల్ల దుర్గా రామ్ , మధుసూదన్ రెడ్డి , వల్లాల శ్రీకాంత్, గుండామీద భాస్కర్ మేకల ప్రకాష్, వేల్పుల తిరుపతి, అనిల్ రెడ్డి, అప్పని శంకర్, నాగేందర్, బోగేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ప్రతిభ కనబరిచి ప్రశంసా పత్రం అందుకున్న మడికొండ ఎస్.హెచ్.ఓ పుల్యాల.కిషన్



*కాజీపేట్ మండల్,సెప్టెంబర్ 6(ప్రభాత వార్త)"*

శిది నిబంధనలు రద్దయి తీవిళీ చట్టాలు అమలులోకి వచ్చిన తరువాత,రాష్ట్ర స్థాయిలో మొదటిసారిగా వరంగల్ కమిషనరేట్ పరిధిలోని మడికొండ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన మర్డర్ కేసులో నిందితుడికి జీవిత ఖైదు శిక్ష విధించబడింది.ఈ విజయానికి గుర్తింపుగా వరంగల్ పోలీస్ కమిషనర్ చేతులమీదుగా ప్రశంసా పత్రం అందుకున్న మడికొండ ఎస్.హెచ్.ఓ పుల్యాల.కిషన్ కి,కోర్ట్ కానిస్టేబుల్ రాజేష్ కి వారి శ్రద్ధ,కృషి,పట్టుదల మా పోలీస్ శాఖకు గర్వకారణం."అని మడికొండ పోలీసులు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. .

# విజ్ఞాన జ్యోతులు వెలిగిస్తున్న ఉపాధ్యాయులు

*బీబీనగర్, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త*

:ఉపాధ్యాయులు విద్యార్థుల జీవితాల్లో విజ్ఞానజ్యోతి వెలిగిస్తున్నారని వారి సేవలు ఎన్నటికీ మరువలేనివని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని హారిక హై స్కూల్ 37వ వార్షికోత్సవ, ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో శనివారం ఆయన పాల్గొని మాట్లాడారు. హారిక హై స్కూల్ యాజమాన్యం 37 సంవత్సరాలుగా మండల పరిసర ప్రాంతాల ఎందరో విద్యార్థినీ విద్యార్థులకు ఉత్తమ విద్యనందిస్తూ వారి భవిష్యత్తును తీర్చిదిద్దుతూ దేశ రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములుగా చేయడం అభినందనీయమని అన్నారు. భవిష్యత్తులో హారిక హై స్కూల్ యాజమాన్యం మరి ఎందరో విద్యార్థులకు మంచి భవిష్యత్తును ఇవ్వాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. చదువు ఒకటే విద్యార్థుల తలరాతలు మారుస్తుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొట్టోల్ల శ్యామ్ గౌడ్ మాట్లాడుతూ భావితరాల బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయుల సేవలు మరువలేనివని అన్నారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఆచరించి చూపిన ఆదర్శాల నుంచి స్ఫూర్తిని పొందుతూ ఎందరో మహానుభావులు ఉపాధ్యాయ వృత్తికి పునరంకితమోతున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో



సేవలు అందించిన వారికి హారికా పురస్కారాలు అందజేశారు. అనంతరం విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఇ. శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపాల్ లక్ష్మీ ్మనారాయణ మాజీ ఎంపిటిసి గోలి నరేందర్ రెడ్డి పిఎసిఎస్ వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పంజాల శ్రీనివాస్ గౌడ్ హారికా హై స్కూల్ వైస్ ప్రిన్సిపాల్ భాస్కర్ ఉపాధ్యాయులు ఇ. హారిక, లక్ష్మీ ్మ సుధా, అనురాధ, భవ్య, భవాని హసీనా, మాధురి, అశ్విని, మోనిక, లావణ్య, సునీత, త్రివేణి, మొనిక, విద్యార్థుల తల్లిదండ్రులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# కర్షకుల కన్నీళ్లు ఇప్పట్లో తొలిగేనా

*గుండాల, సెప్టెంబర్ 6 ప్రభాతవాత్తీరని*

యూరియాతిప్పలు ..ఎరువుల కోసం రైతుల పోరాటం ఆగడం లేదు..వరుణదేవుడుకరుణించడంతో కర్షకుల కన్నీళ్లు తొలగిపోతున్న తరుణంలో మూలిగేనక్కపై తాటిపండు పడ్డ చందనంగా చెంతనే సాగనీటి వనరులు ఉన్న యూరియా సరఫరా పరిస్థితి సక్రమంగా లేకపోవడంతో నిత్యం రైతు కుటుంబాలు బస్తా యూరియా కోసం యాదాద్రి జిల్లాలో రోడ్డు ఎక్కాల్సిన పరిస్థితి దాపురించింది.రైతు కష్టాలు అన్నీ తీరినా, ఎరువుల సమస్య మాత్రం తరచుగా కొత్త తిప్పలతో రైతాంగాన్ని అల్లాడిస్తోంది. ఈ సీజన్‌లో వర్షాలు అనుకూలంగా కురవడంతో పంటలు పుష్కలంగా పెరిగినా, యూరియా కొరత పంటల భవిష్యత్తును మసకబారుస్తోంది. ఇది ఇలా ఉంటే యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోనిఅడ్డగూడూరు ,మోత్కూరు, గుండాల, ఆత్మకూరు, వలిగొండ తదితర మండలాల్లో యూరియా బస్తాలు దొరక్క అన్నదాతలు పడరాని పాట్లుపడుతున్నారు . పోలీసుల పహారాలో టోకెన్ల విధానంలో ఒక్క రైతు ఒక్క బస్తా యూరియాను పొందాల్సిన వాతావరణం నెలకొన్నది.ఎరువుల కోసం అంతులేని క్యూలుజిల్లాల వారీగా సహకార సంఘాల గోదాముల వద్ద యూరియా కోసం అర్ధరాత్రి నుంచే రైతులు క్యూలో నిలబడటం సాధారణమైంది. తాగునీరు, ఆహారం లేకపోయినా బస్తా యూరియా కోసం రైతులు కష్టపడుతున్నారు. కొందరు రైతులు చెబుతున్నట్టుగా ఒక బస్తా కోసం 6,7 గంటలు నిలబడిన, చివర్లో స్టాక్ అయిపోయిందని నిర్వాహకులు చెబుతుండడంతో దిక్కుతోచక కర్షకులు సమస్యల సుడిగుండంలో కొట్టుమిట్టాడాల్సిన పరిస్థితి తలెత్తింది.డిమాండ్–సరఫరా లోటు..ఈ లోటు వల్లే ప్రతి జిల్లాలోనూ రైతులు ఇబ్బందులు పడు తున్నారు. రైతుల డిమాండ్ అనుగుణంగా గత 15 రోజుల నుంచి యూరియా సరఫరా ఆశించిన స్థాయిలో లేకపోతె ఉండడంతో నిత్యం అన్నదాతలు సహకార సంఘాల వద్ద గంటల తరబడి క్యూలైన్లల్లోనిలబడాల్సిన దుస్థితి నెలకొన్నది . ఒక లారీ యూరియాను 2,3 సహకార సంఘాలు దిగుమతి చేయాల్సిన పరిస్థితి జిల్లాలో నెలకొన్నది. కేంద్రం నుంచి సరఫరా ఆలస్యంగా రావడం, రవాణా సమస్యలు, మరింత తీవ్రమయ్యేలా చేస్తున్నాయి.రైతుకు ఒక్క బస్తానే..ఒక ఎకరానికి కనీసం రెండు బస్తాలు కావాలి,కానీ ఒక బస్తా కంటే ఎక్కువ ఇవ్వడం కుదరదంటున్నారు. మిగతా అవసరాన్ని బజార్లో కొనమంటున్నారని పలు రైతులు ఆరోపిస్తున్నారు.పంట పెరుగుదలలో యూరియా కీలకం. అది లేకపోతే పంట సగం దిగుబడే ఇవ్వదు. సమస్యను సత్వరగా పరిష్కరించాలి...రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై బాద్యతలు మోపుతోంది. సరఫరా తక్కువగా రావడం వల్ల తాత్కాలిక సమస్య ఏర్పడిందని,త్వరలోనే కొత్త స్టాక్ వస్తుందని అధికారులు చెబుతున్నారు. కానీ రైతులు మాత్రం ప్రతి ఏడాది ఇదే చెబుతారు. కానీ చివరికి మా పంటే నష్టపోతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.వరుణదేవుడు వరమిచ్చినా, ప్రభుత్వాల నిరక్ష ్యంల్లి రైతును మరోసారి కష్టాల్లోకి నెడుతోంది. పంటలకు తగిన ఎరువులు సమయానికి అందకపోతే, కర్షకుడు మళ్లీ అప్పుల చక్రంలో ఇరుక్కునే ప్రమాదం ఉంది.

